

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 128 పేజీలు : 10+4 వెల : 6.50


16, 17 తేదీల్లో రాష్ట్రపతి హైదరాబాద్ రాక 2లో

ఈదురుగాలులకు కదిలిన గూడ్స్, ఆరుగురు మృతి 3లో

## కోర్టులో కాల్పులు



బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి

లాయర్ దుస్తుల్లో వచ్చి కాల్పులు జరిపిన దుండగులు

**ఇద్దరు పోలీసులు, ఓ మహిళ, బాలికకు గాయాలు**

లక్నోలో దారుణ ఘటన

**లక్నో, జూన్7:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్‌ను ప్రత్యర్థులు కాల్చి చంపారు. లాయర్ దుస్తుల్లో వచ్చిన ఓ వ్యక్తి హత్య కేసులో నిందితుడి ఉన్న సంజీవ్‌జీవి అనే గ్యాంగ్‌స్టర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సంజీవ్‌జీవా అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ≫2

## వానలు.. వచ్చేశాయ్!

రేపు కేరళను తాకనున్న నైరుతి పవనాలు

తెలంగాణ, ఆంధ్రకు వర్ష సూచన



**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** మండుటెండల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. మరో 48 గంటల్లో దేశంలోకి నైరుతి రుతు పవనాలు ప్రవేశించనున్నాయి. ఈ మేరకు ఈ విషయాన్ని బుధవారం భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజాగా ప్రకటన చేసింది. నైరుతి రుతుపవనాలు తొలుత కేరళ తీరాన్ని తాకనున్నాయని వెల్లడించింది. ఆ తర్వాత క్రమంగా దేశంలోని అన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించనున్నాయని తెలిపింది. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడు, లక్షదీప్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా తీవ్ర తుపానుగా మారిన సైక్లోన్ బైపర్ జాయ్ వల్ల వర్షాలు కురుస్తాయని ≫2

## రాష్ట్రంలో పెరిగిన కౌలు ధరలు

రూ. ఎకరానికి 4 వేలు పెంపు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణలో కౌలు ధరలు పెరిగాయి. నీటి లభ్యత, భూసారం, సీజన్‌ను బట్టి ఏటా కౌలు ధరలు మారుతున్నాయి. పత్తి ఏడాదికి ఒకే పంటకు ఒకటే కౌలు ధర ఉంటోంది. వరి, ఇతర పంటలు వానాకాలం, యాసంగి సీజన్లకు వేర్వేరుగా ఒప్పందాలు జరుగుతున్నాయి. ఐదేళ్లుగా ఏటా ఎకరానికి 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ కౌలు పెరుగుతుండడంతో కౌలు రైతులకు ఆర్థిక భారం పెరుగుతోంది. రాష్ట్రంలోని సిరిసిల్లా తదితర జిల్లాల్లో నీటి వసతి ఎక్కువగా ఉన్న భూములకు ఎకరానికి 14 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకూ కౌలు రేట్లు పెరిగాయి. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో 8వేల రూపాయల నుండి 10వేల రూపాయలు ≫2

ఢిల్లీ లిక్కర్ స్కాం:

## మాగుంట రాఘవకు మధ్యంతర బెయిలు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు రెండు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తన అమ్మమ్మ ఆరోగ్యం బాగాలేనందున ఆరు వారాల పాటు మధ్యంతర బెయిలు ఇవ్వాలని రాఘవ రౌస్ అవెన్యూ కోర్టును కోరడంతో దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయమూర్తి రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేశారు. బెయిలు సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై కోర్టు షరతులను విధించింది. లిక్కర్ స్కాంలో రాఘవను గత ఫిబ్రవరి నెల పదవ తేదీన ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ≫2

## 'కాపీ దొంగల'పై క్రిమినల్ చర్యలు?

**ఆ ఐదుగురు విద్యార్థులపై తదుపరి చర్యలకు సిద్ధమవుతున్న పోలీసులు**

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో మాస్ కాపీయింగ్‌కు పాల్పడి దొరికిపోయిన ఐదుగురు విద్యార్థులపై క్రిమి నల్ చర్యలు తీసుకునేందుకు పోలీసు శాఖ రెడీ అవుతుందని తెలిసింది. అయితే ఈ విషయంలో ఈసారి జేఈఈ పరీక్ష నిర్వహించిన ఐఐటి గుహవతి అధికారుల నిర్ణ యం మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నెల నాలుగవ తేదీన దేశ వ్యాప్తంగా ఐఐటి ప్రవేశాల కోసం జరిగిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలు హైదరాబాద్‌లోనూ జరగగా ఐదుగురు విద్యార్థులు స్మార్ట్ ఫోన్ ద్వారా ≫2



## ఖరీఫ్‌కు 'మద్దతు' పెంపు

రైతులకు శుభవార్త చెప్పిన కేంద్రం

సాధారణ వరి రూ.2,183

పెసలు రూ.8,558

వేరుశెనగ రూ.6,377కి

ఎంఎస్పీ పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం

ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశం ఆమోదం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రైతాంగానికి కేంద్రంశుభవార్త చెప్పింది. 2023-24 ఖరీఫ్ సీజనుకు సంబంధించి పంటలపై కనీస మద్దతు ధరను పెంచుతూ కీలక నిర్ణయించింది. ఈ మద్దతు ధర పెంపునకు బుధవారంకేంద్ర ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ ఖరీఫ్ పంటలకు సంబంధించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు కల్పించే దిశగా చర్చ జరిపింది. ఈ నేపథ్యంలో వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కనీస మద్దతు ధరలను రికార్డు స్థాయిలో పెంచింది. ఈ నేపథ్యంలో వరి క్వింటాలుకు 143 రూపాయలు చొప్పున, మూంగ్ దాల్ క్వింటాలుకు 803 రూపాయలు చొప్పున, రాగులు క్వింటాలుకు 268 రూపాయలు పెంచింది. సాధారణ వరి క్వింటాలుకు ప్రస్తుతం రూ. 2,040 ఉండగా దానికి అదనంగా రూ. 143 మేర పెంచిన కేంద్రం 2,183 రూపాయలుగా నిర్ణయించింది. అలాగే ఎగ్రేడ్ ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రస్తుతం 2,060 రూపాయలు ఉండగా, దానికి అదనంగా 163 రూపాయలు పెంచిన కేంద్రం, క్విం టాలు 2,203 రూపాయలుగా ఖరారు చేసింది.

అదేవిధంగా పెసలు కనీస మద్దతు ధర ప్రస్తుతం 7,755 రూపాయల ఉండగా, దాన్ని 10.4 శాతం మేర పెంచి క్వింటాలుకు 8.558 రూపాయలు చేసింది. హైబ్రిడ్ జొన్నలు క్వింటాలు కనీస మద్దతు ధర 2.970 రూపాయల ఉండగా, దానికి 210 రూపాయలు పెంచి 3,180 రూపాయలకు, రాగులు క్వింటాలు 3,578 రూపాయలు ఉండగా, దానికి 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలు, వేరుశెనగ క్వింటాలుకు 3,578 రూపాయల నుండి 268 రూపాయలు పెంచి 6,377 రూపాయలు చేసింది. సజ్జలు ఎంఆర్‌పి రూ.150 పెరిగి ధర రూ.2500కు చేరింది. క్వింటాల్ జొన్న రూ.3,335, మొక్కజొన్న రూ.2,090, పొద్దు తిరిగుడు రూ.6760, సోయాబిన్ రూ.4,600,పత్తి మధ్యస్థాయి పింజ రూ.6,620,పత్తి పొడువు పింజ రూ.7020 చొప్పున కనీస ధర నిర్ణయించింది. పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు, రైతులకు సరసమైన ధర లభించేలా చూడటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మీడియాకు తెలిపారు. అలాగే హరియాణా.. గురుగ్రామ్‌లో 28.5 కిలోమీటర్ల మెట్రో కనెక్టివిటీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, ఈ ప్రాజెక్టుకు రూ. 5,452 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు.



బుధవారం సాగునీటి దినోత్సవం సదర్భంగా రామప్ప చెరువు వద్ద జలపూజ చేస్తున్న మంత్రి కెటిఆర్

## కోటిన్నర ఎకరాల మాగాణం.. తెలంగాణం

ములుగు జిల్లాలో రూ.133 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కెటిఆర్

120 కోట్ల విలువైన సబ్సిడీ పథకాలు పంపిణి

**ములుగు జిల్లా, ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగాములుగు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఐటీ, పురపాలక మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, రామప్ప కట్ట వద్ద ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవ వేడుకలలో హోం శాఖ మంత్రివర్యులు మహ్మద్‌అలీ, పంచాయతీరాజ్ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన మహిళ శిశు సంక్షేమ మంత్రివర్యులు సత్యవతిరాథోడ్‌లతో కలిసి మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్ రూ.65 కోట్లతో నిర్మించే సమీకృత కలెక్టరేట్ భవనానికి,రూ.38.5 లక్షలతోనిర్మించే జిల్లాపోలీసు కార్యాలయానికి, రూ.10.4 ≫2

## ఒక్కరికే రూ.లక్ష!

**కుల వృత్తులకు ఆర్థిక సాయంపై ప్రభుత్వం మార్గదర్శకాలు**

రేపు ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ రకాల కుల వృత్తులు చేసుకునే బిసి వర్గాల వారికి 1 లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ నెల 9వ తేదీన లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ దీనికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ 1 లక్ష రూపాయల సహాయం అందుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఆదాయ పరిమితిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. లబ్దిదారుని గరిష్ట వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో అయితే 1.50 లక్షల రూపాయలు, పట్టణాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉంటేనే ఈ పథకానికి అర్హత ఉంటుంది. ఇక ఇప్పటికే ప్రభుత్వం తరపున గడిచిన 5 ఏళ్లలో 50 వేల రూపాయల పరిమితికి మించి వివిధ రకాల పథకాల ద్వారా సాయం అందుకుంటున్న వారికి ఈ కొత్త పథకం ద్వారా లబ్ది పొందే అవకాశం ఎంత మాత్రం ఉండదని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

లబ్దిదారుని వయస్సు 18 నుండి 55 ఏళ్ల మధ్య ఉంటేనే అర్హత లభిస్తుందని తెలిపింది. ఇందుకోసం ప్రత్యేకించి రూపొందించిన వెబ్ సైట్‌లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అర్హులైన కుల వృత్తిదారులు దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 20 చివరి గడువు. వచ్చిన దరఖాస్తులను మండల, మున్సిపాలిటీ స్థాయిలో అధికారులు ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకూ పరిశీలిస్తారు. తర్వాత కలెక్టరు అధ్యక్షతన సెలక్షన్ కమిటీ వెరిఫికేషన్ చేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను ఖరారు చేస్తుంది. ఈ నెల 27వ తేదీ నుండి జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో జూలై 4వ తేదీ నాటికి లబ్దిదారుల జాబితాను ఫైనల్ చేస్తారు. ఈ విధంగా ఫైనల్ చేసిన అర్హుల జాబితాను వెబ్ సైట్, మండల, పంచాయితీ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ఎంపికైన లబ్దిదారులకు ప్రతీ నెలా 15వ తేదీన వన్ టైమ్ బెనిఫిట్‌గా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. లబ్దిదారులు ఈ ఆర్థిక సాయం ద్వారా ఎలాంటి ఉపకరణాలు కొనుగోలు చేసుకోవాలో అనేది వారికే సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుంది. నిధులు అందుకున్న తర్వాత నెల రోజుల వ్యవధిలోనే యూనిట్లను గ్రౌండింగ్ చేసుకోవాల్సి ఉంటుందని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.



## కాదనుకున్న కాళేశ్వరం మూడేళ్లలో పూర్తి

**బీడు వారిన నేలలు గోదావరి జలాలతో పచ్చబడ్డాయి: మంత్రి హారీష్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉద్యమ నేత సిఎం కావడంతో కాదనుకున్న కాళేశ్వరం ప్రాజెక్టును మూడు యేండ్లలో పూర్తి చేసి బీడు వారిన నేలలు గోదావరి జలాలతో పచ్చపడ్డాయని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హారీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామ శివారులోని రంగనాయకసాగర్ వద్ద దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి దినోత్సవాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. నాగరికత అభివృద్ధికి నీరు జీవన అధారమన్నారు. కరువు పాటలు పాడుకున్న ఈ ప్రాంతంలో నేడు కాళేశ్వరం జలాలు పారుతున్నాయన్నారు. సాగునీటి కోసం గోస పడ్డా రైతులు నేడు 24 గంటల విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలలో రెండు పంటలు పండిస్తున్నారని తెలిపారు. నది లేకుండా దేశంలో కట్టిన అతిపెద్ద ప్రాజెక్టు మల్లన్న సాగర్ అన్నారు. నాటి వలసల పాలమూరు జిల్లా నేడు పచ్చబడి ఇతర ప్రాంతాల వారికి జీవనోపాధి కల్పిస్తుందన్నారు. దేశంలోనే అతి ఎక్కువగా వరి పంట సాగు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మారిందన్నారు. దేశంలో 10 రాష్ట్రాలకు అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో పగలు రాత్రి తేడ లేకుండా అధికారులతో సమీక్షాలు జరపడమే కాకుండా ప్రాజెక్టు అనుమతుల కోసం ఎంతో కష్టపడ్డామని గుర్తు చేశారు. గ్రామీణ అర్థిక వ్యవస్థ పరిపుష్టికి కాళేశ్వరం ప్రాజెక్టు దోహదపడిందన్నారు. రిజర్వాయర్ల నిర్మాణంతో తేమ శాతం పెరిగి పామాయిల్ సాగుకు ఈ ప్రాంతం అనుకూలంగా మారిందన్నారు. త్వరలోనే సిద్దిపేటకు రైలు కూత వినబడబోతుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్‌సి హరిరాం, రైతు బంధు జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామచంద్రరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, ఎస్ఈ బస్వరాజు, ఎంపిపిలు కూర మాణిక్యరెడ్డి, శ్రీదేవి, ఐఎంఎఅధ్యక్షులు డాక్టర్ భాస్కర్‌రావు, బార్‌అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి**

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోమరో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి లభించింది. కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి లభించించింది. కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి రావడం సంతోషించదగ్గ విషయమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు అన్నారు. తాజా అనుమతితో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ≫2



## ఔను! వాళ్లిద్దరు కౌగిలించుకున్నారు.. ముద్దులు కూడా

**తిరుమల ఆలయం సమీపంలో సినీనటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం**

3లో



## ఠాకూర్‌తో రెజ్లర్ల భేటీ

**కేంద్రమంత్రికి 5 డిమాండ్లు ప్రకటించిన రెజ్లర్లు**

**15 దాకా ఆందోళన వాయిదా**

**న్యూఢిల్లీ, జూన్ 7:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు చేపట్టిన నిరసనలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఆందోళనపై స్పందించిన కేంద్రప్రభుత్వం వారిని మరోసారి చర్యలకు ఆహ్వానించింది. ఈ క్రమంలోనే కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ముందు రెజ్లర్లు 5 డిమాండ్లను ఉంచినట్లు తెలుస్తోంది. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయడంతోపాటు రెజ్లింగ్ సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ≫2



బుధవారం సెర్బియాలోని బెల్గ్రేడ్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# వానలు.. వచ్చేశాయ్!

≫ పేర్కొంది. కాగా ఈ నెల 4వ తేదీన రుతుపవనాలు కేరళకు రానున్నట్లు మే నెలలో భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ నికోబర్ దీవుల్లో రుతుపవనాల రాక మందగించడంతో మరల అది కూడా వాయిదా పడినట్లు మంగళవారం వెల్లడించింది. అయితే బైపర్ జాయ్ తీవ్ర తుపాను కారణంగా రుతుపవనాల కదలికలో మార్పులు చోటు చేసుకుని వాటి విస్తరణ వేగంగా జరిగింది. దీనికి తగినట్లుగా దక్షిణ అరేబియా సముద్రం మీదుగా గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ వివరించింది. ఈ గాలులు క్రమంగా బలపడుతున్నాయని చెప్పింది. అలాగే ఆగ్నేయ అరేబియా సముద్ర ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై ఉందని, ఇవన్నీ రుతు పవనాల రాకకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కాగా తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ నెల 9వ తేదీ వరకూ, కేరళలో 11వ తేదీ వరకూ కొనసాగుతుందని, ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకూ లక్షదీప్, 10, 11 తేదీల్లో కర్నాటకలోనూ భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

**తీవ్ర తుపాన్‌గా బైపర్ జోయ్**

వచ్చే మరికొద్ది గంటల్లో సైక్లోన్ బైపర్ జోయ్ తీవ్ర తుపాన్‌గా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. తూర్పు–మధ్య, ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన బైపర్ జోయ్ తుపాన్ ఉత్తరం వైపునకు మళ్లి, వచ్చే మరికొద్ది గంటల్లో తీవ్ర తుపాన్‌గా మారుతుందని వెల్లడించింది. దీని ప్రభావంతో కర్నాటక, లక్షద్వీప్, గోవా, మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా గంటకు 135 నుండి 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. దీనికి తగినట్లుగా రాబోయే మూడు నుండి నాలుగు రోజుల్లో గంటకున 160 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే వీలుందని స్పష్టం చేసింది.

మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని సూచించింది. ఇప్పటికే బుధవారం ఆగ్నేయ అరేబియా సముద్రం పరిసర ప్రాంతాల్లో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని తెలిపింది. సాయంత్రానికి ఈ గాలులు గంటకు 95 నుండి 105 కిలోమీటర్ల వేగంతో తీవ్రమయ్యాయని వెల్లడించింది. పశ్చిమ–మధ్య, దక్షిణ అరేబియా సముద్రానికి ఆనుకుని ఉన్న ప్రాంతాలైన ఉత్తర కేరళ, కర్నాటక, గోవా తీరాలపై తుపాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

## వారం - వర్జ్యం

**8-6-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
పంచమి రా.10-41; శ్రవణం రా.10-51
శే.వర్జ్యం ఉ.05-42;
తిరిగి వర్జ్యం తె.02-34 ల 04-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** వ్యాపారులకు ఆశించిన లాభాలు ఉండకపోవచ్చు. విద్యార్థులకు విజయం.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. విద్యార్థులకు బాగుంటుంది.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రుణాలు చేస్తారు.

**మీనం:** సోమరితనం దరిచేరనివ్వకండి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:07/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 155144
2nd Prize Rs.7000/- 58069
3rd Prize Rs.3500/-
19432 20365 41968 49674 60954
62230 67203 70064 70411 79332
4th Prize Rs.200/-
1390 1642 2885 3431 4343 4466 5671
8524 8703 9506
5th Prize Rs.100/-
0029 1628 6630 7564 7733 7785 7841
8197 8709 9063
6th Prize Rs.50/-
0066 1569 2722 4506 6151 7414 8924
0184 1616 2832 4543 6174 7530 8991
0198 1621 2852 5097 6306 7647 9229
0305 1708 2876 5147 6421 7671 9290
0424 1717 3122 5232 6588 7884 9413
0440 1724 3435 5276 6727 7918 9490
0443 1880 3497 5327 6743 7931 9796
0622 2002 3543 5521 6931 8025 9819
0642 2316 3664 5576 6954 8440 9874
0871 2370 3748 5642 6964 8519 9977
0963 2449 4027 5864 6988 8534
0977 2529 4084 5868 7038 8551
1010 2556 4115 5931 7149 8592
1182 2626 4139 6033 7236 8683
1526 2631 4471 6093 7395 8849

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 639591
2nd Prize Rs.7000/- 79651
3rd Prize Rs.3500/-
17385 60688 66142 74922 81842
88026 93223 96029 99281 99624
4th Prize Rs.200/-
0746 1051 1661 3349 3566 5444 5480
6006 8152 9350
5th Prize Rs.100/-
0828 1110 1213 1615 1641 1868 1933
2115 5466 9043
6th Prize Rs.50/-
0098 1364 2907 3979 5211 6786 8526
0170 1500 2987 4000 5359 7051 8562
0349 1562 3078 4101 5448 7353 8675
0432 1591 3154 4129 5470 7465 8777
0519 1617 3254 4147 5553 7543 8850
0546 1625 3383 4314 5619 7729 9271
0629 1949 3513 4364 5869 7855 9462
0696 1969 3564 4532 5961 7910 9485
0786 2123 3699 4601 6070 8016 9695
0788 2207 3722 4701 6264 8221 9861
0867 2424 3750 4802 6275 8254
0871 2573 3767 5051 6296 8289
1050 2662 3823 5072 6382 8340
1179 2743 3832 5105 6490 8375
1197 2795 3854 5150 6624 8410

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:07/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 623329
2nd Prize Rs.7000/- 09361
3rd Prize Rs.3500/-
04122 19132 21793 28898 29486
65246 66329 69100 71068 85846
4th Prize Rs.200/-
0077 0215 1234 2248 2753 5633 6119
6206 7588 8928
5th Prize Rs.100/-
0909 3157 4226 4349 4805 6857 7079
7651 7858 8857
6th Prize Rs.50/-
0165 1509 3093 5024 6197 7610 9355
0371 1612 3287 5107 6199 7757 9479
0391 1733 3344 5209 6327 7864 9550
0531 1737 3364 5216 6386 8071 9562
0535 1757 3781 5397 6443 8103 9580
0561 1990 3786 5463 6491 8152 9755
0709 2035 3793 5497 6516 8244 9765
0844 2075 3818 5548 6836 8305 9792
0890 2198 3854 5554 6881 8443 9831
1059 2393 3902 5663 7096 8639 9878
1203 2574 4027 5717 7338 8756
1213 2744 4141 5852 7398 8923
1242 2751 4599 5881 7478 8929
1460 2889 4852 6048 7490 9105
1474 3014 4992 6054 7533 9316

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 489765
2nd Prize Rs.7000/- 11959
3rd Prize Rs.3500/-
05423 06572 15355 18747 26627
62247 75570 87175 95817 99115
4th Prize Rs.200/-
1141 4157 4850 5309 6352 7015 7197
9011 9357 9892
5th Prize Rs.100/-
1264 1492 2014 3031 3454 4966 7062
8083 8222 9009
6th Prize Rs.50/-
0048 2718 4151 5700 6842 8342 9164
0367 2735 4163 5735 6865 8353 9241
0464 2830 4252 5885 6931 8373 9283
0525 2918 4283 5890 7055 8535 9444
0531 2967 4357 5903 7201 8548 9485
0755 3041 4489 5908 7232 8565 9527
0816 3068 4555 5984 7390 8627 9714
0947 3109 4586 6062 7668 8823 9728
1066 3123 4668 6154 7710 8831 9782
1479 3270 4710 6287 7816 8833 9828
1582 3310 4844 6577 7840 8848
1629 3477 5041 6582 7846 8864
1841 3925 5144 6620 7855 8876
1921 3990 5603 6655 8047 8971
2248 4034 5634 6793 8210 9088

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:07/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 747643
2nd Prize Rs.7000/- 75269
3rd Prize Rs.3500/-
09125 25920 34759 59533 78524
78601 83241 86019 86422 95642
4th Prize Rs.200/-
0364 2483 2662 4040 4253 5733 5942
7000 7482 7486
5th Prize Rs.100/-
0274 1139 2013 2278 2354 4374 5991
7257 7544 9014
6th Prize Rs.50/-
0106 1833 3556 5077 6522 7856 9314
0298 1938 3675 5136 6547 7924 9362
0342 2127 3805 5419 6664 8005 9601
0394 2173 3818 5580 6829 8103 9622
0553 2337 3904 5603 6971 8255 9671
0621 2696 4056 5690 7080 8392 9718
0696 2699 4074 5715 7128 8415 9829
0730 2713 4102 5823 7195 8599 9841
0743 2763 4150 5834 7303 8732 9930
0929 2775 4476 5836 7323 8794 9934
1106 2905 4495 6016 7437 8857
1134 3075 4684 6056 7512 8922
1159 3122 4723 6083 7697 8930
1771 3296 4743 6268 7764 9215
1796 3297 4896 6302 7769 9294

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 417482
2nd Prize Rs.7000/- 41053
3rd Prize Rs.3500/-
02181 06796 25161 26347 67685
75903 76227 79750 94836 99020
4th Prize Rs.200/-
2743 3558 3981 4962 5095 7533 7700
8370 9083 9960
5th Prize Rs.100/-
0998 1583 2447 2586 3146 3236 4169
4752 7077 8799
6th Prize Rs.50/-
0203 1387 2043 3362 4694 7627 9220
0333 1468 2108 3444 4785 7784 9230
0446 1692 2164 3478 4839 7818 9287
0483 1722 2165 3552 4929 8170 9449
0512 1759 2254 3568 5620 8284 9452
0525 1843 2340 3810 5663 8285 9521
0683 1852 2523 3845 5919 8288 9566
0736 1913 2834 3848 6071 8432 9736
0866 1928 2843 3903 6113 8435 9744
0898 1964 2866 3948 6153 8460 9856
0961 1979 2892 3991 6246 8499
1146 1996 2900 4031 6545 8554
1153 2000 3267 4077 7051 8717
1199 2002 3300 4263 7355 8888
1211 2018 3356 4581 7457 8969

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:07/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 549904
2nd Prize Rs.7000/- 19543
3rd Prize Rs.3500/-
05018 05627 09386 54206 61880
64080 77724 84479 85053 93604
4th Prize Rs.200/-
0289 0725 2445 2844 3012 3881 4362
4738 4797 7281
5th Prize Rs.100/-
0733 2078 2143 2432 2680 3422 3865
4714 5556 9426
6th Prize Rs.50/-
0010 1612 3040 4115 5738 7717 9154
0071 1702 3053 4155 5873 7720 9185
0106 1720 3286 4327 5899 7911 9187
0122 2151 3360 4330 5974 7917 9323
0215 2280 3565 4380 6161 8068 9408
0273 2326 3620 4387 6295 8069 9455
0352 2329 3644 4572 6315 8074 9582
0749 2510 3662 4794 6605 8256 9583
0886 2554 3686 4867 6630 8308 9680
1114 2790 3777 4933 6670 8354 9977
1250 2909 3791 5012 6716 8621
1279 2957 3990 5062 6997 8780
1309 2988 3997 5083 7020 8982
1399 3007 4015 5280 7333 9041
1466 3010 4108 5630 7495 9143

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 647762
2nd Prize Rs.7000/- 06336
3rd Prize Rs.3500/-
02030 22324 40108 43445 55365
69384 72057 75730 77103 90511
4th Prize Rs.200/-
1899 4141 4694 4813 5859 6357 6437
6803 8189 8196
5th Prize Rs.100/-
0138 0249 2264 2443 4006 6079 6954
7840 8945 9310
6th Prize Rs.50/-
0033 1373 2780 4299 6168 7801 9357
0056 1618 2946 4426 6339 7807 9380
0166 1627 2951 4770 6428 8136 9651
0205 1632 2964 4792 6470 8167 9672
0253 1765 3001 4804 6682 8249 9700
0528 1766 3112 4940 6875 8269 9716
0809 2038 3166 5016 6907 8932 9809
0886 2044 3235 5030 6982 8951 9870
0936 2215 3266 5354 7001 8986 9919
1014 2299 3320 5522 7069 8997 9924
1049 2401 3618 5793 7071 9000
1153 2428 3663 5798 7117 9107
1180 2465 3913 5951 7118 9143
1270 2532 3955 5996 7511 9225
1351 2740 4124 6084 7566 9356

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:07/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 745841
2nd Prize Rs.7000/- 34379
3rd Prize Rs.3500/-
00974 14054 25475 28032 56503
67581 68641 81620 84360 95763
4th Prize Rs.200/-
1505 2689 3964 4237 4578 4989 5903
5936 7062 9462
5th Prize Rs.100/-
1072 1168 1893 5996 7431 7572 8027
8167 9102 9642
6th Prize Rs.50/-
0161 2254 3646 5060 6513 8382 9621
0336 2315 3649 5624 7096 8420 9628
0443 2445 3692 5802 7223 8551 9668
0598 2674 3758 5848 7232 8709 9730
1098 2698 3820 5929 7307 8716 9761
1179 2916 4009 5930 7394 8831 9806
1333 3110 4035 5972 7485 8842 9870
1640 3167 4070 6047 7541 8916 9873
1720 3252 4077 6134 7551 9026 9965
1734 3322 4331 6173 7556 9078 9966
1793 3401 4546 6197 7653 9225
1966 3422 4626 6268 7773 9313
2092 3462 4658 6336 7812 9314
2125 3494 4968 6387 7955 9483
2169 3627 4981 6425 8143 9579

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 454354
2nd Prize Rs.7000/- 43919
3rd Prize Rs.3500/-
16305 23613 35118 58816 82140
92911 93134 94758 95575 95781
4th Prize Rs.200/-
0043 0331 2376 2867 2897 3799 9186
9582 9841 9984
5th Prize Rs.100/-
0815 1476 2339 2444 2710 5657 6539
6980 7581 7950
6th Prize Rs.50/-
0047 1495 2721 4050 5637 7360 9225
0060 1737 2848 4183 5827 7390 9269
0202 1758 2880 4206 5962 7682 9413
0275 1876 2884 4238 5967 7686 9526
0610 1912 2917 4439 6184 7820 9542
0752 1992 2986 4682 6190 7861 9594
0958 2159 3151 4855 6206 7967 9914
0972 2172 3277 4872 6285 8057 9923
1043 2283 3418 4985 6353 8116 9948
1177 2452 3496 5230 6389 8126 9995
1204 2461 3542 5304 6524 8329
1245 2520 3638 5327 6802 8625
1316 2592 3841 5360 6937 8645
1361 2637 3864 5385 7210 8701
1397 2659 3999 5632 7327 8937

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:07/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 859233
2nd Prize Rs.7000/- 61444
3rd Prize Rs.3500/-
15520 26847 37409 48169 48984
59729 72307 83421 94139 94645
4th Prize Rs.200/-
0269 3533 4032 4391 5415 6044 6358
7655 9186 9253
5th Prize Rs.100/-
0789 1528 1587 2378 3228 3557 5662
6134 7295 8182
6th Prize Rs.50/-
0011 1520 2848 3983 5452 7021 8827
0051 1646 2897 3989 5590 7269 8858
0166 1682 2977 4002 5682 7371 9107
0196 1742 2982 4094 5786 7592 9133
0337 1744 3107 4183 5895 7705 9397
0441 1770 3125 4451 5980 7800 9536
0609 1980 3178 4488 6130 8121 9741
0636 2016 3196 4845 6246 8159 9746
0654 2283 3204 5013 6266 8259 9831
0798 2327 3263 5030 6447 8340 9970
0805 2336 3264 5173 6491 8425
0848 2465 3449 5190 6572 8448
1195 2504 3624 5300 6762 8549
1285 2673 3776 5314 6903 8590
1329 2751 3929 5339 7001 8823

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 836708
2nd Prize Rs.7000/- 58375
3rd Prize Rs.3500/-
14713 25193 25924 36534 47442
58876 69436 71624 82626 93452
4th Prize Rs.200/-
2146 2625 3818 4114 4639 5734 6256
7178 7705 8163
5th Prize Rs.100/-
0996 1309 1492 2757 3135 3725 4115
4579 7027 7149
6th Prize Rs.50/-
0020 1613 3191 5474 6267 7168 8346
0025 1776 3226 5478 6270 7257 8351
0119 1798 3233 5595 6289 7258 8499
0141 1889 3360 5645 6334 7371 8577
0332 1942 3422 5674 6336 7392 8706
0367 1962 3440 5694 6347 7408 8762
0447 2086 3521 5695 6365 7628 8943
0513 2217 3595 5727 6368 7732 9758
0598 2264 4824 5758 6369 7780 9783
0732 2295 4998 5760 6413 7810 9999
0985 2583 5098 5763 6461 7872
1144 2665 5309 5823 6674 7874
1222 2891 5418 6042 6811 7977
1417 2995 5426 6128 6871 7980
1549 3153 5452 6215 7087 8025

# రాకూర్‌తో రెజ్లర్ల భేటీ

≫ రెజ్లర్ల ఆందోళనపై కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అర్ధరాత్రి ఓ ట్వీట్ చేశారు.' రెజ్లర్ల సమస్యలపై వారితో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ విషయమై వారిని మరోసారి చర్చలకు ఆహ్వానించాను' అని ఆయన పేర్కొన్నారు. కేంద్రమంత్రి ఆహ్వానాన్ని రెజ్లర్లు అంగీకరిచారు. బుధవారం ఉదయం బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్ చర్చల నిమిత్తం అనురాగ్ ఠాకూర్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా రెజ్లర్లు 5 డిమాండ్లను కేంద్రమంత్రి ముందుంచినట్లు తెలిపింది. ఆ డిమాండ్లు ఇలా ఉన్నాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవిని మహిళకు అప్పగించాలి.బ్రిజ్ భూషణ్ గానీ, ఆయన కుటుంబసభ్యులు గానీ రెజ్లింగ్ సమాఖ్యలో భాగం కాకూడదు.రెజ్లింగ్ సమాఖ్యలో అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పాలకమండలికి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి.ఏప్రిల్ 28న జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఉద్రిక్తతల కారణంగా మాపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలి. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి.కాగా ప్రభుత్వంతో రెజ్లర్లు చర్చలు జరపడం వారంలో ఇది రెండోసారి. గత శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో వీరు భేటీ అయిన విషయం విదితమే. కాగా క్రీడలమంత్రితో చర్చల అనంతరం రెజ్లర్లు తమ నిరవధిక ఆందోళనను ఈనెల 15వరకూ వాయిదావేస్తున్నట్లుప్రకటించారు. కేసు నమోదుచేసారని, లైంగిక ఆరోపణలపై ఛార్జిషీటు ఈనెల 15వ తేదీకల్లా దాఖలుచేస్తారని అందువల్ల నిరసనను ప్రస్తుతం తాత్కాలికంగా సస్పెండ్‌చేసినట్లు భజరంగ్‌పూనియా తెలిపారు. క్రీడలమంత్రితో ఐదు గంటలపాటు క్రీడాకారులు చర్చలుజరిపారు. 15వ తేదీ తర్వాత తమ భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామన్నారు. ఈనెల 15వ తేదీకల్లా దర్యాప్తు పూర్తిఅవుతుందన్న హామీ ఇచ్చారని, ఛార్జిషీటును కూడా దాఖలుచేస్తామన్నారని, సమాఖ్యకు స్వతంత్ర ప్రాతిపదికన ఎన్నికలు నిర్వహిస్తారని, ఈనెల 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించేటట్లు కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. అలాగే సమాఖ్యలో బ్రిజ్‌భూషణ్ వారి అనుయాయులు, కుటుంబసభ్యులు ఎవ్వరూ ఉండకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కమిటీకి ఇప్పటికయినా మహిళను ఛైర్మన్‌గా నియమిస్తే ఇలాంటి చర్యలకు పునరావృతం కావని రెజ్లర్లుచేసిన డిమాండ్‌కు పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ప్రభుత్వం గతనెల 28వ తేదీ నమోదుచేసిన కేసులను సైతం ఉపసంహారించేందుకు అంగీకరించింది.

# కోర్టులో కాల్పులు

≫ లాయర్ దుస్తులు ధరించి వచ్చిన దుండగుడు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో అక్కడ ఉన్న వారు అంతా ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే సంజీవ్ జీవా కుప్పకూలిపోయాడు. ఈ ఘటనలో అక్కడే ఉన్న మరికొంతమంది కూడా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. లక్నో సివిల్ కోర్టు ముందు ఈ ఘటన చోటు చేసుకుంది. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ అతని సోదరున్ని కాల్చి చంపిన 2 నెలలకే అలాంటిదే మరో సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాల్పుల్లో చనిపోయిన ముక్తార్ అన్సారీతో గ్యాంగ్‌స్టర్ సంజయ్‌జీవాకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. బిజెపి ఎమ్మెల్యే బ్రహ్మదత్ ద్వివేది హత్యకేసులో ముక్తార్ అన్సారీ ప్రధాన నిందితుడిగా ఉండగా సంజయ్ జీవా రెండో నిందితుడిగా ఉన్నాడు. ఈ హత్యకేసు విచారణలో భాగంగా పోలీసులు సంజీవ్ జీవాను బుధవారం కోర్టుకు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే కాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల తర్వాత దుండగులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో పక్కన ఉన్నవారికి కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. కోర్టు హాలు సమీపంలోనే ఈ సంఘటన మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగింది. వెనుకవైపు బుల్లెట్ గాయాలయ్యాయి. ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. ప్రస్తుతం వారిప్రాణాలకు ముప్పులేదు. ఒకమహిళ ఆమె చిన్నపిల్లకూడా గాయాలపాలయినట్లు తేలింది. సంజీవ్‌జీవాను ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చనిపోయినట్లు ధృవీకరించారని లక్నో పోలీస్ జాయింట్ సిపి ఉపేంద్ర అగర్వాల్ వెల్లడించారు. దాడికి పాల్పడిన నిందితుడినికూడా అరెస్టుచేసినట్లు తెలిపారు. నిందితుడితోపాటు మరికొందరు ఆతనికి మద్దతుగా వచ్చారు. వీరిలో ఒకరిని పట్టుకుని న్యాయవాదులు పోలీసులకు అప్పగించారు. గ్యాంగ్‌స్టర్ సంజీవ్ ఆకుపచ్చరంగు టీషర్టు, నీలిరంగుడెనిమ్స్ ధరించి వచ్చాడు. లక్నోలోని కైసర్‌బాగ్ ప్రాంతంలో ఉనన స్థానిక కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టు హాలులోకి ప్రవేశిస్తుండగానే ఆతనిపై కాల్పులుజరిపారు. సంజీవ్‌జీవాపై డజనుకుపైగా క్రిమినల్‌కేసులు నమోదయి ఉన్నాయి. రాష్ట్రంలో అనేక క్రిమినల్ సిండికేట్లను కూడా నడిపాడు. కొన్నేళ్లపాటు జైలులో ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 50కిపైగా క్రిమినల్‌కేసులున్నట్లు పోలీసులు తెలిపారు . తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో కొందరు ప్రముఖ గ్యాంగ్‌స్టర్లతో సంబంధాలున్నాయి. వారిలో ముక్తార్ అన్సారీ కూడా ఒకరు. అయితే పోలీసు తనిఖీలను తప్పించుకుని రివాల్వర్‌తో కోర్టుగదిలోకి ఎలా రాగలిగాడన్నది అంతుబట్టకుండా ఉంది. ఆదిశగా కూడా పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.



బుధవారం రామప్ప ఆలయాన్ని సందర్శించి పరిశీలిస్తున్న మంత్రి కెటిఆర్

# మాగాణం.. తెలంగాణం

≫ కోట్లతో నిర్మించే ప్రభుత్వ కార్యాలయ భవనాలకు, 1.25 కోట్లతో నిర్మించే బస్టాండ్‌కు రూ.50లక్షలతో సేవాలాల్ భవన నిర్మాణానికి, రూ.30లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనానికి, రూ.1కోటితో వైకుంఠ దామం నిర్మాణానికి, రూ.15లక్షలతో సమాచార పౌర సంబంధాల శాఖ సమావేశ మందిర నిర్మాణ పనులకు మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేశారు. రూ.12.5కోట్లతో ములుగు జిల్లాలో నిర్మించిన 5 మార్డెన్ పోలీసు స్టేషన్‌లను, రూ.2కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ .. మహాకవి దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటే సీఎం కేసిఆర్ తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగానిగా మార్చి చూపారని మంత్రి కేటీఆర్ అన్నారు. ములుగు నియోకవర్గ పరిధిలో 17వేల ఎకరాల పోడు పట్టాలను పంపినీకి సిద్ధం చేశామని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ కారణంగా జాతీయ పంచాయతీ అవార్డులలో దేశస్థాయిలో రెండవ స్థాయంలో నిలిచామని, 67 కొత్త గ్రామపంచాయతీలు, రెండు కొత్త మండలాలు ఏరాప్రటు చేసుకున్నామని తెలిపారు. నీళ్ళ ద్వారా సంక్రమించే వ్యాధులు గణనీయంగా తగ్గిపోయాయని, ములుగు నియోజకవర్గ పరిధిలో 74,774 మంది రైతులకు 644 కోట్ల రైతు బంధు, 986 రైతు కుటుంబాలకు రూ.48.3 కోట్ల రైతు భీమా సొమ్ము 40వేల మందికి ఆసరా ఫించన్లు, 3141 కేసీఆర్ కిట్లు అందించామని, కంటి వెలుగు కార్యక్రమం కింద 1.66లఇల మందికి పరీక్షలు నిర్వహించి 40వేల కంటి అద్దాలు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతూ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే పైలట్ ప్రాజెక్టులో రాజన్న సిరిసిల్లా జిల్లాతో పాటు రాజకీయాలకు అతీతంగా వెనుకబడిన ములుగు జిల్లాల సైతం ఎంపిక చేసి 1.62లక్షల మందికి పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించామని అన్నారు. ప్రజలలో మల్లంపల్లి మండలం కేంద్రం ఏర్పాటుకు ఉన్న డిమాండ్‌కు సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాటు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హాయంలో మాత్రమే ములుగు అభివృద్ధి జరిగిందని, ప్రతి తండాకు పైప్‌లైన్ ద్వారా ఇంటింటికి నల్ల అందిస్తామని, 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా రైతులకు చేస్తున్నామని తెలిపారు. మహిళ గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ .. ములుగు ప్రాంతంలో 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామన, సమ్మక్క, సారలమ్మ జాతర్లను రాష్ట్ర పండుగగా గుర్తించి 4 సార్లు నాలుగు జరిగిన జాతరకు 400 కోట్లు ఖర్చు చేసి ఘనంగా నిర్వహించామని అన్నారు. రామప్ప చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవ వేడుకలలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ మంత్రివర్యులు మహ్మద్‌అలీ, శాసనమండలి సభ్యులు రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వాటర్ కమిషన్ చైర్మన్ వి.ప్రకాష్‌రెడ్డి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ జగదీష్, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, వరంగల్ జడ్పీచైర్ పర్సన్ గండ్ర జ్యోతి, శాసనసభ్యులు ధనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య, ఎస్పీ గౌష్‌ఆలం, వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, జిల్లా పరిషత్ చైర్మన్ వి.ప్రకాష్‌రావు, తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ రెండో చైర్మన్‌పై సతీష్‌రెడ్డి, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్, ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్, గండ్రకోట శ్రీదేవీ, ఎంపీపీ, సకిల భవాని జడ్పీటీసీ, గొర్రె సమ్మయ్య, మావురపు తిరుపతిరెడ్డి, ఇండ్ల సుజాత, బండారి నిర్మల, స్థానిక సంస్థల బీ.విజయ్‌భాస్కర్‌రావు, ఛీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్, మాజీ ఎంపీ సీతారాంనాయక్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 16,17 తేదీల్లో రాష్ట్రపతి హైదరాబాద్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్7:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల16,17 తేదీల్లో హైదరాబాద్‌కు రాను న్నారు. రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై గురు వారం సిఎస్ శాంతికుమారి అధ్యక్షతన అధికా రులతో సమన్వయ సమావేశం జరుగనుంది. ఈసమావేశంలో రాష్ట్రపతిపర్యటనకు సంబంధించికార్యక్రమాలు,షెడ్యూల్‌విడుదల కానుంది.

## పెరిగిన కౌలు ధరలు

≫ వరకూ కౌలు ధరలు పెరిగాయి. మరోవక్క కౌలు రైతులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించకపోవడంతో వారు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ పథాన్ని కూడా పొంద లేకపోతున్నామని వాపోతున్నారు. ప్రధానంగా రైతు బంధు, రైతు బీమా వంటివన్నీ భూ యజమానులకే దక్కుతున్నాయి. భూములు కౌలు రైతుల పేర్ల మీద ఉండకపోవడం, కౌలు ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపో వడంతో బ్యాంకులు కూడా పంట రుణాలుఇవ్వడం లేదు. దీంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటుగా అప్పులు తీసుకుంటుండటంతో ఆర్థికంగా నష్టాల పాలవుతున్నారు.

## మధ్యంతర బెయిలు

≫ ఆయన తీహార్ జైల్లో రిమాండులో వుండడం విదితమే. లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్‌కు సంబంధించి వంద కోట్ల రూపాయల ము డుపుల కేసులో రాఘవ కీలకంగా వ్యవహారిం చినట్లు ఈడీ అభియోగాలు మోపింది. ఢిల్లీలోని పలు జోన్లలో మద్యం వ్యాపారాన్ని రాఘవ నిర్వహిస్తున్నట్లు ఈడీ తేల్చి, ఈ మేరకు కోర్టుకు నివేదిక ఇచ్చింది.

## మూడేళ్లలో పూర్తి

≫ స్థాపించాలన్న సీఎం కేసీఆర్ లక్ష్యంలో మరో ముందడుగు పడినట్టు అయిందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 9 మెడికల్ కాలేజీలకు అనుమతి లభించి దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందన్నారు. ఈ ఏడాది కుమురంభీం ఆసిఫాబాద్, కామారెడ్డి, ఖమ్మం, వికారాబాద్, జనగాం, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్‌లో మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. దీంతో రాష్ట్రంలో 900 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా.. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి రావడంతో ప్రస్తుతం రాష్ట్రంలో 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కొనసాగనున్నాయి.

## క్రిమినల్ చర్యలు?

≫ మాస్ కాపీయంగ్‌కు పాల్పడి పట్టుబడడం తెలిసిందే. వీరంతా మాదాపూర్‌లోని ఓ కార్పొరేట్ కాలేజికి చెందిన వారుగా తేలింది. ఇందులో కడప జిల్లాకు చెందిన ఓ విద్యార్థి అందరికంటే తెలివైన వాడు కాగా మిగతా నలుగురు యావరేజ్ విద్యార్థులు. తన స హచరుల కోసం తెలివైన విద్యార్థి అతి తెలివిగా ఆలోచించాడు. అందరు స్మార్ట్ ఫోన్‌లు కొను క్కొని, వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నారు. ఆ తరువాత ఈ ఫోన్‌లను తీసుకుని ఐదుగురు విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రా లకు ముందుగానే వెళ్లారు. వీరిలో తెలివైన విద్యార్థి సికింద్రాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రంలో పరీక్ష రాయగా మిగతా వారిలో ఇద్దరు నాచారం, ఒకతను ఎల్‌బి నగర్, మరొకతను మల్కాజిగిరిలో పరీక్ష రాసేందుకు వెళ్లాడు. పరీక్ష కేంద్రాలకు ముందుగానే వెళ్లిన ఐదుగు రు స్మార్ట్ ఫోన్లను బాత్ రూంలో దాచారు. పరీక్ష మొదలైన కొద్దిసేపటి తరువాత ఐదుగురు విద్యార్థులు బాత్ రూంకు వెళ్లి ఫోన్‌లను తెచ్చు కున్నారు. దీని తరువాత అం దరికంటే తెలివైన విద్యార్థి సికింద్రాబాద్‌లోని పరీక్ష కేంద్రం నుంచి తన స్మార్ట్ ఫోన్ ద్వారా తన సహచరులకు సమాధానాలు బ్లూ ట్రూత్ సహాయంతో పం పగా మిగతా వారు తమ తమ పరీక్ష కేంద్రాల లో వాటిని కాపీయింగ్ చేయసాగారు. అయితే నాచారంలో పరీక్ష రాస్తున్న ఓ విద్యార్థి కదలికలపై అనుమానం వచ్చిన ఇన్విజిలేటర్‌కు సోదా చేయగా సెల్‌ఫోన్ వుండడం, అందులో వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాధానాలు వుండడం కనిపించింది. దీంతో ఇన్విజిలేటర్ దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం, వారు వచ్చి ఆరా తీయగా మొత్తం ఐదుగురి బండారం రట్టవడం జరిగింది. దీంతో ఐదుగురు విద్యార్థులను పరీక్ష మధ్యలో నుంచే బయటకు పంపి, పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారి తల్లిదండ్రులను పిలిపించి సిఆర్‌పిసి 41 కింద నోటీసులు ఇచ్చి మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని చెప్పి పంపేశారు. ఇదే సమయం లో ఐదుగురు విద్యార్థులపై ఆయా ప్రాంతాల పోలీసు స్టేషన్‌లలో కేసులు నమోదు చేశారు. కేంద్రం నిర్వహించే ఐఐటి ప్రవేశాల పరీక్ష విషయంలో వీటి నిర్వహణాధికారులే చర్యలు తీసుకోవాల్సి వుంది. ఈసారి జేఈఈ అడ్వా న్స్‌డ్ పరీక్షలను ఐఐటి గుహవతి నిర్వహి స్తోంది. ఈ లెక్కన ఐఐటి గుహవతి అధికారులు లేదా వారికి సంబంధించి హైదరాబాద్‌లో వున్న వారి సహ నిర్వాహకులు దీనిపై ఫి ర్యాదు చేయాల్సి వుంది. ఐఐటి గుహవతి తరపున హైదరాబాద్‌లోని పరీక్ష నిర్వాహకులు ఇప్పటికే ఫిర్యాదు చేయడంతో ఐదుగురు విద్యార్థులపై పబ్లిక్ పరీక్షల కాపీ చ ట్టం కింద కేసులు నమోదు చేశారు. దీనిపై తదుపరి చర్యలు ఎలా వుండబోతున్నాయనేది తెలియరావడం లేదు. ఇదే సమయంలో క్రిమినల్ చర్యలు కూడా తీసుకునే వీలుంది.

## నేడు పీజీఈసెట్-2023 ఫలితాలు

### వారం రోజుల్లోనే ఫలితాలను వెల్లడిస్తున్న జేఎన్‌టీయూ

### పరీక్షలకు 9 శాతం హాజరు: కన్వీనర్ రవీంద్రారెడ్డి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్-2023 పరీక్షల ఫలితాలను నేడు(గురువారం) విడుదల చేయనున్నారు. కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి విడుదల చేయనున్నారని పీజీఈసెట్-2023 కన్వీనర్ రవీంద్ర రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ ఈసెట్ పరీక్షలకు 89.85 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలను మే 29 నుంచి జూన్ 1 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. కేవలం వారం రోజుల్లోనే ఫలితాలను విడుదల చేస్తున్నారు. ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డీ(పీబీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ జోన్‌లో 13,109 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 11,711 మంది హాజరయ్యారు. అలాగే వరంగల్ జోన్‌లో 3454 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 3171 మంది హాజరయ్యారు. మొత్తంగా 16,563 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 14,882 మంది (89.85 శాతం) మంది పరీక్షలకు హాజరైనట్లు కన్వీనర్ రవీంద్రారెడ్డి తెలిపారు.

## రాహుల్ అమెరికా పర్యటన తరువాత ఢిల్లీలో కీలక సమావేశాలు

### ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ అమెరికా పర్యటన తరువాత ఢిల్లీలో కీలక సమావేశాలు ఉంటాయని ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వంశీచందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల నేతలతో రాహుల్‌గాంధీ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు సమావేశం అవుతారన్నారు. రాహుల్‌గాంధీ తెలంగాణ నేతలతో సమావేశం ఎప్పుడు ఉంటుందనేది త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణలో పార్టీ ఊపందుకున్నదన్నారు. స్థానిక నాయకత్వంతో చర్చించిన తరువాత ఇతర పార్టీల నేతలను పార్టీలో చేర్చుకుంటామన్నారు.



## ఈదురుగాలులకు కదిలిన గూడ్స్ చక్రాల కిందపడి ఆరుగురి దుర్మరణం

**ఝాజ్‌పూర్,జూన్ 7:** ఒడిశాలో ఐదురోజులక్రితం జరిగిన మూడురైళ్ల ఢీ ప్రమాదం మరువకముందే వరుసవెండి ప్రమాదాలు ఎదురవుతున్నాయి. సికింద్రాబాద్ అగర్తలా ఎక్స్‌ప్రెస్‌రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడింది. అదేవిధంగా బెంగాల్‌లోని కోల్‌కత్తా సెక్షన్‌లో అజ్మీర్‌వెళ్లే రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడటంతో ప్రయాణీకులు బెంబేలెత్తిపోయారు.ఇపుడు తాజాగా మరో రైలు ప్రమాదంజరిగింద.ఇ ఇక్కడి ఝాజ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో గూడ్స్‌రైలుకు చెందిన నిరుపయోగ బోగీ చక్రాలకింద నలిగి ఆరుగురు కార్మికులు మృతిచెందారు. రైల్వేస్టేషన్‌లో కొంతకాలంగా ఇంజన్‌లేని గూడ్స్‌రైలు నిలిపి ఉంది. బుధవారం రైల్వే మరమ్మతులు చేయడానికి కార్మికులు రాగా ఒక్కసారిగా ఈదురుగాలులతోకూడిన వర్షం కురిసింది. దీనితోగూడ్స్‌బోగీ కింద రైల్వే కార్మికులు తలదాచుకున్నారు. ఆ సమయంలో భారీ ఈదురుగాలులకు బోగీలు కదలడంతో రైలు చక్రాల కింద నలిగిపోయి ఆరుగురు కార్మికులు ప్రాణాలుకోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులకు కటక్ ఆసుపత్రిలో చికిత్సలు అందుతున్నాయి. ప్రత్యేకించి ఒడిశా పరిధిలోనే రైలు ప్రమాదాలు అత్యధికంగాచోటుచేసుకుంటుండటంతో ఇపుడు రైలు ప్రయాణం అంటేనే భయపడుతున్నారు.అలాగే మరమ్మతులు చేసే కార్మికులు ముందుగా జాగ్రత్తలుతీసుకోవాలని ఈసంఘటనతో రైల్వేశాఖ హెచ్చరికలు ముమ్మరం చేసింది.

## ఆయిల్ ట్యాంకర్ బోల్తా...భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, జూన్7 ప్రభాతవార్త:** మెహిదీపట్నం,మాసాబ్‌ట్యాంక్ రూట్‌లో ట్రాఫిక్ జామ్ అయింది. బుధవారం ఓ ఆయిల్ ట్యాంకర్ ఈ రహదారిలో బోల్తాపడడంతో ట్యాంకర్‌లోని ఆయిల్ అంతా రోడ్డుపై పడిపోయింది. దీంతో వాహనాలు జారిపోవడంతో పలుప్రమాదాలకు దారితీసింది. దీంతో వాహనాలు అన్ని రోడ్డు పక్కగా వెళుతుండడంతో ట్రాఫిక్ మొత్తం జామ్ అయింది. ఉదయం కార్యాలయాలకు వెళ్లే సమయం కావడంతో ఒక్కసారిగా వేలాది వాహనాలు రోడ్లపైకి రావడంతో, ఐదు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అయింది. మెహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్, మెహదీపట్నం, గచ్చిబౌలి రూట్‌లలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.పోలీసులు రంగంలోకి దిగినా కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. రోడ్డుపై పడిన ఆయిల్‌పై ఇసుక, మట్టి వేసినా కూడా వాహనాలు జారుతుండడంతో నిదానంతంగా తమతమ గమ్యస్థానాలకు వెళ్లారు. ఉదయం 8,9 గంటలకు ఇళ్ళ నుంచి బయలుదేరిన వాహనదారులు, ఉదయం 11 గంటల వరకు కూడా కార్యాలయాలకు చేరుకోని పరిస్థితి ఏర్పడింది.

## బిఆర్ఎస్‌లో చేరిన మధ్యప్రదేశ్ ఆదివాసి యువజన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** బిఆర్ఎస్ పార్టీలోకి మధ్యప్రదేశ్ నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మధ్యప్రదేశ్‌లో సంచలనం రేపిన వ్యాపమ్ స్కామ్‌ను వెలుగులోకి తెచ్చిన ఆనంద్‌రాయ్ బుధవారం ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ అధినేత కెసిఆర్ వీరిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంద్‌రాయ్ ఆర్‌టిఐ,ట్రైబల్ రైట్స్ యాక్టివిస్టుగా ప్రజల ఆదరాభిమానాలు పొందారు. సామాజిక కార్యకర్తగా వీరికి ప్రజల్లో మంచి పట్టు ఉన్నది. మధ్యప్రదేశ్‌లో గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న' జై ఆదివాసి యువశక్తి సంఘటన్' అనే ప్రముఖ గిరిజన హక్కుల వేదిక బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జై ఆదివాసి యువశక్తి సంఘటన్ ప్రస్తుత అధ్యక్షుడు లాల్‌సింగ్ బర్మన్, పంచం భీల్, అశ్విన్ దూబె,గాజీరామ్ బడోలే, కైలాశ్ రాణా తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు మానవీయ కోణంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అభివృద్ధే ధ్యేయంగా కొనసాగుతున్నాయని జెఎవైఎస్ ఫౌండర్ విక్రమ్ అచ్చాలియా తెలిపారు. 75ఏళ్ల స్వతంత్ర్య భారత దేశంలో పేదలు,వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ఆకాంక్షలు నెరవేరలేదని బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నారనే విశ్వాసం దేశ వ్యాప్తంగా కలుగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశ ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా బిఆర్ఎస్ ఎదుగుతున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జాయ్స్ జాతీయ అధ్యక్షుడు లోకేష్ ముజాల్దా, వుమన్ ఇంచార్జ్ సీమా వాస్కాలె,మధ్యప్రదేశ్ అధ్యక్షుడు రాందేవ్ కకోడియా పాల్గొన్నారు. తమ ఆత్మగౌరవ ఐక్యతకు ప్రతీక అయిన వారి సంస్థ జెండాను అధినేత సిఎం కెసిఆర్‌కు జై ఆదివాసి యువజన శక్తి వ్యవస్థాపకుడు విక్రమ్ అచ్చాలియా,ఇతర సభ్యులు కప్పారు.



# ఔను! వాళ్లిద్దరు కౌగిలించుకున్నారు..ముద్దులు కూడా..

## తిరుమల ఆలయం సమీపంలో సినీ నటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం, మండిపడుతున్న భక్తులు, ప్రజాసంఘాలు



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో 'ఆదిపురుష్' చిత్రం దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌ను హగ్‌చేసుకుని, ముద్దులు పెట్టడం వివాదాస్పదంగా మారింది. దేవుడి పట్ల భక్తి విశ్వాసాలతో,రామాయణం ఇతిహాసంతో ఎంతోప్రతిష్టాత్మ కంగా నిర్మిత మైన 'ఆదిపురుష్'చిత్రం ప్రీరిలీజ్ తిరుపతిలో జరిగిన తరువాత దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌తో కలసి బుధవారం ఉదయం తిరుమలకువచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఇద్దరూ చిత్రబృందంతో కలసి దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకు న్నారు. ఆలయంలో రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం తీసుకున్నారు. శ్రీవారితీర్థప్రసాదాలు అందుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన సినీనటి కృతి సనన్, దర్శకుడు ఓమ్‌రౌత్ ఇద్దరూ పదిఅడుగులు ముందుకేసి వైభవోత్సవ మండపం సమీపంలో ఇద్దరూ హగ్ చేసుకున్నారు. ఆ తరువాత ముద్దులు పెట్టుకుని వీడ్కోలు పలికారు. ఈ చేష్టలతో ఒక్కసారిగా అక్కడ ఉన్న భద్రత సిబ్బంది, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగానికి చెందినవారైనా ఆలయసాంప్రదాయాలు, మర్యాద పాటించరా?అనే ప్రశ్నలు, విమర్శలు వెల్లువెత్తాయి. సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయం పరిసరాలు పవిత్రంగా భావిస్తారు. అలాంటిది బుధవారం ఉదయం ఏకంగా వైభవోత్సవ మండపం వద్ద ఇలా వికృత చేష్టలు చేసుకోవడంతో అటు భక్తులు ఇటు ప్రజాసంఘాలు, బిజెపి, ఆర్ఎస్ఎస్, సినీ దర్శకుడు త్రిపురనేని చిట్టిబాబు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదేవుని సన్నిధిలో ఇలాంటి చిల్లరపనులు ఏంటని భక్తులు మండిపడుతున్నారు. బాలీవుడ్ కల్చర్ అయినా దేవుని చెంత ఇలా చేయడం తప్పుకాదా?దేవుని పట్ల భక్తితో ఉండటం గొప్పఅని వ్యాఖ్యానించారు. ఏకంగా చిత్ర యూనిట్‌పైనే భక్తులు తమ కోపాన్ని వ్యక్తం చేశారు. తిరుమల ఆలయం సమీపంలో ఆదిపురుష్‌చిత్రం నటి కృతి సనన్, దర్శకుడు ఓంరౌత్ చేసిన తీరు పెద్ద వివాదంగా మారింది. గతంలో ఏకంగా ఓ సినీనటి, భర్తతోకలసి పాదరక్షలు ధరించి ఆలయం ముందు ఫోటోఫోజులుకు దిగి, చివరకు భక్తుల ఆగ్రహంతో క్షమాపణలతో సరిపెట్టేశారు. తాజాగా బుధవారం ఉదయం ఆలయం సమీపంలో జరిగిన ఈ చేష్టలపై అటు టిటిడి అధికారులు ఇటు భద్రత విభాగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమల ఆలయం ముందు సినీనటి, దర్శకుడు ముద్దులు పెట్టుకోవడం జుగుప్సాకరంగా ఉందని. వెంటనే భక్తులకు క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు రమేష్‌నాయుడు, భానుప్రకాష్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ సంఘటన్ ప్రతినిధి తురగా శ్రీరామ్ డిమాండ్ చేశారు.

# ఎస్ఎల్‌బిసి పనులు పూర్తయ్యేదెన్నడు?

### పనుల కాలయాపనపై నోరు మెదపని అధికారులు:

### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**అచ్చంపేట, జూన్ 7 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బీసీ నిర్మాణ పనులపై ఎందుకు జాప్యం జరుగుతుందని విచారణ చేయగా అక్కడ ఉన్న అధికారులు, కాంట్రాక్టర్లు నోరు మెదపకపోవడం శోచనీయంగా మారిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బుధవారం 83వ రోజుకు చేరుకుంది. అచ్చంపేట మండలం లోక్యతాండ నుంచి ఎల్ఎల్‌బీసీ టన్నెల్‌కు చేరుకొని అక్కడ చేపడుతున్న పనులను సొరంగంలోకి వెళ్లి పరిశీలించారు. ఎస్ఎల్‌బీసీ పనుల జాప్యంపై ఆరా తీయగా మరో 3,4 సంవత్సరాల్లో పూర్తవుతుందని అధికారులు చెప్పిన సమాధానానికి ముక్కున వేలేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. చేసిన పనులకే సకాలంలో బిల్లులు అందించకపోవడమే కారణమా.? అని ఆయన ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలోకి ట్రైన్‌లోకి వెళ్లి చేపడుతున్న పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న సైట్ ఇన్‌చార్జి, ఆర్కెటింగ్, మెకానికల్ ఫోర్‌మెన్ లోకేశ్వర్‌రెడ్డిలు ఇప్పటి వరకు జరిగిన పురోగతి పనుల వివరాలను వివరించారు. 43 కిలో మీటర్లకు గాను 10.5 కిలో మీటర్ల సొరంగం తవ్వాల్సి ఉందని, సొరంగం పనులు తవ్వడానికి 2 టన్నెల్ బోరు మిషన్లు వాడుతున్నామని, శ్రీశైలం వైపు నుంచి తవ్వే పనులు గత 3 సంవత్సరాల నుంచి నీళ్ల కారణంగా ఆగిపోగా టన్నెల్ 1 నుంచి చేపట్టాల్సిన తవ్వకాలు మిషన్ చెడిపోవడంతో నిలిచిపోయాయని భట్టితో అధికారులు వివరించారు. పనులు కాలయాపన కావడానికి కారణలేమిటని, దానికి సమాధానమివ్వకుండా మిన్నకుండిపోయారని, చేసిన పనులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు రాలేదని భట్టితో వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మల్లురవి, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం మొదటి ఛార్జిషీట్ దాఖలుకు రెడీ అవుతున్న సిట్

### కుట్రదారులుగా ప్రవీణ్, రాజశేఖర్, 37 మంది నిందితులపై అభియోగ పత్రం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మొదటి ఛార్జిషీట్‌ను దాఖలు చేసుందుకు సిట్ రెడీ అవుతోంది. గత మార్చి నెలలో వెలుగు చూసిన ఈ స్కాంలో ఇప్పటి వరకు 54 మంది అరెస్టవగా ఇందులో 15 మంది బెయిలుపై విడుదలయ్యారు. కాగా ఈ కేసులో అరెస్టుల పర్వం ఆగడం లేదు. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి కొత్త విషయాలు నిత్యం వెలుగు చూస్తూనే వున్నాయి. ఈ క్రమంలోనే నిందితుల జాబితా సిట్ అధికారులు కూడా ఊహించనంతగా పెరిగిపోసాగింది. ఈ క్రమంలో పేపర్ లీక్ స్కాంపై సిట్ అధికారులు నాలుగైదు రోజుల్లో మొదటి ఛార్జిషీట్‌ను దాఖలు చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. మొదటి ఛార్జిషీట్‌లో 37 మంది నిందితుల పేర్లను పొందుపరచనున్నారు. వీరిలో అప్పటి టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగులు ప్రవీణ్, రాజశేఖర్‌లతో పాటు పరీక్ష పత్రాలు బయటకు వ చ్చేలా చేసిన సర్కారు టీచర్ రేణుకా రాథోడ్, ఆమె భర్త డిఆర్‌డిఎ ఉద్యోగి డాక్యా నాయక్‌తో పాటు వారి బంధువులు ఆరుగురు ఇందులో వున్నారు. వీరితో పాటు పరీక్షలు రాసిన వారు, వారికి సహకరించిన వారు కూడా వున్నారు. మొదటి ఛార్జిషీట్‌లో కుట్రదారులుగా ప్రవీణ్, రాజశే ఖర్‌లను సిట్ అధికారులు పొందుపరిచారు. కాగా మొదటి ఛార్జిషీట్ తరువాత మరో నెల రోజుల వ్యవధిలో రెండవ ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు సిట్ అధికారులు సన్నాహాలు చేయసాగారు. ఇందులో కరీంనగర్‌కు చెందిన విద్యుత్ విభాగం డీఈ పూల రమేష్‌తో పాటు అతని సమీప బంధువు అయిన సురేష్ సహా మరో 20 మంది పేర్లు వుండే వీలుంది.

## గురుకులాల్లో బదలీలు, పదోన్నతుల కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ చేయాలి

### అన్ని సొసైటీల్లో ఏకరూప పరిపాలన అమలు చేయాలి

### టీఎస్ యూటీఎఫ్ రెసిడెన్షియల్ టీచర్స్ రాష్ట్ర సదస్సు డిమాండ్

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకులాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, సిబ్బందికి బదలీలు, పదోన్నతుల కోసం కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రెసిడెన్షియల్ టీచర్స్ రాష్ట్ర సదస్సు డిమాండ్ చేసింది. అని సంక్షేమ గురుకులాల్లోనూ ఏకరూప పరిపాలన విధానాన్ని అమలు చేయాలని సదస్సు తీర్మానం చేసింది. విద్యార్థుల మెస్ ఛార్జీల పెంపు ఉత్తర్వులను విడుదల చేయాలని మరో తీర్మానం చేసినట్టు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి.. రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్రనాయకురాలు శ్రీజన తెలిపారు. తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ, బీసీ రెసిడెన్షియల్ సొసైటీల్లో కూడా మిగిలిన సొసైటీల మాదిరిగా ఉదయం 9 గం టల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉండేవిధంగా మార్చాలన్నారు. పీవో-2018కు అనుగుణంగా చేసిన రీఅలైన్‌మెంట్‌పై ఉపాధ్యాయుల గ్రీవెన్సెస్ లన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని.. కోర్టు వివాదాలను సత్వరమే పరిష్కరించాలని సదస్సు డిమాండ్ చేసింది. ప్రిన్సిపాల్, జేఎల్, పీజీటీ పోస్టుల్లో 70 శాతం ఇన్ సర్వీస్ పదోన్నతుల కోటాగా నిర్ణయించాలన్నారు. శ్రమకు తగిన వేతనం ప్రాతిపదికన పాఠశాలల ఉపాధ్యాయులకంటే అదనంగా వేతనాలు(పారిటీ స్కేల్స్) అమలు చేయాలన్నారు. గురుకుల ఉపాధ్యాయులపై పనిభారం, మానసిక ఒత్తిడి తగ్గించాలన్నారు. ఇతర ఉపాధ్యాయులతో సమానంగా హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్‌లను ప్రత్యేకంగా నియమించి ఉపాధ్యాయులను నైట్ డ్యూటీల నుండి మినహాయించాలని రాష్ట్ర సదస్సు డిమాండ్ చేసినట్టు నాయకులు తెలిపారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జూన్ 13 నుంచి 17 వరకు అనిన సొసైటీల సెక్రటరీలకు మంత్రులకు చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌తోపాటు నోటీసులు సమర్పించాలని రాష్ట్ర సదస్సు నిర్ణయించింది. జూన్ 26, 27 తేదిల్లో నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరు కావాలని .. విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించారు. జులై 17న జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు చేపట్టాలని, ఆగస్టు 5న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించాలని రాష్ట్ర సదస్సు నిర్ణయించినట్టు చావ రవి, శ్రీజన తెలిపారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి స్మగ్లర్




**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లింగ్ ఆగడం లేదు. పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు కూడా వరుసగా దాడులు చేస్తున్నా స్మగ్లర్ల ఆగడాలు కొనసాగుతూనే వున్నాయి. ఈ క్రమంలో మరో స్మగ్లర్ టా స్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికి పోయాడు.ఈ సందర్భంగా ఇతని వద్ద 2.8 కిలోల నాణ్యమైన గంజాయి, ఒక సెల్‌ఫోన్ లభ్యమయ్యింది. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్ ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బుధవారం మీడియాకు వెల్లడిం చారు. అబిడ్స్‌లోని మురళీధర్‌బాగ్ బస్తీకి చెందిన ముస్తాపూర్ ప్రశాంత్ (28) చిరు వ్యాపారి. పానీపూరి విక్రయించే రెండు బండ్లు ఇతనికి వున్నాయి. అయితే ఇందులో ఆశించినంతగా లాభాలు రాకపోవడంతో ఇతను దారి తప్పి గంజాయి స్మగ్లర్‌గా మారాడు. ఈ క్రమంలో ధూల్‌పేట్‌లోని జాలీ హనుమాన్ ప్రాంతానికి చెందిన యశ్వంత్ అనే వ్యక్తి నుంచి కిలో రెండున్నర వేల చొప్పున 2.8 కిలోల గంజాయిని ఇటీవలే కొన్నా డు. అనంతరం దీనిని కిలో 45వేల రూపాయలకు అమ్మేందుకు నిర్ణయించాడు. ఇందులో భాగంగాతానుండే బస్తీలోనే గంజాయి అమ్మకంపై కొందరితో చర్చించసాగాడు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు అబిడ్స్ పోలీసులు మంగళవారం రాత్రి దాడిచేశారు. ఈ సం దర్భంగా ప్రశాంత్ 2.8 కిలోల గంజాయితో దొరికిపోయాడు. అతని వద్ద ఒక సెల్ ఫోన్ వుండగా దానిని జప్తు చేశారు. కాగా ఇతనికి గంజాయి అమ్మిన యశ్వంత్ పరారీలో వున్నాడు. ఇతని కోసం గాలిస్తున్నారు కాగా పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

# నేడు చెరువుల పండుగ దినోత్సవం

### మిషన్ కాకతీయ పథకం కింద 47వేల చెరువుల పునరుద్దరణ

### రూ. 5,350 కోట్ల వ్యయం, 15లక్షల ఎకరాల స్థిరీకరణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే చేపట్టిన బృహత్తరమైన పథకం మిషన్ కాకతీయ. తెలంగాణ భూ భౌతిక పరిస్థితికి అనుగుణంగా కాకతీయ రాజులు నిర్మించిన గొలుసుకట్టు చెరువుల సాగునీటి వ్యవస్థ తెలంగాణకు ప్రాణప్రదమైనది. సమైక్య పాలనలో చెరువుల వ్యవస్థ చిన్నాభిన్నమైపోయింది. గంగాళాల వంటి చెరువులు పూడికి నిండి తాంబాళాల్లా ఉన్న చెరువులకు నవజీవం తెచ్చే పథకానికి కాకతీయుల స్మరణలో మిషన్ కాకతీయగా ప్రభుత్వం నామకరణం చేసింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 47వేలకుపైగా చెరువులను పునరుద్ధరించి,చెరువు కట్టలను పటిష్టపరిచి,కాలువలకు,తూములకు మరమ్మత్తులు చేసి,పూడిక తొలగించిన ఫలితంగా నేడు రాష్ట్రంలోని చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగిపోయింది. 5,350 కోట్ల రూపాయలు వెచ్చించి చెరువులను పునరుద్దరించడంతో పాటు విరివిగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి వాగులను పునరుజ్జీవింప చేయటంతో లక్షలాది(15లక్షల) ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 3,825 కోట్లతో 1200 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టింది. వీటిలో మొదటి దశ 650 చెక్ డ్యాంల నిర్మాణం పూర్తయింది. మిగతా చెక్‌డ్యాముల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. మిషన్ కాకతీయ ద్వారా పునరుద్దరించబడిన చెరువులకు భారీ,మధ్య తరహా ప్రాజెక్టుల నుంచి కాలువల ద్వారా నీటిని తరలించి ఎండకాలంలో సైతం పూర్తి స్థాయి నీటి నిల్వతో చెరువులు నిండుగోలాలుగా తయారయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నేడు దేశంలో చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. కానీ,తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఉబికిఉబికి పైకి వస్తున్నాయి. చెరువుల కింద ఆయకట్టుకు సాగునీరు సమృద్ధిగా లభిస్తుండటంతో ఆకుపచ్చ తివాచీ పరచినట్లు కనిపిస్తూ పంట పొలాలు కనువిందు చేస్తున్నాయి.

## ఓఆర్ఆర్‌పై లారీ ప్రమాదం..డ్రైవర్ మృతి

**ఘట్‌కేసర్, జూన్ 7, ప్రభాతవార్త:** ఆగి ఉన్న వాహనాన్ని లారీ ఢీకొట్టగా డ్రైవర్ మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధ వారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేం దర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో సంగారెడ్డిజిల్లా సదాశివపేట సమీపంలోని ఎంఆర్ఎఫ్ కంపెనీ నుంచి లారీ (హెచ్‌ఆర్55ఎఎం-7357) టైర్ల లోడ్‌తో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీకి బయలు దేరింది. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఓఆర్ఆర్‌పైన అంబర్‌పేట్ వెళ్లే మార్గంలో ఘట్‌కేసర్ ఎగ్జిట్ 9 దాటిన తర్వాత ఆగిఉన్న గుర్తుతెలియని వాహనాన్ని లారీ ఢీకొట్టింది. దీంతో లారీ డ్రైవర్ మనోజ్ పరిహార్ (43) లారీ క్యాబీన్‌లో ఇరు క్కొని తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఘట్‌కేసర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి శవాన్ని పోస్టు మార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన డ్రైవర్ మనోజ్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు కాగా పోలీసులు అతని బంధువులు, లారీ యాజమానికి సమాచారం అందించారు. ఎంఆర్ఎఫ్ కంపెనీ సూపర్‌వైజర్ సుమిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

# జలహారతికి జన జాతర

### 126 గ్రామాల్లో పండుగ శోభ

### బొట్టు పెట్టి ఆహ్వానించిన మహిళలు

### గట్టి పోలీస్ బందోబస్తు

### సాగు నీటి దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** సాగు నీటి వనరులు లేక మెట్ట పంటల సాగుకే రైతన్న పరిమితమయ్యారు. కొన్ని సమయాల్లో భూములు బీళ్లుగా ఉండిపోయాయి, వ్యవసాయమే జీవనాధారమైన రైతన్న సాగు నీటి వనరులు లేక నానా అవస్థలు పడ్డారు. ఒక దశలో భూములను అమ్ముకోవాలనే ఆలోచనకు వచ్చారు. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించారు. ముఖ్యంగా తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లోని ఏడు మండలాల్లో 126 గ్రామాలకు కాళేశ్వరం నీరు అందడంతో మెట్ట పంటల సాగుకు స్వస్తి పలికి వరి సాగుకు శ్రీకారం చుట్టారు. గోదావరి జలాలతో ఆయా గ్రామాలు సస్యశ్యామల మయ్యాయి. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కృషి ఫలితంగా కాళేశ్వరం నీరు మొదటిసారిగా సూర్యాపేట జిల్లాను తాకింది. బీడు భూములకు మహర్దశ కలగడం, వరి పంట పండించి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలిగారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండు కుండలా దర్శనమిస్తున్నాయి. ఒక వైపు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి కృష్ణా నీరు మరో వైపు కాళేశ్వరం నుండి గోదావరి జలాలు, మూసీ ప్రాజెక్టు నుండి నీరు అందడంతో రైతుల ఇబ్బందులు గట్టెక్కాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ ద్వారా కూడా సాగు నీరు అందడం రైతుల ఆనందానికి అవధులు లేవు. ఒక దశలో వ్యవసాయానికి స్వస్తి పలుకుదామనుకున్న రైతాంగానికి మూడు ప్రాజెక్టుల ద్వారా సాగు నీరందడం వారిలో ఆశలు చిగురించాయి. వ్యవసాయం దండగ అనుకున్న రైతులు నేడు పండుగ చేసుకుంటున్నారు. సాగు నీటి కోసం అల్లాడిన రైతన్న నేడు కుంటలు, చెరువులు, కాలువలు జలకళను సంతరించుకోవడంతో మెట్ట భూములు కాస్త మాగాణిగా మారాయి. సంవత్సరానికి రెండు సీజన్లలో వరి పంట పండిస్తున్నారు. పది మందికి అన్నం పెట్టే అన్నదాతగా పేరొందారు సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంత రైతులు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడంలో భాగంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం జిల్లాలో సాగు నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. లక్ష జనహారతి పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం జన జాతరతో నిండిపోయింది. లక్ష జన హారతి పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించగా అంతకు పైగానే జనం ఈ కార్యక్రమంలో పాల్గొని కాళేశ్వరం జలాలకు హారతి ఇచ్చారు.



జలహారతిని ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

తెలంగాణ ప్రభుత్వం
దేవాదాయ-ధర్మాదాయశాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
R.C.No.SKDD/21/2018 తేది: 07.06.2023
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మం॥, కేశవాపురం-జగన్నాథపురం గ్రా॥, శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) వారికి చెందిన 700, 500 కెపాసిటి కలిగిన ఫంక్షన్‌హాల్స్ చుట్టూ కాంపౌండ్ వాల్ రూ.49.80 లక్షలతో మరియు ఫ్లోరింగ్ రూ.38.75 లక్షలతో ఏర్పాటు చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్స్ కోరబడుతున్నది. మరింత సమాచారం కొరకు http://tender.telangana.gov.in దర్శించగలరు. బిడ్డు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 06.06.2023, బిడ్డు డౌన్‌లోడింగ్ ముగింపు (దాఖలు) తేదీ: 20.06.2023.
అధ్యక్షులు మరియు ధర్మకర్తలమండలి సం/-. కార్యనిర్వహణాధికారి
DIPR.No.2893-PP/CL/Advt/1/2023-24 తేదీ: 07.06.2023

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
విద్యుత్ సౌధ: హైదరాబాద్-82
Website: www.tstransco.in :: CIN No.U40102TG2014SGC094248
400 KV QMDC లైన్‌లు 4 నం.లు యొక్క ఛార్జింగ్ (1) 400/220 KV వెల్టూరు SS నుండి 400/11KV ఏదుల LISSకు (46.801 కి.మీలు). 2) 400/220KV డిండి SS నుండి 400/11KV ఏదుల LISSకు (55.32 కి.మీ). 3) 400/11KV ఏదుల LISS నుండి 400/11KVవట్టెం LISSకు (30.363 కి.మీలు) మరియు 4) 400/11KVఏదుల LISS నుండి 400/11KV నర్లాపూర్ LISSకు (27.737 కి.మీ.).
బహిరంగ ప్రకటన
TS ట్రాన్స్‌కో 4 నం.ల కొత్త 400 KV QMDC లైన్‌లను (1) 400/220 KV వెల్టూరు SS నుండి 400/11KV ఏదుల LISSకు (46.801 కి.మీలు). 2) 400/220KV డిండి SS నుండి 400/11KV ఏదుల LISSకు (55.32 కి.మీ). 3) 400/11KV ఏదుల LISS నుండి 400/11KVవట్టెం LISSకు (30.363 కి.మీలు) మరియు 4) 400/11KVనర్లాపూర్ SS నుండి 400/11KV ఏదుల LISSకు (27.737 కి.మీ.) స్థాపించింది. ఈ 400 KV EHT లైన్‌లను 10.06.2023న లేదా తర్వాత ఛార్జ్ చేయబడుతున్నవి.
ఈ లైన్‌లు వెన్నచెర్ల, పెద్దకొత్తపల్లి, నాగపూర్, రేవల్లి, శ్రీపురం, పెద్దాపూర్, తుడుకుర్తి, లింగసానపల్లి, నల్లవెల్లి, కుమ్మెర, కోడాయిర్, వంగూర్, కల్వకుర్తి, తెలకపల్లి, నాగర్‌కర్నూల్ మరియు కొల్లాపూర్ మండలాలు నాగర్‌కర్నూల్ జిల్లాలో మరియు వనపర్తిజిల్లాలో కొత్తకోట, రేవల్లి, గోపాల్‌పేట, వనపర్తి మరియు పెద్దమందాడిల గుండా దాటి ముందుకు పాస్ అవుతున్నాయి. దీనికి సంబంధించి యావన్మంది సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా ఈ క్రింది విధంగా హెచ్చరించడమైనది.
1) ఏ సమయంలోనైనా టవర్‌లు ఎక్కడానికి ప్రయత్నించవద్దు. 2) ట్రాన్స్‌మిషన్ లైన్ నడవ క్రింద దాటేటప్పుడు పొడవైన స్టిక్‌లు లేదా పొడవైన వస్తువులు తీసుకొని వెళ్ళవద్దు. 3) ట్రాన్స్‌మిషన్ లైన్ నడవ క్రింద 10 అడుగుల ఎత్తు ఆవలకు పెరిగే ఏ చెట్లు/మొక్కలు నాటవద్దు.
యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా అందరూ, పైన పేర్కొన్న ముందు జాగ్రత్తలు/సూచనలు ఎటువంటి ఆపాయాలు లేదా ఏ ఇతర విపత్తులు జరగకుండా వుండటానికి కఠినంగా అనుసరించవలెను. లేదా ఏం జరిగినా TS ట్రాన్స్‌కోకు ఎటువంటి బాధ్యత/జవాబుదారీతనం లేదు.
RO: 09/23 సం/-చీఫ్ ఇంజనీర్, PRLIS

వార్త

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.

-బర్క్

# ఆకస్మిక నిరసనలతో జనం పాట్లు!

ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఒక నియమ నిబంధనలంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పు లేకపోవచ్చు.కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి మామూలు రోడ్లపైనే కాదు ఏకంగా జాతీయ రహదారులపై కూడా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతోముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలనుకునేవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న దేశవ్యాప్తంగా లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనల పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది.1858లో దేశంలో బ్రిటిష్ ప్రత్యక్షపాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859లో వర్క్‌మెన్ బ్రీచ్‌ఆఫ్ యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంత వరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించినమేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికీ చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్యబాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మికలోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది. ఆ నిరసన సమ్మెతో సంఘటితం కావడం ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభించారు.1920 ట్రేడ్‌ఆఫ్ డిస్‌ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30న లాలలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదేచట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెంది ఎన్నో మార్పులు, చేర్పులు చేశారు. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులులభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు, నిరసనలకు ధర్నాలకు ప్రజా మద్దతు ఎంతోఉండేది. రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు నిర్వహించే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత యేడాది ఆకస్మిక ఆందోళనల్లో ప్రధానమంత్రి కూడా ఇరుక్కుపోయిన సంఘటన చోటు చేసుకున్నది. గత యేడాది జనవరి మొదటివారంలో పంజాబ్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నమోడీకి అనూహ్య పరిణామం ఎదురైంది. బహుశ భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి అలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠిండా విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని ఉసేనివాలాకు వెళ్లాల్సి ఉంది. హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం సహకరించకపోవడంతో రోడ్డుమార్గంలోనే ప్రధాని బయలుదేరారు. మరో ముప్పై నిమిషాల్లో ప్రధాని కాన్వాయ్ గమ్యస్థానానికి చేరుకుంటున్న దశలో అకస్మాత్తుగా వందమందికిపైగా రైతులు కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పావుగంటపైనే రోడ్డుపైనే వేచి చూసిన ప్రధానితిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దుచేసుకొని ఢిల్లీ వెళ్లిపోయారు. ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగానే స్పందించింది. ఆ దర్యాప్తు ఏమైందో ఇప్పటికీ తెలియదు. దేశప్రధానికి ఇలాంటి పరిస్థితి ఎదురైతే మామూలు ప్రజల సంగతి ఏమిటి? తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఎలాంటి తప్పులేదు. దానికో పద్ధతిఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకానీ తమ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు రహదారులపైకి వచ్చి గంటల తరబడి రాస్తారోకోలు చేస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బందిపెట్టడం ఏరకంగా న్యాయం కాదు. ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అన్పించినా ఇది వాస్తవం.

> ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.




సోక్రటీస్

> మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.



ఎడ్మండ్ బర్క్

## ప్రజావాక్కు



### రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏరాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యేవరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా శిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లో పాల్గొనడం, రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచిదికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉంటూ, చదువు మీద దృష్టి పెట్టడం వల్ల తమలోతాము ఐక్యతతో, సోదరభావంతో తమ చదువుకు ఏమాత్రం అంతరాయం లేకుండా పూర్తి చేసుకోగలుగుతారు. ఇలా చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులు తరువాత ఏ రాజకీయ పార్టీలో చేరినా, దేశాన్ని ప్రగతిపథంలో నడిపించగలవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### రైల్వేల్లో ఖాళీలను భర్తీ చేయాలి

ఇండియన్ రైల్వేలో దాదాపు మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా పడి ఉన్నాయి. ఏటికేడు ఈ సంఖ్య పెరుగుతూపోతోంది. అలాగే రైల్వేలో రక్షకదళం అయిన ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్, ఎస్సైలాంటి పోస్టులు వేలకు వేలు ఖాళీగా పడిఉన్నాయి. వీటిని భర్తీ చేయక దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తోంది. ఆర్‌ఆర్‌బి, ఆర్‌ఆర్‌సి బోర్డు నుంచి రిక్రూట్మెంట్ జరపడం లేదు. ఫలితంగా ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతోంది. ప్రభుత్వంమాత్రం ఖజానా నింపుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. కానీ ఖాళీగాపడి ఉన్న ఉద్యోగాల భర్తీనిగాలికి ఒదిలేసింది. ఫలితంగా రైలుప్రమాదాలు జరిగి అధిక ప్రాణనష్టం సంభవిస్తోంది. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి, ఉద్యోగాలను భర్తీ చేసి రైలు ప్రమాదాలను నిలువరించాలి.

-బిల్లు కుళ్లాయప్ప, సత్యసాయిజిల్లా

### లొసుగుల పాలనకు పరదాలు!

పోలవరం ప్రాజెక్టువద్ద మీడియాపై ఆంక్షలు, విశాఖ రుషి కొండ అక్రమాలు చూడకుండా ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఇకముఖ్యమంత్రి గారిపర్యటనలో విధిస్తున్నఆంక్షలు ప్రత్యేకంగాచెప్పనవసరంలేదు. ప్రజాభిమానం చూరగొన్న నేతకు ఇన్ని నిర్బంధాలువిధిస్తున్నాయంటే అర్థం ఏమిటి? పాలన వైఫల్యాలుప్రజలకు తెలియకూడదన్న భయమే ఈ నిర్బంధకాండకు అసలు కారణం! ఈ పోకడలు చూస్తుంటే అసలురాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు అని చెప్పాల్సి వస్తుంది. ప్రతిదానికి గగ్గోలుపెట్టిన మేధావులుపెదవివిప్పడం లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎరువులపై సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలుగల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట ఆశని పాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతివైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు, వర్షాభావపరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్పున్నారు. వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిప్రతాప్, శ్రీకాకుళం

### కట్టిన పన్నులు ఏమవుతున్నాయి?

ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కుడుతుంటే మీడియాకు వచ్చిన ఇబ్బంది ఏమిటని పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశ్నిస్తున్నారు. నిజంచెప్పాలంటే గతంలో లేని పన్ను ఇప్పుడు ఎందుకు చెల్లించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు! అసలు ఆ చెత్త పన్ను లక్ష్యం ఏమిటి? కట్టిన పన్నులు ఏమవుతున్నాయి. అనే మీడియా ప్రశ్నిస్తున్నది. అది మీడియా బాధ్యత. మీడియాలో వచ్చిన కథనాలకు కార్యదర్శి ఎదురు ప్రశ్నలు బాధ్యతారాహితం అని చెప్పాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో మీడియాపాత్ర కీలకం అన్న మౌలిక అంశాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వారి దురహంకారాన్ని తెలియచేస్తున్నది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్నిరంగాల్లోవెనుకబడి కుంగిపోతున్న తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్నతెలగ కులాన్నిబిసిగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగాలు సంపాదించలేకపోయారు. రాజకీయాల్లో రాణించలేకపోయారు. వారిజీవితాల్లో ప్రగతిసూర్యోదయాన్ని చూడలేక పోతుంది.

-గన్ని అశోక్‌కుమార్, విశాఖపట్నం

# ఒయు పరిస్థితుల్లో మార్పు వచ్చేదెప్పుడు?

**యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి.వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి ఛాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యురిటీగార్డ్సు,పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు. విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసి భుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది.**

డా.పెంటకృష్ణ

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యకు తలమానికం ఉస్మానియా యూనివర్సిటీ. ఈ సమాజానికి ఎంతో మంది మేధావులు, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలను అందించడంలో కీలకభూమిక పోషిస్తోంది. అటువంటి యూనివర్సిటీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన కునారిల్లుతుంది. పరిశోధనలకు కాలపరిమితి విధించి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయడం, తక్షుల పేరిట నిధులవృథా. ఈ విధంగా విద్యార్థి,అధ్యాపకుల వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ఒకరకంగా వర్సిటీని నిర్వీర్యం చేశారు. అందువలన జాతీయస్థాయిలో ఒయు ర్యాంకు 64వ స్థానానికి పడిపోయింది. తిరిగి మళ్లీవర్సిటీ పునర్వైభవం అంటూ అబద్ధపు రాతలురాస్తూ వాటిని నిజం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతకుముందు విసిలు అలా కాకుండా మొదట అవర్లోనే క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠం బోధించి ఆ తరువాత పాలనవ్యవహారాలలో నిమగ్నమయ్యేవారు. ఆ విధంగా తనతోటి ఆచార్యులకు కూడా మార్గదర్శకంగా నిలిచేవారు. కానీ ప్రస్తుత వర్సిటీలో అటువంటి పరిస్థితులు లేవు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. కానీ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ఫీజులను భారీగా పెంచారు. ప్రస్తుతం యూనివర్సిటీలో అమలులో ఉన్న ఫీజులను ఒకేసారి పదింతలుగా పెంచారు. ఈ ఫీజులు ప్రైవేట్ కాలేజీల యూనివర్సిటీలలో ఉన్న విధంగా ఉన్నాయి. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వ యూనివర్సిటీలో ఫీజులు పెంచడం అనేది పరోక్షంగా ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించడమే అవుతుంది. అందువలన గ్రామీణ ప్రాంతాల నుండి ఒయుకు చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు ఈ నిర్ణయం ఆశనిపాతమైంది. దీనితో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కావున వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం ఫీజుల పెంపు విషయంలో మొండిగా పోకుండా పునరాలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయవద్దు అని అన్ని విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. మేము పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకోవడం కాదు. నాణ్యమైన పరిశోధనలు జరగాలంటే విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలనే దృఢ సంకల్పం ఉండాలి. అందుకు ఆచరణాత్మక పనివిధానంతోడవ్వాలి. అలా కానప్పుడు అది అబద్ధమే అవుతుంది. యూనివర్సిటీలో నాణ్యమైన పరిశోధనలు జరగాలి. అవి సమాజానికి ఉపయోగపడేవిధంగా ఉండాలి. కానీ ఒయులో పరిశోధన విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి ఫెలోషిప్‌లు ఇవ్వకపోవడం వలన వారు తమ పరిశోధనలు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. కానీ పరిశోధన విద్యార్థులంతా ఖచ్చితంగా వారి కాలపరిమితిలోనే తమ పరిశోధనలు పూర్తి చేయాలి.లేదంటే అడ్మిషన్లు రద్దు చేస్తామని సర్క్యులర్ జారీ చేయడంతో చేసేదేమీ లేక కొందరు తమ పరిశోధనలు పూర్తి చేశారు. కానీ ఇంకావందల మంది తమ పరిశోధనను పూర్తి చేయలేకపోయారు. దానితో వారి అడ్మిషన్లు రద్దు అయ్యాయి. ఇటువంటి అనాలోచిత నిర్ణయాల వలన నాణ్యమైన పరిశోధనలు జరుగకపోగా అసలు పరిశోధనల ఉద్దేశ్యం నీరుగారే ప్రమాదం ఉంది.ఇటువంటి పనుల వలన యూనివర్సిటీకి గాని, సమాజానికి కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఒయులో రీసెర్చ్ సెంటర్లను చూస్తే ఒకింత బాధ



కలుగుతుంది. ప్రాంతీయ పట్టణ పర్యావరణ అధ్యయన కేంద్రం అనేది ఒయులోని ఒక రీసెర్చ్ సెంటర్. తొమ్మిది రాష్ట్రాలకు చెందిన దీని ప్రాంతీయ కార్యాలయం ఒయులో ఉంది. ఇక్కడ పట్టణ పర్యావరణ సంబంధిత సమస్యల పరిష్కారాలకై మునిసిపల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమే కాకుండా పరిశోధనలు కూడా చేపడతారు.ఈ సెంటర్‌కు నిధులు గ్రాంట్ల రూపంలో కేంద్రంలోని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ నుండి వస్తాయి. ఈ సెంటర్లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న 12 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని అకారణంగా తొలగించారు. ఎందుకు ఈ ఉద్యోగులను తొలగించారో ఇప్పటివరకు ఎటువంటి సమాధానం లేదు. అయినా ఈ ఉద్యోగుల వలన అటు రాష్ట్ర ప్రభుత్వంపై కానీ వర్సిటీపై కానీ ఒక రూపాయి కూడా ఆర్థిక భారం పడదు. ఇది ఇలాఉంటే ఈ మధ్యనే ఒయులో మూడు కొత్తగా రీసెర్చ్ సెంటర్లు నెలకొల్పారు. కానీ ఈసంస్థలకు నిధులు లేవు. కేవలం అలంకారప్రాయంగా మాత్రమే వాటికి బోర్డులు తగిలించారు. అక్కడ సిబ్బంది కూడా లేరు.ఇది ఒయులో రీసెర్చ్ సెంటర్ల వాస్తవ పరిస్థితి.ప్రభుత్వం నుండి యూనివర్సిటీకి రావాల్సిన బ్లాక్ గ్రాంట్ నిధులు వర్సిటీకి తేవడంలో విసిలది ప్రధాన పాత్ర ఉంటుంది. ఈ నిధులు తీసుకురావడంలో విసిలు అలసత్వం ప్రదర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా వర్సిటీలు నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వంనుండి ప్రతినెల ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లకు మాత్రమే నిధులు విడుదల చేస్తుంది. కానీ వర్సిటీ అభివృద్ధికి అంతర్గత నిధులతోనే కాలం వెళ్లదీస్తున్నాయి.ప్రభుత్వం వర్సిటీలకు ఇవ్వాల్సిన బ్లాక్ గ్రాంట్‌నిధులు ఇచ్చి యూనివర్సిటీలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది.వాటిని ప్రభుత్వంతో మాట్లాడి తెచ్చుకునే పని విసిలపై ఉంది.అప్పుడుమాత్రమే యూనివర్సిటీలు ఆర్థికంగా మనుగడ సాధింగలుగుతాయి.వర్సిటీల టీచింగ్ పోస్టుల భర్తీని ఉమ్మడి నియామక రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనలను మొదట ఆమోదించింది ఒయు వైస్ ఛాన్సలర్. ఈ నిర్ణయం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసేవిధంగా ఉంది.యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలకు వ్యతిరేకం. చివరకు వర్సిటీల ఉమ్మడి నియామక రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బిల్లును విరమించుకొని వర్సిటీలలో పాతపద్ధతిలోనే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేయాలి.దానికి ప్రభుత్వంపై వైస్ ఛాన్సలర్లు ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. వర్సిటీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్న ప్రభుత్వనిర్ణయాలు ఏమైనావాటికి ఆమోదం తెలిపేటప్పుడు వైస్‌ఛాన్సలర్లు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన అవసరం ఎంతో ఉంది. వర్సిటీలలో నియామకాలు ఆలస్యం కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యం తోపాటు విసిల వైఖరి కూడా ప్రధాన కారణం. యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి.వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి ఛాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యురిటీగార్డ్సు,పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు.విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసిభుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

ఎస్.ఆర్.కిష్టయ్య

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచ మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమిలో 70 శాతం మహా సముద్రాలున్నాయి. మహాసముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహా సముద్రాలలో ఉంది.మనం ఊపిరి పీల్చుకోవాల్సిన ఆక్సిజన్‌లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70-80శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం ప్రపంచ జనాభాలో 25 శాతం సముద్ర తీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు,మున్నగునవి. సముద్ర తీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం. ఇవికాక కోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థం లేదు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి యేటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది.సముద్ర రక్షణగురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభమైనది. నాటి నుండి ప్రతియేటా జూన్8న సముద్ర దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది.



ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలుగా విభజించారు. ఐదు మహాసముద్రాలతో కలిపి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించవచ్చును. వీటిలో అట్లాంటిక్‌లో అత్యధికంగా 40, పసిఫిక్‌లో 33,ఆర్కిటిక్‌లో 17,అంటార్కిటిక్‌లో 11, హిందూమహాసముద్రంలో 9 ఉన్నాయి. భూగోళం మీద మూడింట రెండు వంతుల మేర సముద్రం ఆవరించి ఉంది. విస్తారమైన ఉప్పు నీటి భాగాన్నే సముద్రం అంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు, మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూలంగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడం వల్లనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలను సముద్ర గర్భం నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీలో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. నీటి ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనిక జలాంతర్గాములు నీటికింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి,సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పనిఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతోపాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడిఉంటుంది.సముద్రాలకు జరిగే ప్రధాన నష్టంకాలుష్యం. ఏదైనా సముద్రానికి కాలుష్యానికి, ప్రత్యేకమైన స్థిరమైనమూలం ప్రవహించే నదులు. అనేక నగరాల నుండి వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్యగా మారింది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. సముద్రజలం వల్ల లబ్ధిపొందుతున్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించుకోవడం లేదు. తన చర్యల వల్ల కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్ర మట్టం పెరుగుతుందని గమనించి మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ●

# చెరువుల అనుసంధానమే లక్ష్యం!



డా.సంగని మల్లేశ్వర్

తెలంగాణలో వ్యవసాయం పూర్తిగా చెరువులపైనే ఆధారపడి ఉండేది. నిజాం పాలన వరకు తెలంగాణ ప్రాంతంలో ట్యాంకులలో 244 టిఎంసిల సామర్థ్యం ఉండేవి. 1956లో 70వేల ట్యాంకుల కింద సాగునీరు (ఆయకట్టు) దాదాపు 25 లక్షల ఎకరాలు ఉండేది. 2014 నాటికి 46,531 ట్యాంకులు మిగిలిఉన్నాయి. వాటిలో దాదాపు సగం ఎండిపోయా యి. రైతులు సాగునీటి బావులపై ఆధారపడటం ప్రారంభించారు. నీటి మట్టం తగ్గడంతో బావులు ఎండిపోవడంతో రైతులు బోర్‌వెల్‌లు తవ్వడం ప్రారంభించారు. అవి కూడా భూమి, భూగర్భజలాలు లేకపోవడంతో ఎండిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని చెరువులు, కాలువలు నీటితో కళకళలాడాలన్న ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ (మన ఊరు, మన చెరువు)ను ప్రారంభించింది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, కొన్ని దశాబ్దాలుగా పూడుకుపోయిన దాదాపు 46 వేలకుపైగా చెరువులను మళ్లీ పునరుద్ధరించడమే మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యంగా చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 46,531 చెరువులు, సరస్సులలో 265 టిఎంసి నీటిని నిల్వ చేయడం కోసం ఇది రూపొందింది. చెరువులను నింపడంలో సిఎం మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు కీలక భూమిక పోషిస్తున్నది. మూడేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రూపురేఖలను మారుస్తున్నది. 2014 జూన్‌లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన తొలి కార్యక్రమం ఇది. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి పూడిక తొలగించడానికి ట్యాంకులు, సరసులను తవ్వారు. ఆయకట్టు ప్రాంతంలో గృహ వ్యవసాయాదాయం కూడా 78.50 పెరిగింది. నీటి వనరుల సంరక్షణ, చెరువుల పరిరక్షణ అంశంలో ఇప్పుడు యావత్తు దేశానికే ఈ పథకం దిక్సూచిగా నిలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాకతీయ, రెడ్డిరాజులకు దండం పెట్టి మేం కచ్చితంగా మా చెరువులు కళకళలాడేటట్టు చేసుకుంటామని ఉద్యమ సందర్భంలో చెప్పినట్టుగానే మరో చరిత్రాత్మక సంకల్పాన్ని తెలంగాణ భుజానికెత్తుకున్నది. అగజూడు వాళ్లు కాకతీయ మిషన్ ఎట్ల చేసుకున్నారో, అగజూడు రోడ్లెట్ల చేస్కుంటున్నారో అని చెప్పి అద్భుతంగా దేశం ముందు మనం



నిలిచి, గెలిచి చూపెట్టాలే సమైక్య పాలకుల దశాబ్దాల వివక్షను సమాధి చేస్తూ కొత్తరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ తన ఆయువుపట్టయిన చెరువులను పునరుద్ధరించుకునేందుకు ఇప్పుడు మరో ఉద్యమానికి సిద్ధమైంది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, దశాబ్దాలుగా నిర్లక్ష్యం పూడుకుపోయిన దాదాపు 46వేలకుపైగా చెరువులను మళ్లీ జలకళలాడించేందుకు కంకణం కట్టుకున్నది. మునుపైతే ఎండకాలమొస్తే చాలు ఎడ్లబండ్లతోనైనా సరే చెర్లమట్టంతా పొలాల్లకు కొట్టేది. భూమిలో మంచి సారం పెరిగేది. చెర్లన్నీ పూడిక తీయించుకున్నాం.దాని ఫలితంగా చెర్లన్నీ తాంబాళంలాగా మారిపోయినాయి. పూడికతో నిండిపోయిన పాత చెరువు ఇప్పుడు కొత్త కాంతులీనేందుకు తయారైంది. రాష్ట్రంలో పాత చెరువుల రూపురేఖలు మార్చేందుకు ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక మిషన్ కాకతీయ కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి దీనిని పవిత్ర యజ్ఞంలా భావించాలని సిఎం కెసిఆర్ గడ్డపార చేతబట్టి చెరువులోని పూడిక మట్టి తట్టఎత్తి ఉత్సాహాన్ని నింపినారు. ఎరువులకు తోడుగా చెరువులు నుంచి తవ్విన పూడికలో మట్టి పోషకాలు అధికంగా ఉన్న మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకున్నారు. తాంబాళాలుగా ఉన్న చెరువులు గంగాళాలుగా మారి చెట్ల జాగల నీళ్ల తళకులు కనబడి అన్నదాతలకు సంతోషమైంది. నాడు తెలంగాణలో ఎక్కడచూసినా చుక్కనీరులేక పడావు పడ్డ భూములు, చేతినిండా పనిలేక వలసపోయిన ఊళ్లు. నేడు స్వరాష్ట్రంలో కాకతీయుల స్ఫూర్తితో సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టిన మిషన్ కాకతీయ పథకంతో ఊరొక ఊట చెలిమెఅయింది. ప్రతి పల్లె కనుచూపు మేర పరుచుకొన్న పచ్చదనంతో కొత్త అందాలను సంతరించుకొన్నది. వలసెల్లిన ఎత్తిపోతల దృశ్యాలు ఎగసిపడుతూ మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నుంచి చెరువుల తూముల నుంచి ఎర్రసెలకలమీదికొచ్చి నిక్షిప్తమైంది. ఇప్పటివరకు నాలుగు దశల్లో రూ. 9,155 కోట్లతో 27,627 చెరువులను పున రుద్ధరించారు. ప్రస్తుతం 5వ దశలో భాగంగా మిగిలిన చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. మిషన్‌కాకతీయ పథకం ఇప్పుడు తొమ్మిదిఏళ్ల కాలంలోనే అద్భుత ఫలితాలను అందిస్తున్నది. ఆయా చెరువుల్లో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరగడంతో గ్రామాల్లో భూగర్భ జలాల మట్టం పైపైకి వచ్చింది. గొడ్డు గొదకి నీళ్ల కొరత లేకుండా పోయింది. నీటివనరుల వృద్ధితో తెలంగాణ క్రమంగా పూర్వవైభవాన్ని సంతరించుకొన్నది. పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతుండగా రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలుసైతం క్రమంగా తగ్గిపోతున్నాయి. యేఏటికేడు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కూడా పెరుగుతున్నది.ఒక్కమాటలో చెప్పాలంటే మిషన్‌కాకతీయ పథకం పల్లెకు జీవం పోయడంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఊతమిస్తున్నది. ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం మొత్తంగా పూర్తయితే గతంలోని పూర్తిస్థాయి ఆయకట్టుకు రెండు పంటలకు భరోసాకు ఢోకాలేదు. ఈ పథకం ఫలితాలపై యావత్ దేశమే ప్రశంసలు కురిపిస్తున్నది. నీటిరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు వేనోళ్ల కొనియాడుతున్నారు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉద్యోగం మానేస్తున్నారని 8 మంది హత్య!

**మెక్సికో, జూన్ 7:** మెక్సికోలో దారుణం చోటు చేసుకుంది. కాల్‌సెంటర్‌లో ఉద్యోగం మానేసేందుకు సిద్ధమైన ఎనిమిది మంది యువతీ, యువకులను చంపిన ఘటన కలకలం రేపుతోంది. అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్న మెక్సికోలోని ఓ డ్రగ్ కార్టెల్‌లో జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విషయాన్ని అమెరికా, మెక్సికో అధికారులు ధ్రువీకరించారు. మెక్సికోలోని గువాడలజారా సమీపంలో జలిసో న్యూ జనరేషన్ కార్టెల్ ఆధ్వర్యంలో ఆ కాల్ సెంటల్ నడుస్తోంది. మెక్సికోలోనే అత్యంత హింసాత్మక ముఠాగా జలిసోకు పేరుంది. అయితే అందులో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులో కనిపించకుండా పోయారు. మే 20-22 మధ్యకాలంలో ఆరుగురు పురుషులు, ఇద్దరు మహిళల జాడ కనిపించలేదు. వారంతా 30ఏళ్లలోపు వారే. దీంతో వారి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే శరీర భాగాలతో కూడిన కొన్ని ప్లాస్టిక్ కవర్లు ఆ ప్రాంతంలో బయటపడ్డాయి. వీటికి ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించగా, అవన్నీ తప్పిపోయిన ఆ కాల్ సెంటర్ ఉద్యోగులవేనని తేలింది. మెక్సికోలో అత్యంత హింసాత్మక గ్యాంగ్‌గా పేరున్న ఈ జలిసో కొత్తతరం ముఠా, సాధారణ కార్యకలాపాలు కాకుండా డ్రగ్స్ అక్రమ రవాణా, దోపిడీ, కిడ్నాప్‌ల వంటి వాటికి పాల్పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరిట అమెరికన్లు, కెనడియన్లే లక్ష్యంగా ఈ కాల్‌సెంటర్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసు దర్యాప్తులో తేలింది. అయితే అందులో పనిచేసే యువతీ, యువకుల దారుణ హత్యలకు కచ్చితమైన తెలియనప్పటికీ, వారంతా ఉద్యోగం మానేసేందుకు ప్రయత్నిస్తున్నందనే ఈ దారుణాలకు తెగబడినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.



# బిజెపితో జెడిఎస్ టైఅప్‌కు రెడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** కర్ణాటకలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్న జనతాదళ్ సెక్యులర్ పార్టీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీతోనే కలిసివెళ్లాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి పార్టీపరంగా సంకేతాలు కూడా పంపిస్తోంది. కర్ణాటలోని 28 లోక్‌సభ స్థానాల్లో 2019లో కేవలం ఒకే ఒక్కస్థానంలో జెడిఎస్ గెలిచింది. దీనికితోడు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోకూడా కేవలం 19 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. దీనివల్ల భవిష్యత్తులో పార్టీ మనుగడకు ముప్పు వాటిల్లనున్న నేపథ్యంలో జెడిఎస్ హైకమాండ్ సర్దుబాటు కార్యాచరణను ఇప్పటినుంచే ప్రారంభించింది. ఇటీవలి కర్ణాటక ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. మాజీ ప్రధాని దేవెగౌడ ఆధ్వర్యంలోని జెడిఎస్ ఆయన కుమారుడు కుమారస్వామి ఇందుకు సంబంధించి ఇప్పటినుంచే సుదీర్ఘంగా ఆలోచనచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో షాక్ ఇచ్చి తమ ఓటుబ్యాంకును తాము తిరిగి పొందాలంటే ఖచ్చితంగా బిజెపితో కలిసి వెళ్లాలని నిర్ణయానికి వచ్చిందన ఇసమాచారం. బిజెపి జెడిఎస్‌లు కలిసి కర్ణాటకలో 2006లోనే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. కుమారస్వామి ముఖ్యమంత్రిగాను, బిఎస్ యెడియూరప్ప డిప్యూటీగానుపనిచేసారు. 20 నెలల పాటు అధికార పంపిణీఫార్ములాతో నడిచింది. అయితే జెడిఎస్ బిజెపికి అధికార బదలీచేయకపోవడంతో ఆప్రభుత్వం మనుగడ సాగించలేదు. ఇపుడు పరిస్థితి తారుమారుకావడంతో జెడిఎస్ తిరిగి తన పాతమిత్రునితోనే మళ్లీ కలిసి వెళ్లేందుకు తహతహలాడుతోంది. ఇటీవలి ఒడిశా రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌రాజీనామాచేయాలన్న డిమాండ్‌పై దేవగౌడ స్పందించిన తీరు అనుమానాలకు తావిచ్చింది. రైల్వే మంత్రి అవసరమైన అన్ని చర్యలు తసీఉకున్నారని, దెబ్బతిన్న ట్రాక్‌ను పునరుద్ధరించారని, అవిశ్రాంతంగాపనిచేస్తున్నారని, విచారణ పూర్తికానివ్వాలని, మంత్రి తనవంతుగా శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈతరుణంలో మంత్రి రాజీనామాకోరడం తెలివైన నిర్ణయం కాదని మాజీ ప్రధాని అన్నారు. అంతేకాకుండా ఇతర విపక్ష నాయకులందరూ పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తే దేవెగౌడ మిన్నకుండిపోయారు. అలాగే బిజెపి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి అనేది సాధ్యంకానిదన్నట్లుగా ఆయన ముందురోజు మాట్లాడారు. దేశంలోని రాజకీయాలపై తనకు సంపూర్ణ అవగాహన ఉన్నదని, ఏ ఒక్క పార్టీ అయినా బిజెపిని కాదని ముందుకు వెళ్లిందా బిజెపితో కలిసి వెళ్లని పార్టీ ఎక్కడా లేదే అని బదులిచ్చారు. గతనెలలో 91వ ఏట ప్రవేశించిన ప్రధాని దేవెగౌడకు ప్రధాని నరేంద్రమోడీతోపాటు అనేకమంది బిజెపి నాయకులు కూడా శుభాకాంక్షలు తెలపడం దేవెగౌడ వ్యూహాలను మారుస్తున్నట్లు స్పష్టం అవుతోంది.

# జైల్లోని సిసోడియాను గుర్తుచేసుకుని కేజ్రీవాల్ కంటతడి

**న్యూఢిల్లీ, జూన్7:** జైల్లో ఉన్న మాజీ మంత్రి, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియాను గుర్తుచేసుకుని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనయ్యారు. ఢిల్లీలో ఓ విద్యాసంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అరవింద్ కేజ్రీవాల్ విద్యాశాఖ మంత్రిగా సిసోడియా పనితీరును గుర్తుచేసుకున్నారు. ఢిల్లీ



మద్యం పాలసీ కేసులో ఈ యేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను సిబిఐ అరెస్ట్ చేయగా, ఇదే కేసులో ఇడి కూడా ఆయనపై కేసు నమోదు చేసి మార్చి 9న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మనీష్ సిసోడియాకు జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యక్తులు ఢిల్లీలో విద్యావ్యవస్థను నాశనం కావాలని కోరుకుంటున్నారు. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్యను అందచేయాలని మనీష్ జీ కలగన్నారు అని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు కేసులతో అటువంటి మంచి వ్యక్తిని అనేక నెలలుగా జైల్లో ఉంచారు. ఆయన్ను ఎందుకు కటకటాల వెనక్కి నెట్టారు? ఈ దేశంలో అనేక మంది దొంగలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయరు. మనీష్‌సిసోడియా పిల్లల కోసం పాఠశాలలు ఏర్పాట, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున జైలుకు పంపారు. నాణ్యమైన విద్య కారణంగా ఆప్ ప్రచారంతో వాళ్లు విసుగు చెందారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఢిల్లీ స్కూళ్లను ప్రజలు మెచ్చుకుంటున్నారు అని మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీష్‌సిసోడియాకు హైకోర్టు రెండు రోజుల కిందట బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. తీవ్రమైన నేరారోపణలు ఉన్నందున సాక్షులను ప్రభావితం చేయగలరని వ్యాఖ్యానించింది. తన భార్య అనారోగ్యం దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని సిసోడియా అభ్యర్థించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య వారి నివాసం లేదా ఆసుపత్రిలో ఒకరోజు ఆమెను కలవడానికి అనుమతించారు. మీడియాతో మాట్లాడవద్దని షరతులు విధించారు.

# ప్రపంచదేశాల్లో 69 కోట్లకు చేరిన వైరస్‌కేసులు

## 68.88 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 69 కోట్లకుపైగా కరోనా బాధితులుతంటే వారిలో 68.88 లక్షలమందిచనిపోయారు. మరో 37,696మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5654 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదు కాగా మరో 19.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా నమోదుకాగావారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6028 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,259 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లవరకూ ఉనానయి. మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదు కాగా వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా ఉన్నాయి.

# ఒడిశా రైలు దుర్ఘటన సిగ్నల్ వైఫల్యం వల్ల కాకపోవచ్చు!



భువనేశ్వర్, జూన్ 7: యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనకు గత కారణాలు ఏంటనేది తెలియరావట్లేదు. సిగ్నలింగ్ వ్యవస్థలో వైఫల్యం కారణంగానే ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుందని రైల్వే శాఖ సంయుక్త దర్యాప్తు నివేదికను విడుదల చేసిన విషయం విదితమే. అయితే ఈ దర్యాప్తు బృందంలో ఒకరైన ఓ సీనియర్ రైల్వే ఇంజినీర్ ఈ నివేదికను వ్యతిరేకించినట్లు తాజాగా తెలిసింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, అయినప్పటికీ అది లూప్‌లైన్‌లోకి వెళ్లిందని ఆ ఇంజినీర్ తెలిపారు. దీనికి సంబంధించినే డేటాలాగర్' రిపోర్ట్‌ను ఆయన ప్రస్తావించారు. ప్రమాదం తర్వాత ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేసేందుకు రైల్వేశాఖ ఐదుగురు సభ్యుల ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం వీరు ప్రాథమిక నివేదికను బయటపెట్టారు. మెయిన్‌లైన్‌లో నుంచి లూప్‌లైన్‌లోకి వెళ్లేందుకు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌కు సిగ్నల్ ఇచ్చారు. బహానగా బజార్ స్టేషన్‌కు చెందిన పాయింట్ నం.17ఎ రివర్స్ కండిషన్‌లో ఉంది. ఈ పాయింటో రివర్స్'లో ఉందంటే దాని అర్థం లూప్‌లైన్‌లోకి వెళ్లాలని! అదే ఈ పాయింటో నార్మల్‌లో ఉంటే రైలు మెయిన్‌లైన్ మీదుగానే వెళ్తుంది. దీంతో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి వెళ్లి ఆగి ఉన్న గూడ్స్‌ను ఢీకొంది అని ఈ ప్యానెల్‌లోని నలుగురు సభ్యులు నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్యానెల్‌లోని ఐదో వ్యక్తి అయిన సిగ్నల్ అండ్ కమ్యూనికేషన్స్ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఏకే మహంత మాత్రం మిగిలిన నలుగురి అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. 'పాయింట్ నం.17ఎను రివర్స్ కండిషన్‌లో సెట్ చేసి ఉందంటే నేను అంగీకరించను. డేటాలాగర్ రిపోర్ట్ ప్రకారం, ఈ పాయింటో నార్మల్‌లోనే ఉందని మా విభాగం పరిశీలనలో తేలింది. రైలు పట్టాలు తప్పిన తర్వాత ఈ పాయింట్ 'రివర్స్'లోకి మారిపోయి ఉంటుంది అని మహంత నివేదికలో అభిప్రాయపడ్డారు. రైల్వేల్లో డేటాలాగర్' అనేది మైక్రోప్రాసెసర్ ఆధారిత వ్యవస్థ. ఇది రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థను మానిటర్ చేసి, డేటాను భద్రపరుస్తుంది. అయితే తొలుత మహంత కూడా సిగ్నలింగ్ వైఫల్యం కారణంగానే ప్రమాదం జరిగిందంటూ ప్యానెల్‌లోని మిగతా సభ్యుల వాదనను అంగీకరించినట్లు తెలిసింది. ఆ తర్వాత అకస్మాత్తుగా తన అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ నివేదికపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మహంత వ్యాఖ్యలపై రైల్వే మంత్రిత్వ శాఖ అధికారులు స్పందించారు. 'ప్రాథమిక దర్యాప్తు సమయంలో విభిన్న విభాగాల ప్రతినిధుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. ఇది సాధారణమే. అయితే రైల్వే భద్రత కమిషనర్ దర్యాప్తు పూర్తయిన తర్వాత వాస్తవాలు బయటపడతాయి అని ఆ అధికారులు పేర్కొన్నారు. బహానగా బజార్ స్టేషన్ వద్ద షాలీమార్- చెన్నై కోరమాండల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలే మెయిన్‌లైన్‌లోకి వెళ్లడానికి సిబ్బంది గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, ఎందువల్లనో వెంటనే వెనక్కి తీసుకున్నారని రైల్వే ప్రాథమిక నివేదికలో తేలింది. దీంతో ఆ రైలు లూప్‌లైన్‌లోకి వెళ్లి అప్పటికే అక్కడ ఆడి ఉన్న గూడ్స్‌రైలును ఢీకొట్టింది. ఆ తీవ్రతకు కోరమాండల్‌లోని కొన్ని బోగీలు ఎగిరి పక్కనున్న ట్రాక్కుపై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో దూసుకువస్తున్న బెంగళూరు-హావ్‌డా సూపర్‌ఫాస్ట్ రైలు వాటిని ఢీకొట్టి పట్టాలు తప్పింది. ఇదంతా క్షణాల్లో జరిగిపోవడంతో పెను విషాదం చోటు చేసుకుంది. అయితే ఈ సిగ్నల్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక ఉద్దేశపూర్వక చర్య ఏదైనా ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# 16 వేల మందికి గుండె ఆపరేషన్లు చేసిన డాక్టర్ గుండెపోటుతో మృతి

**గాంధీనగర్, జూన్7:** గుజరాత్‌లోని జామ్‌నగర్ ప్రాంతంలో ఆయనో ప్రముఖ కార్డియాలజిస్ట్. ఎన్నో వేల మందికి గుండె ఆపరేషన్లు చేశారు. అంతేకాదు గుండె జబ్బులపై నిత్యం



ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే ఆయన నిన్న అనూహ్యంగా గుండెపోటుతో మృతిచెందారు. జామ్‌నగర్‌లో 41 యేళ్ల డాక్టర్ గౌరవ్‌గాంధీ కార్డియాలజిస్టుగా సేవలంది స్తున్నారు. ఆ ప్రాంతంలో ఆయన గురించి తెలియని వారు లేరు. సుమారు 16 వేల మందికి పైగా రోగులకు ఆయన గుండె ఆపరేషన్లు చేశారు. కానీ ఆయన గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డాక్టర్ గాంధీ మృతివార్త రోగులు, ఆసుపత్రి వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇటీవలి కాలంలో యువకులు, మధ్య వయస్కులు ఎక్కువగా గుండెపోటుతో చనిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటాన్నాయి. ఈ క్రమంలో జామ్‌నగర్ ప్రాంతంలో గుండెకు సంబంధించిన రోగాలపై డాక్టర్ గాంధీ నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన వద్ద చికిత్స పొందిన వారు గుర్తుచేసుకుంటున్నారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోజులానే డాక్టర్ గాంధీ ఆసుపత్రిలో తన పని ముగించుకుని ప్యాలెస్ రోడ్‌లో ఉన్న ఇంటికి చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. ఉదయం ఆరు గంటలకల్లా నిద్రలేచేవారని, ఆయన లేవకపోవడంతో ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆసుపత్రికి తరలించామని అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబసభ్యులు వెల్లడించారు. డాక్టర్‌గాంధీ మృతి గురించి పలువురు సామాజిక మాధ్యమాల ద్వారా నివాళులు అర్పిస్తున్నారు. ఆయన గుండెపోటుతో చనిపోవడం దురదృష్టకరమని అంటున్నారు.

# కర్ణాటక ఆర్టీసీలో 50% పురుషులకు రిజర్వేషన్

**బెంగళూరు, జూన్ 7:** కర్ణాటకలోని ప్రభుత్వ ఆర్టీసీలో మహిళలకు ఉచితప్రయాణం ప్రకటించిన తర్వాత బస్సుల్లో పెరుగుతున్న రద్దీని పరిగణనలోనికి తీసుకుని ఆర్టీసి బస్సుల్లో 50శాతం పురుషులకు రిజర్వేషన్లుప్రకటించింది కర్ణాటక ఆర్టీసీ. ఎసి లగ్జరీ బస్సులు మినహాయించి ఇతర ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. అందులోభాగంగానే కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఈనెల 11వ తేదీనుంచే



ప్రార:బించారు. ఆర్టీసికి మాత్రం నష్టాలు పెరగడం ఖాయం అన్న భావన వ్యక్తం అవుతుంది. పురుషులు టికెట్లు కొనుగోలుచేస్తున్నందున బస్సుల్లో 50శాతం సీట్లను పురుషులకు కేటాయిస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. బస్సుల్లో సీట్లవెనక స్త్రీలకోసంఅని రాసినట్లు ఇపుడు కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లకు స్టిక్కర్లను అతికిస్తున్నారు. బస్సులో పురుషులు లేకుండా ఆసీట్లు ఖాళీగా ఉంటేనే మహిలలు వాటిలో కూర్చోవచ్చు. పురుషులు వస్తే మాత్రం ఆసీటును ఖాళీచేసి వారిని కూర్చోరనివ్వాలి. కెస్సార్టీసీ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, కళ్యాణ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లలో మహిళలకు ఉచితగా ప్రయాణించే సదుపాయం కల్పించారు. దీనివల్ల కర్ణాటక సర్కారుకు ఏడాదికి 4220 కోట్లు అవసరం అవుతాయి. ఆర్టీసీ కొత్తగా నాలుగువేలకుపైగా బస్సులను కొనుగోలుచేసింది. సుమారు 14 వేలమంది సిబ్బందినికూడా అదనంగా నియమించుకోవాల్సి వస్తోంది.

# ఖెర్సాను ముంచుతున్న ముప్పు!

**న్యూఢిల్లీ, జూన్7:** ఉక్రెయిన్‌లోని నోవా కఖోవ్కా డ్యాం దిగువ ప్రాంతాలు మెల్లగా జలమయం అవుతున్నాయి. దీంతో నీపర్ నది పరివాహక ప్రాంతంలోని 42,000 మంది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం నాటికి వరద తీవ్రస్థాయిలో రావచ్చని అంచనావేసింది. వచ్చే 20 గంటల్లో ఖెర్సాన్‌లో మూడు అడుగుల మేరకు నీరు చేరవచ్చని భావిస్తున్నారు. మరోవైపు వరద నీరు మైఖోలోవ్‌లోని వంతెలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. యెల్జావెటికోవ్ అనే గ్రామంలోని వంతెన కూలిపోయింది. హల్‌హన్సిక గ్రామంలోని వంతెన కొట్టుకుపోయింది. మరోవైపు ఈ డ్యామ్ దెబ్బతిని వరద రావడంతో దాదాపు ఏడుగురు ఆచూకీ గల్లంతైనట్లు రష్యా అధికారులు



చెబుతున్నారు. ఇప్పటికే రష్యా ఆక్రమిత ప్రాంతాల్లోని 900 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత స్థానాలకు తరలించారు. ఈ ఘటనపై రష్యా విదేశాంగశాఖ సనపందించింది. ఇది తీవ్రమైన మానవీయ, ప్రకృతి విపత్తుకు కారణమవుతుందని పేర్కొంది. ఉక్రెయిన్ దళాలు ఈ డ్యామ్‌పై భారీగా శతఘ్ని దాడి చేశాయని ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని అతిపెద్దమైన కఖోవ్కా డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, 3.2 కిలోమీటర్ల పొడవు ఉంది. దీని నిర్మాణం సోవియట్ నేత స్టాలిన్ సమయంలో మొదలై నికితా కృశ్చేవ్ సమయంలో పూర్తయింది. ఉక్రెయిన్‌కు మంచినీరు అందించే నీపర్ నదిపై దీనిని నిర్మించారు. ఈ డ్యామ్‌కు 2,155 చదరపు కిలోమీటర్ల రిజర్వాయర్ ఉంది. దీని నిర్మాణం కోసం 37,000 మందికి పునరావాసం కల్పించారు. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్‌కిలోలీటర్ల నీరు నిలువు ఉంటుంది. ఈ రిజర్వాయర్ నుంచి క్రిమియా ద్వీపకల్పానికి, జపోరోజియా అణువిద్యుత్ కేంద్రానికి నీటి సరఫరా జరుగుతుంది. ఇక రిజర్వాయర్ ఎగువ భాగంలో దాదాపు 100 మైళ్ల పరిధిలోని ప్రదేశాలకు నీరు అందిస్తోంది.

వీటిలో రష్యాలోని ప్రదేశాలు కూడా ఉన్నాయి. ఇక అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించి ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పేమీ లేదని ఐఎఇఎ సంస్థ తెలిపింది. ప్రస్తుతం ప్లాంట్ వద్ద పరిస్థితిని ఆ సంస్థ నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ డ్యామ్‌లో అత్యల్పస్థాయి నీరు చేరినా అణువిద్యుత్ కేంద్రంలోని కూలింగ్ వ్యవస్థకు అవసరమైన నీటిని సరఫరా చేసే ఏర్పాటు ఉన్నాయన్నారు. క్రిమియాకు మరోసారి నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించుకొన్న తర్వాత కఖోవ్కా డ్యాం కాలువ నుంచి నీటిసరఫరాను ఉక్రెయిన్ నిలిపివేసింది. గతేడాది రష్యా సేనలు ఉక్రెయిన్‌ను ఆక్రమించుకొన్న తర్వాత క్రిమియాకు నీటి సరఫరానుపునరుద్ధరించారు. కానీ ఇప్పుడు డ్యాం దెబ్బతినడంతో మరోసారి ఆ ప్రాంతానికి నీటి ఎద్దడి తప్పేలా లేదు.

# డబ్బు కోసం పాక్ తిప్పలు అమెరికాలో రూజ్‌వెల్ట్ హోటల్ తనఖా



**ఇస్లామాబాద్, జూన్ 7:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ ఏ చిన్న ఆదాయ మార్గాన్ని వదులుకోవడం లేదు. అందుకోసం విదేశాల్లో ఉన్న ఆస్తుల్ని తనఖా పెట్టడం, లీజులకు ఇవ్వడం వంటివి చేస్తోంది. తాజాగా అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని ప్రముఖ రూజ్‌వెల్ట్ హోటల్‌ను అక్కడి స్థానిక నగరపాలక సంస్థకు మూడేళ్లపాటు లీజుకిచ్చింది. దీని ద్వారా 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందనుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేరిట ఈ హోటల్ ప్రారంభించారు. అది 1924 నుంచి న్యూయార్క్‌లో మాన్‌హట్టన్‌లో ఒక ల్యాండ్ మార్క్‌గా మారిపోయింది. దీనిని 1979లో పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ లీజుకు తీసుకుంది. తర్వాత కాలంలో దానిని కొనుగోలు చేసింది.' ఈ లీజు ఒప్పందం వల్ల పాకిస్థాన్ ప్రభుత్వం 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో భాగంగా 1,025 గదులు న్యూయార్క్ యంత్రాంగానికి లభిస్తాయి. ఒక్కోదానికి 210 డాలర్ల అద్దె లభించనుంది' అని రైల్వే, ఏవియేషన్ మినిస్టర్ ఖవాజా మీడియాకు వెల్లడించారు. ఈ హోటల్‌ను కరోనా మహమ్మారి కారణంగా 2020లో మూసివేశారు. వలసవచ్చిన వారికోసం ఈ యేడాది దీనిని తిరిగి తెరిచారు. గత కొద్దికాలంగా పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రుణాలు పెరిగిపోయి ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అప్పులు గతేడాదితో పోలిస్తే ఈ యేడాది ఏప్రిల్‌కు 34.1 శాతం పెరిగాయి. దేశం అప్పులు మొత్తం రూ.58.6 లక్షల కోట్లకుచేరినట్లు తెలిపింది. ఇందులో దేశీయ అప్పులు రూ.36.5 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు రూ.22 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పాకిస్థాన్ రుణాలు ప్రతి నెలా 2.6 శాతం చొప్పున పెరుగుతున్నట్లు కథనం పేర్కొంది. విదేశీ మారక నిల్వలు అడుగంటాయి. అవి నెలరోజుల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని గణాంకాలను బట్టి తెలుస్తోంది. మరోపక్క ద్రవ్యోల్బణం 36.4శాతానికి పెరిగాయి.

## ఔరంగజేబు, టిప్పుసుల్తాన్‌పై వాట్సాప్‌లో పోస్టులు

# రణరంగంగా మారిన కొల్హాపూర్

**ముంబయి, జూన్7:** సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టులతో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను కీర్తిస్తూ కొందరు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. వీటిని ఖండిస్తూ హిందూ సంస్థలు, కొల్హాపూర్‌లో బంద్‌కు పిలుపునిచ్చి భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ క్రమంలోనే స్థానిక ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద నిరసనకారులు ఆందోళన చేశారు. అయితే పోలీసులు ఈ బంద్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. నిరసనవలన పోలీసులు అడ్డుకోవడంతో హిందూ సంస్థల కార్యకర్తలు రెచ్చిపోయారు. అక్కడే ఉన్న కొన్ని దుకాణాలు, వాహనాలను ధ్వంసం చేశారు. వాటికి నిప్పు పెట్టారు. దీంతో ఈ నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను పొగుడుతూ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పరిస్థితి చేయి జారిపోయింది. ఈ క్రమంలో శాంతిని నెలకొల్పేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్దనే కాకుండా కొల్హాపూర్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగినట్లు తెలుస్తోంది. కొన్ని సంస్థలు కొల్హాపూర్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా వారు శివాజీ చౌక్‌లో ఒక్క చోట చేరారు. అందులో కొంతమంది రాళ్లు విసరడం మొదలుపెట్టారు. దీంతో వారిని అడ్డుకునేందుకు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది అని కొల్హాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ మహేంద్ర పండిట్ తెలిపారు. కొల్హాపూర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు భద్రతను పెంచినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. కొల్హాపూర్‌లో నెలకొన్న పరిస్థితులపై పోలీసు ఉన్నతాధికారులతో తాను ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు సిఎం షిండే వెల్లడించారు. ఉద్రిక్తతలు చెలరేగిన వేళ మహారాష్ట్ర ప్రజలు శాంతితో మెలగాలని షిండే విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగతోందని ఉద్రిక్తలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కొల్హాపూర్ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి దేవేంద్రఫడ్నవీస్ తెలిపారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 214

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,094

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 214 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,094కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,57,379మంది కోలుకోగా 2831 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,884 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,405కి చేరగా,80,20,681మంది వరకు కోలుకున్నారు.1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,548కి చేరింది.అందులో 68,33,175మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,468కి చేరింది.అందులో 40,48,030మంది కోలుకున్నారు.40,356మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,528కి చేరింది.అందులో 35,72,418మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

# మళ్లీ కాల్పులకు తెగబడుతున్న కుకీ మిలిటెంట్లు

**ఇంఫాల్, జూన్ 7:** మణిపూర్‌లో పరిస్థితి అదుపులో ఉందని, రెండుజాతుల వైరం సద్దుమణుగుతోందని మిలిటెంట్లు ఆయుధాలు అప్పగిస్తున్నారని అమిత్‌షా ప్రకటనచేసిన మూడురోజులకే మిలిటెంట్లు మళ్లీ కాల్పులకు తెగబడుతున్నారు. ఇప్పటివరకూ ఒక బిఎస్ఎఫ్ జవాను చనిపోగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాఅయ్యారు. మణిపూర్ సమగ్రతకు ఏర్పాటుచేసిన సమన్వయకమిటీకి స్థానిక యువత ఆయుధాలు అప్పగించేందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కుకీ మిలిటెంట్లే ఈకాల్పులకు ఎక్కువ



తెగబడుతున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీపై వారు నమ్మకంగా ఉన్నట్లు లేదు. దీనికితోడు అస్సాం రైఫిల్స్, ఇతర సెక్యూరిటీ సిబ్బంది నిస్తేజంగా ఉన్నారని, అందువల్ల మైటీ యువత కూడా ఆయుధాలు చేతపట్టక తప్పదని వారు పేర్కొంటున్నారు. కుకీ ఉగ్రవాదుల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని అమిత్‌ష ఆప్రకటించిన సంగతి తెలిసిందే. దీనితో ఇపుడు మణిపూర్‌లో కొత్తతరహా నిరసనలకు మైటీతెగ ప్రజలు ముందుకువస్తున్నారు. అమాయక ప్రజలను లక్ష్యంగాచేసకుని దాడులుచేస్తున్నారని, ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఈ ఆగడాలకు తెగబడుతోందని అస్సాం రైఫిల్స్ పరోక్షంగా కుకీ ఉగ్రవాద గ్రూపులకు సహకరిస్తోందని మైటీ ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. రెండోనెంబరు జాతీయ రహదారిని ప్రారంభిచేందుకు కేంద్ర రాష్ట్రాలు కృతనిశ్చయంతో ఉన్నాయన్నారు. మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ చెప్పిన వివరాలనుచూస్తే ఇప్పటివరకూ సాయుధ పోరాటానికి తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారని ప్రకటించారు.ఇంత జరుగుతున్నా మిలిటెంట్లు తమ కాల్పులను ఆపడంలేదు, ఆయుధాలను అప్పగించడంతేదు. బుధవారం కూడా మణిపూర్‌లోని వివాదాస్పద జిల్లాల్లో మళ్లీ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసులతోపాటు పారా మిలిటరీ దళాలు, అస్సాం రైఫిల్స్ వీరికి కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నాయి.

## జలదృశ్యం నుంచి సుజల దృశ్యం వరకు

### నాడు నేడు అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** జలదృశ్యం నుంచి సుజల దృశ్యం దాకా, తెలంగాణ జలవిధానం, మన భారత దేశానికి కాదు, యావత్ ప్రపంచానికి ఆదర్శం అని పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. నాటి పరిస్థితి, నేటి పరిస్థితికి సంబంధించి దానిపై ట్వీట్ చేశారు. నాడు ఉమ్మడి పాలనలో తెలంగాణ వ్యవసాయ రంగంలో సంక్షోభం, రైతన్నల బతుకు అత్యంత దుర్భరంగా ఉండగా నేడు ఒకే ఒక్కడి సంకల్పంతో సాగునీటి రంగంలో స్వర్ణ యుగంగా మారిందన్నారు. నాడు నా తెలంగాణ కోటిరతనాల వీణ అన్నాడు దాశరథి, నేడు నా తెలంగాణాను కోటి ఎకరాల మాగాణం చేసింది కెసిఆర్. నదికే నడక నేర్పిన ధీరోదాత్తమైన నాయకత్వం, జీవం కోల్పోయిన గోదారికి ప్రాణం పోసిన చారిత్రక సందర్భం, విశ్వవేదిక మెరిసిన మానవ నిర్మిత అద్భుతం, చుక్క నీటి కోసం అల్లాడిన నేలకు ప్రతినిత్యం జలాభిషేకం, ఒక్క కాళేశ్వరం దగా పడ్డ ప్రతి రైతు బిడ్డకు వచ్చే వందేళ్ల వరకు తిరుగులేని అభయం అన్నారు. ప్రతిపక్షాలు కుట్రలెన్ని పనిన్నా, కేంద్రం నీటి వాటాలు తేల్చకున్నా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలోనూ మెరుపు వేగం అతి త్వరలో ఆ ర్పాజెక్టు కూడా సాకారం చేస్తామన్నారు. చిన్న నీటి పారుదల రంగానికి పెద్ద పీట వేసిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ. ఈ జల విజయంలో సిఎం కెసిఆర్ సారధ్యంలో కాలంతో పోటీపడి కదం తొక్కిన. జైకిసాన్ నినాదాన్ని నిజం చేసిన ఇంజనీర్లకు, శ్రామికులకు నీటి పారుదల శాఖ ఉద్యోగులకు పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## 15 నుంచి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

### రేపటి నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం: టిఎస్‌పిఎస్‌సీ

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలను ఈ నెల 15 నుంచి నిర్వహిం చనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. పరీక్షలను ఈ నెల 24 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో అబ్జెక్టివ్‌టైప్‌లో పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సర్వే మరియు లాంగ్వేజ్ పరీక్షలను మాత్రమే వ్యాసరూపకంగా నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. పరీక్షలను పాత 9 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. హైదరాబాద్‌ను రంగారెడ్డి జిల్లాలో కలిపి హెచ్‌ఎండీఏ పరిధిలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను రేపటి(గురువారం) సాయంత్రం 5 గంటల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. హాల్ టికెట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని.. డూప్లికేట్ హాల్ టికెట్లను జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది. హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా కమిషన్ హెల్ప్ డెస్క్ నంబర్ 040-22445566కు ఫోన్ చేయాలని సూచించారు.

## ధరణిని రద్దు చేయండి: కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన ధరణి వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ సభలో ధరణికి సంబంధించి బలమైన స్టేట్‌మెంట్ ఇచ్చిన సిఎం కెసిఆర్ రాష్ట్రంలో ధరణి



కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకుని మాట్లాడాల న్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ప్రవేశపెట్టగా 1981లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని రాజీ కృష్ణారెడ్డికి సంబంధించి 500 ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుతం ఆ భూమి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్నందున ధరణి పోర్టల్ ఆసరాగా చేసుకుని రాజకృష్ణారెడ్డి కోడళ్ల పేర్ల మీదకు తిరిగి భూములను మార్చుకున్నారన్నారు. అంతేకాకుండా నిరుపేదలకు పంచిన భూములను అక్రమంగా లాక్కునే క్రమంలో రెవెన్యూ అధికారులు సైతం వార్ల పేర్ల మీదకు మార్చుకుంటున్నట్లు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని అనంతరం ధరణి గురించి మాట్లాడాలన్నారు. ధరణి వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని, అందుకు ధరణిని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదన్నారు. రాష్ట్రంలో ధనవంతులకు లబ్ది చేసేం దుకు ధరణి రాష్ట్రంలో అమలవుతుందన్నారు. పేద వాడికి న్యాయం చేయడంలో కెసిఆర్ సర్కార్ విఫలమైందన్నారు. రాష్ట్రంలో భర్త చేనిపోయిన భార్యలకు రావాల్సిన హక్కులను రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్ కాలరాస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరీలో అర్హులైన లబ్దిదారులకు మొండి చేయి చూపించి తమ పార్టీ కార్యకర్తలను, డబ్బున్న ధనవంతులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ధరణిలో కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ప్రజల్లోకి వచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్‌లో ఏర్పాటు చేయాలన్నారు.

## కెసిఆర్ అండ్‌కో కన్నా ఈ దేశంలో దళారి ఎవరు?

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** దళారి దొంగలు, కొత్త వేషగాళ్లు, దోపిడి దారులు అంటూ దొర మాట్లాడుతుంటే దొంగలే భుజాలు తడుముకున్నట్లు ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కెసిఆర్ అండ్ కో కన్నా ఈ దేశంలో దళారి ఎవరు అన్నారు. సర్వం దోచుకున్న దోపిడిదారులు ఎవరు అన్నారు. మూడు కోట్ల మంది తెలంగాణ బిడ్డల ఉద్యమ ఆకాంక్షను నమ్మి చేతుల్లో పెడితే నట్టేట ముంచిన దోపిడి దొంగలు మీరే కదా అన్నారు. నీళ్ల అని చెప్పి ఫాం హౌజ్‌కి నిధులు చెప్పి మీ ఖజానాకు, ఉద్యోగాలు అని మీ కుటుంబానికి ఉద్యోగాలు, బంగారు తునక రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. పార్టీ కార్యాలయాలకు, అయినోళ్లకు 30వేల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కట్టబెట్టిన మీ పాలన దళారి పాలన అన్నారు. కాంట్రాక్టు బిల్లుల్లో 30శాతం కమిషన్, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తప్పించుకుని తిరుగుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు కనిపించి, పూటకోమాట చెప్తున్నారన్నారు. రైతు రాజ్యం ఉందని, దొరల రాజ్యం నడుపుతున్నారన్నారు. వెలుగు జిలుగులు వచ్చాయని, అంధకారంలోకి నెట్టిన మీ దళారి పాలనను బొందపెట్టే గడియలు దగ్గర పడ్డాయన్నారు.

## కెసిఆర్ ఎంపిగా పోరాడితే తెలంగాణ రాలేదు

### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చింది

### టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ కోసం కెసిఆర్ ఎంపిగా పోరాడితే రాలేదని, కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణాను ఇచ్చిందని టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ సిఎంగా పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుకు ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో డబ్బును వృధా చేశారని, ఒక్క ఎకరాకి కూడా అదనంగా నీరు రాలేదన్నారు. ఎక్కడా నీళ్ల కనబడినా అవి కాళేశ్వరం నీళ్ల అని చెప్తున్నారన్నారు. ధరణి పోర్టల్ 60శాతం బాగాలేదన్నారు. ధనికులకు, పెత్తం దారులకు మాత్రమే ధరణిబాగుందన్నారు. ధరణి పోర్టల్ ఏర్పాటు వెనుక కెసిఆర్‌కు రహస్య ఏజెండా ఉందన్నారు. ధరణిపై ప్రజాదర్బాత్ పెట్టి అడిగితే ప్రజలే చెప్తారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కెసిఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు సకాలం లో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. బస్తీ దవాఖానాల్లో డాక్టర్లు లేరు. బస్తీ దవా ఖానాల్లో డాక్టర్లు లేరు. విద్యా, వైద్యంలో కెసిఆర్ సర్కార్ విఫలం అయింది దన్నారు. కెసిఆర్ దొర పోకడలపై బిఆర్ఎస్ నాయకులు తిరుగుబాటు చేయాలని, ఇంకా ఎన్ని రోజులు కెసిఆర్‌కు ఊడిగం చేస్తారన్నారు.

# రైతు పక్షపాతి ప్రధాని మోడీ

### పంటలకు కనీస మద్దతు ధర పెంపుపై హర్షం వ్యక్తం చేసిన బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరోసారి రుజువు అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే పంటలకు రెట్టింపు ధర అందించడమే బిజెపి లక్ష్యం అన్నారు. ఆ దిశగా ఈ రోజు కేంద్ర కేబినెట్ అన్ని పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. వరి క్వింటాలుకు రూ.143 ఊపాయలుపెంచడం వల్ల తెలంగాణలోని రైతాంగానికి ఎంతగానో మేలు జరుగుతుందన్నారు.యుపిఏ హయాంలో సాధారణ రకం వడ్ల ధర క్వింటాలుకు రూ. 1360 ఉంటే దాజాగా రూ.2183లకు చేరుకుందన్నారు. అంటే గతంలో పోలిస్తే కనీస మద్దతు ధర రూ.823లకు పెరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పత్తి పంటకు రూ.540 నుంచి రూ.640 వరకు, పల్లీలకు రూ.527, పెసర్లు రూ.803,నువ్వులకు రూ.805,కందులకు రూ.400లు, మినుములు రూ.350లుధర పెంచడం సంతోషం అన్నారు. పెసర్ల కనీసమద్దత ధరను 10.4శాతం పెంచి కనీస మద్దతు ధర రూ.8558గా నిర్ణయించడం హర్షణీయం అన్నారు. **మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తున్నాం: డికె అరుణ:** ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. కనీస మద్దతు ధర పెంచిన ప్రధాని మరోసారి రైతు పక్షపాతి నిరూపించుకున్నారన్నారు. రాష్ట్ర రైతాంగం తరుపున ప్రధానికి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## డబుల్ ఇంజిన్ సర్కారుతో తెలంగాణకు మరింత న్యాయం

### నిజాం షుగర్ ఎందుకు తెరిపించలేదు

### అప్పులు ఐదున్నర కోట్లకు చేరాయి

### మోడి పారదర్శకమైన విధానాల వల్లనే దేశం ముందుకు పోతోంది: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే తెలంగాణకు మరింత న్యాయం జరుగుతుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ కంటే బిజెపి తెలంగాణలో పోటీ అంటే అంటున్నాయన్నారు. అంటే ఆ రెండు పార్టీలు ఒక్కటే అన్నారు. బిజెపిని నాశనం చేస్తానన్న రాహుల్‌కు బిఆర్ఎస్ మద్దతు పలుకుతుందన్నారు. అవినీతి, కుటుంబ పార్టీలు మోడిని ఏమి చేయలేరని, మరోసారి మోడి సర్కార్ వచ్చేందన్నారు. బిసిలకు ఫెడరేషన్‌లకు డబ్బులేదు, కార్పోరేషన్‌కు నిధులు లేవు ఇప్పుడు లక్ష రూపాయలతో మరోసారి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. 30శాతం కమిషన్ దళిత బందు అని కెసిఆర్ ఒప్పుకున్నాడన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని పోతున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు చారిత్రాత్మక నిర్ణయాలు ప్రజలకు వెల్లడిస్తున్నామన్నారు. ప్రపంచంలో భారత్ 5వ పెద్ద ఆర్థిక దేశంగా ఎదిగిందన్నారు. ఎన్నో అడ్డంకులు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, కరోనా వచ్చిన మోడి నాయకత్వంలో 10వ స్థానం నుంచి 5వ స్థానంలో ఎగబాకామన్నారు. మౌలిక వసతుల మోద మోడి సర్కార్ డబ్బులు వెచ్చించి ముందు చూపుతో వ్యవహారం చేసిందన్నారు. జిఎస్‌టి మీద అపహాస్యం చేశారు, కానీ మోడి విజయం సాధించారన్నారు. పారదర్శకమైన విధానాల వల్లనే ఇదంతా సాధ్యమైందన్నారు. రాష్ట్రాలకు కూడా ఆదాయ మార్గాలు పెరిగాయన్నారు. నెలకు లక్షన్నర కోట్ల ఆదాయం వస్తుందన్నారు. స్టార్టప్‌లు పెరిగాయని, ఎఫ్‌డిఐలు పోటీపడి వస్తున్నాయన్నారు. లేబర్ చట్టాలు సరళీకృతం చేయడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. 2014 ముందు 75 విమానాశ్రయాలు ఉంటే ప్రస్తుతం 150 విమానాశ్రయాలు ఉన్నాయన్నారు. చైనా కూడామాంద్యంతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ద్రవ్యోల్బణం తగ్గినట్లు పెరిగిందన్నారు. యాపిల్ ఫోన్ తయారీ కేంద్రంలో 19వేలల్లో లక్షల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. మేకిన్ ఇండియా వల్ల ప్రత్యామ్నాయ దేశంగా మారిందన్నారు. మొబైల్ ఎగుమతుల్లో రెండో దేశంగా మారిందన్నారు. ఎఫ్‌డిఐల ఆకర్షణ కోసం విదేశీ మంత్రిత్వశాఖకూడా ప్రయత్నంచేస్తుందన్నారు. స్టార్టప్ పెట్టుబడులు పెరిగాయని, 90వేలస్టార్టప్‌లు వచ్చాయన్నారు. 100యూనికార్న్ సంస్థలు వచ్చాయన్నారు. తెలంగాణ వస్తే ఆత్మగౌరవం, కొలువులు, నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయన్నారు. దళితులను మొదట మోసం చేశారని, దళిత ముఖ్య మంత్రి పచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. 1.27లక్షల ఉద్యోగాలు ఇచ్చామని పచ్చి అబద్ధం చెప్తున్నారని, పీఆర్సీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వందల ఎకరాల భూమిని అప్పనంగా కట్టబెడుతున్నారన్నారు. తెలంగాణ అప్పులు ఐదున్నర కోట్లకు పెరిగాయి, 35శాతం అప్పులు పెరిగాయన్నారు. విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారన్నారు. తెలంగాణ వస్తే నిజాం షుగర్ తెరిపిస్తామన్నారు. ఎందుకు తెరిపించలేదన్నారు. మోడి సర్కారు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని తెరిపించారన్నారు. సింగరేణిలో ఉద్యోగాలు ఎందుకు తగ్గించారు. తాడిచర్లలో సింగరేణి బొగ్గుబ్లాక్ ఎందుకు ప్రైవేటు ఇచ్చారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. వచ్చే బిజెపి ప్రభుత్వం అన్నారు.

## గుర్తింపులేని జూనియర్ కాలేజీలను రద్దు చేయాలి

### ఇంటర్ బోర్డు ముందు ఎబివిపి ధర్నా

### అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలను రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు బుధవారం ఇంటర్ బోర్డు ముందు ధర్నాకు ప్రయత్నించారు. ధర్నాకు అనుమతి లేదని పేర్కొంటూ పోలీసులు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ధర్నా కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ, నాయకులు శ్రీకాంత్, పృథ్వీ, శ్రీనాథ్, జీవన్, మహేష్, రాజు, కళ్యాణి, మనీషా, శ్యామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులు, విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఝాన్సీ విమర్శించారు. పేద విద్యార్థులకు అన్యాయం చేస్తూ.. కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లేకుండా నడిపిస్తున్న ఇంటర్ కాలేజీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీల





యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ వేసి దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఝాన్సీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరి విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## బిసి బంధు పెట్టకపోతే వారి ఆగ్రహాన్ని చవిచూడాలి

### మంచిర్యాల సభలో సిఎం ప్రకటించకపోతే ప్రత్యేక కార్యాచరణ

### బిసి కుల సంఘాల విస్తృత స్థాయి సమావేశం హెచ్చరిక



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలగౌని బాలరాజ్‌గౌడ్, కుందారం గణేష్‌చారి తదితరులు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీబంధు పెట్టకపోతే బిసి వర్గాల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. బుధవారం నగరంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానాలు-బీసీ కులాలు ఆర్థిక సహాయం చేయూతనిస్తుందా' అంశంపై బీసీ కుల సంఘాల విస్తృత స్థాయి సమావేశం బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 90 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, 22 బీసీ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్‌మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం హడావిడిగా లక్ష ఆర్థిక సహాయం అంటూ జీవో విడుదల చేయడం పట్ల కుల సంఘాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఇతరవర్గాలకు రూ.10లక్షలు ఇచ్చి బీసీలకు మాత్రం బిక్షం వేసినట్లు లక్ష ప్రకటించి అందులో కూడా కొన్ని కులాలకే ప్రకటించి మిగతా 90కులాలను అందులో చేర్చకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో బీసీ కులాలను బిచ్చగాళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు, బీసీ కార్పొరేషన్‌కు రూ.1000కోట్లు, ప్రతి కుల ఫెడరేషన్‌కు రూ.100కోట్లు, సంచార జాతుల ఫెడరేషన్‌కు రూ.100కోట్లు కేటాయిస్తామని చెప్పి నేటికి వాటి అతీగతీ లేకపోగా అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పటికే బీసీ రుణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 9లక్షల20 వేలమంది దరఖాస్తులు చేసుకుంటే ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదని అన్నారు. బీసీ కులాలంతా సంఘటితంగా ఏర్పడి ఐక్యంగా ముందుకు సాగి త్వరలోనే మంచిర్యాల సభలో సిఎం కెసిఆర్ 'బీసీ బంధు' ప్రకటించకపోతే అదే సభ తర్వాత బీసీ సంఘాల ఉద్యమం తీవ్రంగా రూపొందించడానికి మరోసారి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వంపై, బిఆర్ఎస్ పార్టీపై బీసీల రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యఓఉడు బైరి రవికృష్ణ, కులకచర్ల శ్రీనివాస్, బాలగౌని బాలరాజ్‌గౌడ్, పిట్ల నగేష్ మూదిరాజ్, కనకల శ్యామ్ కుర్మ, తాటికొండ విక్రమ్‌గౌడ్, రఘురామ్ నేత, కవుల జగన్నాథం, రంగాచారి, కర్నే రాజు, బూర మల్సూరగౌడ్, తన్నీరు రాంప్రభు, సంపత్, కుమార్ మేరు, రాము మేరు, మొగ్గ అనీల్‌కుమార్ రజక, సిద్దాంతం శ్యామల, వరలక్ష్మి, గణం నరసింహా, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### 9న కెసిఆర్‌చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

### జిల్లా కలెక్టర్లు, సంక్షేమాధికారులతో విడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు గంగుల, హరీష్ రావు





**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న నిర్వహించనున్న సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కులవృత్తుల్లో ఉన్న వారికి ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బ్యాంకు లింకేజీ లేకుండా రూ. లక్ష గ్రాంటును అందించే కార్యక్రమానికి సంబంధించి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుతో కలిసి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహిం చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు. 9వ తేదిన మంచిర్యాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయనున్నారు. పథకం దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రులు సూచించారు. ఇది నిరం తరం జరిగే కార్యక్రమం అని.. ప్రతినెలా 15వ తేదిన లబ్ధిదారులకు సంబంధిత ఎమ్మెల్యేలచే చెక్కులు పంపిణీ చేస్తామని మంత్రి గంగుల తెలిపారు. దరఖా స్తులను పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్‌లోమాత్రమే స్వీకరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పథకం గ్రౌడింగ్‌లో ఆయా కులవృత్తులకు దోహదపడే పనిముట్లు, పరికరాలు కొనుగోలు చేసుకోవడానికి లబ్ధిదారులకు సహకరించడంతోపాటు వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. రెండేళ్ల వరకు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా అబ్ధి దారులు ఆర్థికంగా ఉన్నతస్థితిని సాధించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ మహి స్తుందన్నారు.



## యూత్ డిక్లరేషన్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం

### యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లనున్నట్లు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలో ఒక హోటల్‌లో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. జాతీయ జెండాను ఎగురవేసి సమావేశాలను ప్రారంభించారు.ఈ సమావేశానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అధ్యక్షతవహించారు. ఈ సమావేశాలు మూడు రోజులు పాటు జరగనున్నాయి. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో యువత పాత్ర అనే అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. యువజన కమిషన్ ఏర్పాటు చేసిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రూ.10లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేలా వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుం దన్నారు. అదేవిధంగా గజ్వేల్ నుంచి బస్సు యాత్రను ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్, ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెం ట్ మహేష్‌కుమార్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ కృష్ణలు పాల్గొన్నారు.

## వాళ్లవి నినాదాలు - మావి ఆచరణలు

### బిజెపిపై కవిత ఘాటు విమర్శలు



**నిజామాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** బిజెపి నేతలు కేవలం మాటలకే పరిమిత మని, డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్లు ఒర్రుడే గాని కిసాన్, జవాన్‌కు చేసిందేమీ లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నిజామాబాద్‌లో బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కుటుం బం చాలా పెదద్దని, కేసీఆర్ మనస్సు ఇంకా పెద్దదని అన్నారు. పార్టీ నిర్వహి స్తున్న ఆత్మీ సమ్మేళనాలు ఇతర పార్టీల బహిరంగ సభల కంటే పెద్దగా జరుగుతు న్నాయని ఆమె అన్నారు. గులాబీ కండువా కప్పుకున్నామంటే ప్రజలకు గులా ముల్లా పనిచేయాలని, సిఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలను సామా న్యులకు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కొన్నిరాజకీయ పార్టీల్లో నినాదాలే కాని ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె అన్నారు. నిజమైన దేశ భక్తులు ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆరేనని ఆమె చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని 65 లక్షల మంది రైతులకు 65 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆమె వివరించారు. రైతులు బాగుంటేనే మనం బాగుంటామనే లక్ష్యంతో కేసీఆర్ పనిచేస్తున్నారని, కాబట్టి ఆయన మనకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. కేవలం నినాదాలకే పరిమితమైన పార్టీలను వదిలిపెట్టి అందరూ బిఆర్ఎస్‌లోకి వస్తున్నారని, బిఆర్ఎస్ అంటే ఒక మహా సముద్రమని ఆమె అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ గుప్తా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఆమె కితాబు ఇచ్చారు. ఆయన చేస్తున్న పనులు చూసి ఇతర పార్టీల నేతలు బిఆర్ఎస్‌లో చేరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ఇతర పార్టీల వారు సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తున్నారని, వారు ఒక అబద్ధం చెబితే మనం వంద నిజాలు చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికులు ఏకమై కెసిఆర్‌ను గద్దెదించాలి

### మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఆర్‌టిసి కార్మికులు ఏకమైన బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో ఆర్‌టిసి కార్మికుల పోరాటం మరువలేనిదన్నారు. తెలంగాణ ఏర్పాటు అయితే ఆర్‌టిసిసి ప్రభుత్వంలో విలీనం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జీతాలు ఇస్తామన్నారు. ఆంధ్రాలో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసుకున్నారు. కానీ ఇక్కడ విలీనం ఎందుకు చేయలేదన్నారు. కార్మికులు సమ్మె చేసినప్పుడు కెసిఆర్ స్వయంగా ప్రగతి భవన్‌కు పిలిచి మాట్లాడి అనేక హామీలు ఇచ్చారు. ప్రతి యేటా వెయ్యి కోట్లు ఇచ్చి ఆదుకుంటుమన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఒక్క హామి నెరవేరలేదన్నారు. ఉద్యోగులు రిటైర్డ్ అయిన కూడా ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టిఆర్ఎస్ కార్మికులను ఆదుకుంటామన్నారు.

## నిమ్స్ నూతన డైరెక్టర్‌గా డాక్టర్ బీరప్ప




**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** నగరంలోని నిమ్స్ ఆస్పత్రి నూతన డైరెక్టర్‌గా డాక్టర్ ఎన్.బీరప్ప నియమితులయ్యారు. ఈ మేరకు డాక్టర్ బీరప్పను డైరెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన నిమ్స్ అదనపు డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. అలాగే హాస్పిటల్‌లో ఆయన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## చెరువులో ప్రత్యక్షమైన రసాయన బస్తాలు

### ఆందోళనలో రెండు గ్రామాల ప్రజలు

**చిన్నశంకరంపేట,జూన్ 7, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం రుద్రారం,చందంపేట రెండు గ్రామాలను కలుపుకొని ఉన్న పెద్ద చెరువులో రసాయన బస్తాలు కనిపించడంతో రెండు గ్రామాల ప్రజలు ఉలిక్కి పడ్డారు. బుధవారం సాయంత్రం రైతులు పొలం వద్దకు వెళ్లి వస్తుండగా చెరువులో గుర్తు



రుద్రారం-చందంపేట శివారులోని పెద్ద చెరువులో వేసిన రసాయన బస్తాలు

తెలియని బస్తాలు వారికి కనిపించాయి. దగ్గరికి వెళ్లి చూడగా దుర్వాసన రావడంతో రెండు గ్రామాల సర్పంచులు లక్ష్మణ్, శ్రీలతలకు సమాచారం అందించారు. వారు బస్తాల వద్దకు వెళ్లి పరిశీలించగా బస్తాలో ఇనుప వస్తువులు, రసాయనంతో కూడిన పౌడర్ అందులో ఉన్నాయి. గ్రామాల చుట్టూ ఉన్న పరిశ్రమ వారే ఉద్దేశపూర్వకంగా చెరువులో పడవేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. చెరువులో నీరు నిండుగా ఉంటే రసాయనం నీటిలో కలిసిపోయి పెను ప్రమాదం సంభవించేదని వారు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. గ్రామాలు ఉన్న చెరువుల వద్ద రసాయన బస్తాలను వేస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే గ్రామాల చుట్టూ ఉన్న పరిశ్రమల వద్ద ఆందోళన చెపడుతామని ఇరు గ్రామాల సర్పంచులు హెచ్చరించారు.

## ఇక నుంచి ప్రతి శనివారం రీ థింక్ డే

### పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరక్టర్ సత్యనారాయణ

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** పాత వస్తువులను పునరుపయోగించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పురపాలకశాఖ కమిషనర్ అండ్ డైరక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు.అందులో భాగంగానే ప్రతి శనివారం రీ థింక్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజున ప్రజలకు ఆర్ఆర్ఆర్ అంటే రెడ్యూస్, రీయూస్, రీ సైకిల్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలలో రీ థింక్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా పట్టణాల్లోని ప్రజలు తాము వినియోగించని వస్తువులను ఆయా సెంటర్లకు డోనేట్ చేయాలని కోరారు.



## వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో లక్ష జనహారతి కార్యక్రమానికి చోటు

**సూర్యాపేట టౌన్, జూన్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా బుధవారం సాగు నీటి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కాళేశ్వరం జలాలకు లక్ష జనహారతి కార్యక్రమం వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకుంది. మంగళవారం సాయంత్రం నుండి బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఏడు మండలాల్లో నిర్వాహకులు నరేందర్‌గౌడ్, గంగాధర్‌లు పర్యటించారు. లక్ష మంది జనంతో కాళేశ్వరం జలానికి లక్ష జన హారతి అనుకున్నప్పటికీ కార్యక్రమంలో 1,16,142 మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు నిర్ధారించారు. అందులో 65,042 మంది మహిళలు ఉండగా 51,100 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. మండలాల వారీగా సూర్యాపేట మండలం నుండి 8625 మంది పురుషులు, 11256 మంది స్త్రీలు, చివ్వెంల మండల నుండి 9785 మంది పురుషులు, 10,454 మంది మహిళలు, పెన్‌పహాడ్ మండలం నుండి 8125 మంది పురుషులు, 11,935 మంది మహిళలు, ఆత్మకూరు(ఎస్) మండలం నుండి 9521 మంది పురుషులు, 10156 మంది స్త్రీలు, జాజిరెడ్డిగూడెం మండలం నుండి 8152 మంది పురుషులు, 9985 మంది స్త్రీలు పాల్గొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం నిర్వాహకులు నరేందర్‌గౌడ్, గంగాధర్‌లు వేదిక మీద మంత్రి జగదీష్‌రెడ్డిని ఘనంగా సన్మానించి మెడల్‌తో పాటు మెమొంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌తో పాటు కార్యక్రమాన్ని ఆసాంతం పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లను నిర్వాహకులు సత్కరించారు.

## తెలంగాణ టిడిపి బీసీ సెల్ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ -బీసీ సెల్ రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆ విభాగం అధ్యక్షుడు శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు.ఈ మేరకు 42 మందితో కూడిన రాష్ట్ర కమిటి కార్యవర్గం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా వెలుగు వెంకటేశ్వర్లు, కదారు ప్రవీణ్‌కుమార్, నూక హనుమంతరావు,కోట సోమలింగం, కొమిరె లక్ష్మయ్య,ఏ.మానస, నాగవల్లి సురేష్, బి.మురహరి గౌడ్, ఒరుగుంటి బార్గవ్ రామ్,రాచర్ల భాస్కర్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా ప్రగడాల లింగయ్య,దూడల సాంబమూర్తి నియమితులయ్యారు.

## నూతన సచివాలయం మీడియా సెంటర్‌లో దొంగతనం సత్యదూరం

### చీఫ్ సెక్యూరిటీ అధికారి వెంకట్రాముడు ఓ ప్రకటనలో వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** నూతన సచివాలయం పక్కన మీడియా సెంటర్‌లో దొంగతనం జరిగిందన్న కొన్ని పత్రికలు,సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి వెంకట్రాముడు స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే మీడియా సెంటర్‌లో పనులు పూర్తయి, పూర్తి స్థాయిలో జర్నలిస్టులు వినియోగించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేగాక నూతన సచివాలయ ప్రాంగణంలోకానీ దాని చుట్టుపక్కల తగినంత పోలీసు సిబ్బంది ద్వారా పటిష్టమైన నిఘా,భద్రత నిరంతరం కొనసాగేటట్టు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గట్టి నిఘా నేపథ్యంలో సచివాలయ పరిసరాలలో ఎలాంటి దొంగతనం జరిగేందుకు ఆస్కారం లేదని వెంకట్రాముడు స్పష్టం చేశారు. నూతన సచివాలయం పక్కన మీడియా సెంటర్‌లో దొంగతనం వార్తలు పూర్తిగా సత్యదూరమని పేర్కొన్నారు.

## ధాన్యం సొమ్ము చెల్లించాలి: తెలంగాణ రైతు ఐక్య వేదిక

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు చేసిన సొమ్మును సంబంధిత రైతులకు తక్షణం చెల్లించాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐక్య వేదిక అధ్యక్షుడు నర్సారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సింగిల్ విండో, ఐకేపీ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది అమలు కావడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసి 30 రోజులు కావస్తున్నా ఇంత వరకు డబ్బు చెల్లించ లేదని విమర్శించారు. పెట్టుబడి సహాయం అని చెప్పి రైతు బంధు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. దీంతో వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా పెట్టుబడి లేక రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద రుణాలు చేస్తున్నారని తెలిపారు.

## రూ.24,500కు చేరిన మిర్చి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిర్చి ధరలు దూసుకుపోతున్నాయి. క్వింటాలు మిర్చి 24,500 రూపాయలకు చేరింది. ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో క్వింటాలు ఏసీ మిర్చి ధర 24,500 రూపాయల ధర పలికింది. మిర్చి క్వాలిటీ ఆధారంగా వేసుకుని వ్యాపారులు నుండి 23,500 రూపాయల వరకు ధరకు కొనుగోలు చేశారు. ఇక నాన్ ఏసీ మిర్చి ధర 17 వేల రూపాయల నుండి 18వేల రూపాయల వరకు క్వాలిటీ ఆధారంగా వ్యాపారులు చెల్లించారు.మార్కెట్‌కు 4వేల బస్తాలు రావడం విశేషం. ఇదేవిధంగా రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో మిర్చిధరలుమంచిధర పలకడంతో రైతులుహర్షాతిరేకం చేస్తున్నారు.

## మెడికో ప్రీతి ఆత్మహత్యకు కారణం అదే

### చార్జిషీట్‌లో కీలక విషయాలు వెల్లడి

**వరంగల్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వరంగల్ కేఎంసీ మెడికో ప్రీతి కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ప్రీతి మృతి కేసులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రీతి ఆత్మహత్యకు సీనియర్ విద్యార్థి ఎంఏ సైఫ్ వేధింపులే కారణమని గుర్తించారు.70మందిసాక్షులను విచారించినట్టు చార్జిషీట్‌లో పోలీసులుపేర్కొన్నారు. ఇందులో భాగంగా 970 పేజీల చార్జిషీట్‌ను కోర్టులో పోలీసులు దాఖలు చేశారు.

## అమరుల స్మారక నిర్మాణానికి 9 యేళ్లు పట్టిందా?: తిరునగరి జ్యోత్స్న

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి హైదరాబాద్,జూన్7:** తొమ్మిది సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ప్రస్థానంలో ఎక్కడ ఉన్నాం? అని ఆలోచించుకోవాల్సిన అవసరం ఉన్నదని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పోరాడితే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలు జరిగాయో పరిశీలించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బుధవారం ఆమె ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రంలో ఆ అమరులను విస్మరించిన సంస్కృతి బిఆర్‌ఎస్ ప్రభుత్వానిది కాదా? అని నిలదీశారు. ప్రగతి భవన్‌ను కట్టుకోగలిగిన మీకు అమరుల స్మారకాన్ని నిర్మించడానికి 9 సంవత్సరాలు పట్టిందంటే ఈ ప్రభుత్వానికి అమరులపట్ల ఏ విధమైన గౌరవం ఉందో తెలుస్తున్నదన్నారు. ప్రజలను మోసం చేస్తున్న బిఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు 9వరకు రద్దు

**విజయవాడ,జూన్7, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో పలు ట్రైన్స్ రద్దును ఈ నెల 9వ తేది వరకు కొనసాగిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు 22831 హావ్‌డా-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 12839 హావ్‌డా- చెన్నయ్ సెంట్రల్, తాంబరం-సంత్రాగచ్చి, 22503 కన్యాకుమారి- డిబ్రూగఢ్, 12864 బెంగుళూరు-హావ్‌డా,2288 బెంగుళూరు -హావ్‌డా, 22832 శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం-హావ్‌డా 18048 వాస్కోడిగామా-షాలిమార్,12503 బెంగుళూరు- అగర్తలా -హావ్‌డా, 18048 వాస్కోడిగామా- షాలిమార్,12503 బెంగుళూరు- అగర్తలా రైళ్లు రద్దయ్యాయి, ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన నేటి రైళ్లు రద్దు అయ్యాయి.

## వివేకా హత్య కేసులో మరో కీలక పరిణామం

# నిన్ హైడ్రిన్ పరీక్ష నిర్వహణకు సిబిఐ కోర్టు అనుమతి

హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త: మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్య జరిగిన స్థలంలో వివేకానంద రెడ్డి రాసినట్లుగా వున్న లేఖకు నిన్ హైడ్రిన్ పరీక్ష (లేఖలోని దస్తూరి వివేకానంద రెడ్డిదేనా అని నిర్ధారించే పరీక్ష) నిర్వహించేందుకు నాంపల్లి సిబిఐ కోర్టు బుధవారం అనుమ తించింది. వివేకానంద రెడ్డి హత్య జరిగిన స్థలంలో లభించిన లేఖకు నిన్ హైడ్రిన్ పరీక్ష నిర్వహించాలని సిబిఐ అధికారులు నెల రోజుల క్రితం కోరడం తెలిసిందే. దీ నిపై సిబిఐ తరపు న్యాయవాదులు, నిందితుల తరపు వాదనలను సిబిఐ కోర్టు విన్న తరువాత ఈ లేఖకు నిన్ హైడ్రిన్ పరీక్షకు అనుమతించింది. కాగా ఈ లేఖను 2021 ఫిబ్రవరి 11వ తేదీన హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో గల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (సిఎఫ్ఎస్ఎల్)కు సిబిఐ పంపింది. కాగా ఈ లేఖ వివేకానంద రెడ్డి రాసినదేనని సిఎఫ్ఎస్ఎల్ తేల్చినా దీనిని ఆయన ఒత్తిడితో రాసినట్లుగా వెల్లడించింది. అయితే ఈ లేఖపై వున్న వేలిముద్రలు ఎవరి వన్నది గుర్తించాలని సిబిఐ సి ఎఫ్ఎస్ఎల్‌ను కోరింది. అయితే వేలి ముద్రలను గుర్తించేందు కు నిన్ హైడ్రిన్ పరీక్ష నిర్వహించాలని సిఎఫ్ఎస్ఎల్ అధికారులు తెలిపారు. నిన్ హైడ్రిన్ పరీక్ష నిర్వహించడం ద్వారా లేఖలో వున్న చేతి రాత, ఇంకు దెబ్బతినే అవకాశం వుందని కూడా సిఎఫ్ఎస్ఎల్ అధికారులు తెలిపారు. దీం తో ఈ పరీక్ష నిర్వహించేందుకు సిబిఐ అధికారులు సిబిఐ కోర్టు అనుమతి కోరుతూ లేఖ రాశారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం కలర్ జిరాక్స్‌ను రికార్డులో వుంచి ఒరిజినల్ కాపీని సిఎఫ్ఎస్ఎల్‌కు పంపాలని కోర్టును సిబిఐ అధికారులు కోరారు. అయితే దీనిపై సిబిఐ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ కేసులో నిందితులుగా వున్న వారు అభ్యంతరం తెలిపారు. లేఖపై వున్న వేలిముద్రలను అనుమానితుల వేలి ముద్రలతో పోల్చి చూడాలని సిబిఐ అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా నిందితుల అభ్యంతరాలను కోర్టు తోసిపు చ్చింది. వివేకా రాసిన లేఖకు నిన్ హైడ్రిన్ పరీక్ష నిర్వహించేందుకు అనుమతించింది.

# తొలిరోజు చెలరేగిన ఆస్ట్రేలియా

## 3వికెట్ల నష్టానికి 327 పరుగులు భారీ స్కోర్




**లండన్:** ప్రతిష్టాత్మకమైన ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో తొలిరోజు ఆస్ట్రేలియా విధ్వంసం సృష్టించింది. ఓవల్ వేదికగా టీమిండియాతో బుధవారం తలపడిన తొలిరోజు ఆటలో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యాన్ని చూపించింది. ట్రావిస్ హెడ్ 156 బంతుల్లో 22 ఫోర్లు ఒకసిక్స్‌తో 146 పరుగులుచేసి బ్యాటింగ్‌కొనసాగించాడు. భారీ శతకంతో విరుచుకుపడ్డాడు. స్టీవ్‌స్మిత్ 227 బంతుల్లో 95 బ్యాటింగ్, 14ఫోర్లుతో చెలరేగాడు. ఇద్దరూ ధాటిగా ఆడటంతో తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లలో 3 వికెట్లకు 327 పరుగులుచేసింది. డేవిడ్ వార్నర్ 43 పరుగులతోరాణించాడు. లబుషేన్ 26 పరుగులతో పర్వాలేదనిపించాడు. భారత్ బైలర్లలో సిరాజ్, శార్దూల్‌ఠాకూర్, షమీ తలా ఒక వికెట్‌సాధించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న ఉస్మాన్‌ఖ్వాజానను సిరాజ్ ఔట్‌చేసాడు. మరో ఓపెనర్ డేవిడ్‌వార్నర్ ఆరంభంలో నెమ్మదిగా ఆడుతూ కుదురుకునేప్రయత్నంచేసాడు. ఆ తర్వాత ధాటిగా ఆడాడు. మరో ఎండ్‌లో ఉన్న లబుషేన్ అతడికి సాయంచేసాడు. అయితే లంచ్‌విరామానికిముందు కెఎస్‌భరత్‌పట్టిన అద్భుతక్యాచ్‌కు వార్నర్ పెవిలియన్‌కుచేరాడు. దాంతో 69 పరుగులవద్ద రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. లంచ్‌విరామంతర్వాత లబుషేన్‌ను షమీ క్లీన్‌బౌల్డ్‌చేసాడు. అయితే ఇక్కడినుంచి ట్రావిస్‌హెడ్, స్మిత్‌భాగస్వామ్యం మొదలయింది. క్రీజులోకి వచ్చిన హెడ్ వన్డే తరహా బ్యాటింగ్‌చేసాడు. బౌండరీలతో చెలరేగిపోయాడు. దాంతో స్కోరుబోర్డు వేగంగాముందుకు కదిలింది. మరో ఎండ్‌లో స్మిత్‌మాత్రం నెమ్మదిగా బ్యాటింగ్‌చేసాడు. వీరు మరో వికెట్‌పడకుండా టీ విరామానికి వెళ్లారు. ఇక చివరిదైన మూడో సెషన్‌లో ఇద్దరూ మరింత వేగంగా ఆడారు. అప్పటివరకూ నెమ్మదిగా ఆడిన స్టీవ్‌స్మిత్ అర్ధసెంచరీ తర్వాత వేగంపెంచాడు. ముఖ్యంగా జడేజా బౌలింగ్‌లోధాటిగా ఆడాడు.ట్రావిస్ హెడ్ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ షిప్‌లో సెంచరీచేసిన తొలిప్లేయర్‌గా రికార్డుసాధించాడు. సెంచరీ తర్వాత హెడ్ మరింత వేగంపెంచాడు. వికెట్‌కీపర్‌మీదుగా ఆడిన ఏరియల్‌షాట్స్ హైలైట్ అయ్యాయి. ఇక స్మిత్‌కూడా సెంచరీకి చేరువయ్యాడు. అంపైర్లు ఐదు ఓవర్లు ముందుగానే ఆటను నిలిపివేసారు. హెడ్, స్మిత్ అజేయమైన నాలుగో వికెట్‌కు 251పరుగులుజోడించారు. తొలిసెషన్‌లో మాత్రమే మెరుగైన ప్రదర్శనచేసిన భారత్ చివరి రెండుసెషన్లలో తేలిపోయింది.

# ధాన్యం బకాయిల కోసం రైతుల ఎదురు చూపులు

## 3 వారాలు దాటినా ఖాతాలో పడని సొమ్ములు

### వానాకాలం పెట్టుబడికై తంటాలు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావస్తున్నా రైతులకు వాటికి సంబంధించిన బకాయిలు మాత్రం చెల్లించడం లేదు. కొన్ని జిల్లాల్లో అయితే లక్ష్యాలను చేరుకోవడంతో కొనుగోలు కేంద్రాలను సైతం మూసివేశారు. మరికొన్ని జిల్లాల్లో ఈ నెల 10 వతేదీ నాటికి కొనుగోలు కేంద్రాలను మూసి వేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోలు చేసి కాంట వేసిన 48 గంటల్లో వాటి సొమ్మును చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది ఎక్కడా అమలు కావడం లేదు. ధాన్యం అమ్మి రోజులు, వారాలు, దాటి సుమారు నెల రోజులు అవుతున్నా డబ్బు కోసం రైతన్నలు ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ విధంగా మెదక్ జిల్లాలో 344.69 కోట్ల రూపాయలు, వికారాబాద్ జిల్లాలో 106.07 కోట్ల రూపాయలు, మేడ్చల్ జిల్లాలో 20 కోట్ల రూపాయలు, రంగారెడ్డి జిల్లాలో 37.67 కోట్ల రూపాయలు ఇలా దాదాపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ధాన్యం అమ్మిన బకాయిలు రైతులకు చెల్లించాల్సి ఉంది. మరోపక్క వానాకాలం సీజను నెత్తిమీదకు రావడంతో సాగుకు సమాయత్తం అవుతున్న రైతులకు యాసంగి ధాన్యం పైసలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుక్కులు దున్ని, నాట్లు వేసేందుకు అన్నదాతలు సన్నద్ధమవుతున్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలుకు పైసలు చేతికందక పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ మార్కెటింగ్ సీజన్‌లో 7,100 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. యాసంగి సీజనుకు సంబంధించి 62 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, దాదాపు 56 లక్షల టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేసింది. ప్రధానంగా నల్లగొండ, సూర్యాపేట్ తదితర జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో ఇప్పటికే దాదాపు 3,100 కొనుగోలు కేంద్రాలు మూసివేశారు. అయితే వికారాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాల్లో రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వస్తుండటంతో ఆయా జిల్లాల్లో ఈ నెల 10వ తేదీ వరకూ కొనుగోళ్లు జరిగే అవకాశాలు ఉన్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి. అయినా బకాయిల చెల్లింపు మాత్రం జరగడం లేదు. మెదక్ జిల్లాలో ఇప్పటి వరకూ 89,401 టన్నుల ధాన్యానికి సంబంధించి 26,778 మంది రైతుల ఖాతాల్లో 184.17 కోట్ల రూపాయలను మాత్రమే జమ చేసింది. ఇంకా 30,324 మందికి 344.69 కోటన రూపాయల మేర అందాల్సి ఉంది. అలాగే వికారాబాద్ జిల్లాలో మంగళవారం వరకూ 54,646 టన్నుల ధాన్యానికి 112.57 కోట్ల రూపాయలకు పైగా చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 6.49 కోట్ల రూపాయలను మాత్రమే జమ చేశారు. ఇంకా 106.07 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఇక్కడ ధాన్యం విక్రయించి మూడు వారాలు గడు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లాలో 2,624 మంది రైతుల నుండి 13,401 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందుకు 27.6 కోట్ల రూపాయలకు గాను 739 మంది రైతులకు 7.7 కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించినట్లు చెబుతున్నారు. ప్రధానంగా మిల్లర్ల ఉదాశీన వైఖరి కారణంగా ధాన్యాన్ని మిల్లుకు తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు చెబుతున్నారు. రైతుల వివరాలు, ట్రక్ షీట్‌ల ఆన్‌లైన్ నమోదు మిల్లర్ల వద్ద పెండింగ్ ఉంటున్నాయి.

# అమలు కాని వ్యవసాయ హామీలు

## రుణ మాఫీకి కేవలం రూ.1,207 కోట్లే జమ


### కేసీఆర్ ఎన్నికల హామీలపై రైతు స్వరాజ్య వేదిక ఫ్యాక్ట్ షీట్

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ప్రధానంగా వ్యవసాయ రంగంలో అమలు జరిగిన తీరు తెన్నులను పరిశీలించిన రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ ఫ్యాక్ట్ షీట్‌ను విడుదల చేసింది. వ్యవసాయ రంగానానికి ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన హామీలు ఈ తొమ్మిదేళ్లలో వాటి అమలు గూర్చి రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవీ బుధవారం విడుదల చేశారు. సకాలంలో రుణ మాఫీ జరగక పోవడంతో రుణ వ్యవస్థ అస్తవ్యస్థం అయింది. రైతులపై వడ్డీ భారం భారీగ పడింది. రెండో విడత రుణ మాఫీ కింద 5 ఏళ్లలో రైతులకు అందింది 4.4 శాతం మేర కేవలం 1,207 కోట్ల రూపాయలు మాత్రమే. ఇక బ్యాంకుల నుండి పంట రుణాలు కేవలం 25 నుండి 30 శాతం రైతులకు మాత్రమే అందుతున్నాయి. రైతులలో 35.6 శాతం ఉన్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల వారికి ఏ మాత్రం బ్యాంక్‌ల నుండి పంట రుణాలు అందలేదు. పంటల సేకరణ పెరిగింది కానీ అది కొన్ని పంటలకే పరిమితం అయింది. మార్కెటింగ్ సౌకర్యాలు, మద్దతు ధరలు లేకపోవడం, ప్రోత్సాహం కరువై పలు పంటలు కనుమరుగయ్యాయి. అదేవిధంగా పకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంటల నష్టాలకు సంబంధించి పరిహారం ఇచ్చే విషయంలో పూర్తి నిర్లక్ష్యం వహించారు. పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పులను కూడా అమలు చేసే పరిస్థితి లేకుండా పోయింది. పంటల బీమా పథకం అమలుపై పూర్తిగా చేతులెత్తేశారు. రాష్ట్రంలో ఎటువంటి పంటల బీమా పథకాన్ని అమలు చేయడం లేదు. 2020 నుండి పంటల బీమా పథకమే



బంద్ కావడంతో రైతులకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం రాని పరిస్థితి ఏర్పడింది. సేంద్రీయ వ్యవసాయ విధానం రాలేదు, ఇదే సమయంలో చిరు ధాన్యాకు ప్రోత్సాహం కూడా దక్కలేదు. పంటల వైవిధ్యం తగ్గింది. కాగా రాష్ట్రంలోని దళిత కుటుంబాకు మూడెకరా భూమి అమలులో వైఫల్యం చెంచారు. రాష్ట్రంలో 3.3 లక్షల భూమి లేని దళిత కుటుంబాలకు గాను మూడెకరాల భూమి కేవలం 6,242 కుటుంబాలకు 15,571 ఎకరాలు మాత్రమే పంపిణీ జరిగింది. తదుపరి మిగిలిన వారికి మళ్లీ భూ పంపిణీ ఊసే లేకుండా పోయింది. మరోపక్క రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల సంఖ్య తగ్గింది. కానీ రైతుల ఆత్మహత్యల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం 6వ స్థానంలో ఉంది. రైతుల ఆత్మహత్యలకు గల కారణాలను పరిష్కరించడంలో ఘోర వైఫల్యం చెందింది. అంతేకాకుండా ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలు ప్రభుత్వ సహాయం విషయంలో పలుమార్లు న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తోందని ఫ్యాక్ట్ షీట్‌లో స్పష్టం చేసింది.

# అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్



**వాషింగ్టన్, జూన్ 7:** ప్రవాసులు నివసించడానికి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్ నిలిచింది. గతంలో ఈ స్థానంలో ఉన్న హాంకాంగ్ ఇప్పుడు ద్వితీయ స్థానానికి చేరింది. మరోవైపు అద్దెలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో సింగపూర్ ఈ జాబితాలో తొలి ఐదు స్థానాల్లోకి ఎగబాకింది. అధిక ద్రవ్యోల్బణం, అద్దెలు పెరగడమే న్యూయార్క్‌లో ప్రవాసులు నివసించడం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిందని ఈసీఏ ఇంటర్నేషనల్స్ కాస్ట్ ఆఫ్ లివింగ్ ర్యాంకింగ్స్ 2023a నివేదిక తెలిపింది. జెనీవా, లండన్ ఈ జాబితాలో వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. గత యేడాది 13వ స్థానంలో ఉన్న సింగపూర్ ఈ సారి ఏకంగా తొలి ఐదు నగరాల జాబితాలోకి ఎగబాకడం విశేషం. సాధారణ:గా ఆసియా నగరాలు ఈ జాబితాలో కిందకు వెళుతూ ఉంటాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడమే దీనికి కారణం. కానీ ఈ సారి ట్రెండ్‌కు భిన్నంగా సింగపూర్‌పైకి ఎగబాకింది. ఈ జాబితాలో ఇస్తాంబుల్ ఏకంగా 95 స్థానాలు పైకి ఎగబాకి 108వ స్థానంలో నిలిచింది. అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆర్థిక విధానాల వల్ల ఇటీవల టర్కీలో ధరలు 80శాతం పెరిగాయి. ఇదే ఇస్లాంబుల్ తక్కువ సమయంలో ఖరీదైన నగరంగా మారడానికి దోహదం చేసింది. వినియోగ వస్తువులు, సేవల ధరలు, అద్దెలను ఆధారంగా చేసుకొని ఈసీఏ ఇంటర్నేషనల్ ఈ జాబితాను సిద్ధంగా చేస్తుంది. 120 దేశాల్లోని మొత్తం 207 నగరాలకు ర్యాంకులను కేటాయిస్తోంది.రష్యా నుంచి వలసలు పెరుగుతున్న నేపథ్యంలో దుబాయ్‌లో అద్దెలు దాదాపు 33 శాతం పెరిగాయి. దీంతో ఈ నగరం జాబితాలో 12వ స్థానంలో నిలిచింది. ఐరోపాకు చెందిన చాలా నగరాలు ఈ జాబితాలో పైకి ఎగబాకాయి. కానీ నార్వే, స్వీడన్ సిటీలు మాత్రం బలహీన కరెన్సీల కారణంగా కిందకు దిగజారాయి. తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా చైనా నగరాలు కూడా ప్రవాసులు నివసించడానికి ఖరీదు విషయంలో అనువుగా మారాయి.

## పోలీసులు సిఆర్‌పిసీ 41ఏ నిబంధనలు దాటవద్దు

### డింపుల హయాతి కేసులో హైకోర్టు స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే కారును ఢీ కొట్టిన కేసును కొట్టివేయాలని నడి డింపుల్ హయాతి హైకోర్టులో పిటీషన్ చేసింది. ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే అధికార ఒత్తిడితో తనపై తప్పుడు కేసు పెట్టారని డింపుల్ హయాతి వాదన. తనను అరెస్ట్ చేయకుండా స్టే ఇవ్వాలని కోరారు. కేసు విచారణ జరుగుతోందని డింపుల్ హయాతికి సిఆర్‌పిసి 41ఏ నోటీసు కూడా ఇచ్చినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న న్యాయవాదికి విక్టర్ డేవిడ్‌కు కూడా 41ఏ నోటీసు ఇవ్వాలని పోలీసులకు హైకోర్టు తెలిపింది. సిఆర్‌పిసీ 41ఏ నిబంధనల మేరకే వ్యవహరించాలని పోలీసులకు స్పష్టం చేసింది. పోలీసుల నోటీసులకు స్పందించి విచారణకు హాజరు కావాలని డింపుల్‌ను హైకోర్టు ఆదేశించింది.



## పట్టాలపైకి కోరమాండల్..!


**కోల్‌కత్తా, జూన్ 7:** రైల్వేల చరిత్రలో జరిగిన అత్యంత ఘోరప్రమాదంతర్వాత మొట్టమొదటిసారిగా కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కింది. ప్రమాదం జరిగిన మూడురోజుల్లోపే అధికారులు నిరంతరం శ్రమించి దెబ్బతిన్న ట్రాక్‌ను సరిచేసారు. కేంద్రమంత్రి అశ్వినివైష్ణవ్ అక్కడే మకాం వేసి పనులను పర్యవేక్షించారు. సుమారు వెయ్యిందికిపైగా కార్మికులు 24 గంటలపాటు శ్రమించి పట్టాలపై పడిన బోగీలను వేరుచేయడం, బోగీలకింద కూరుకుపోయిన ప్రయాణీకుల మృతదేహాలను వెలికితీసి ఆసుపత్రులకు పంపించడంతోపాటు అత్యంత కీలకమైన ట్రాక్‌ను మరమ్మతులుచేసి యధావిధిగా పునరుద్ధరించడం యుద్ధప్రాతిపదికన పూర్తిచేసారు. ఐదురోజుల తర్వాత బుధవారం మధ్యాహ్నం 3.25 గంటలకు పశ్చిమబెంగాల్‌లోని షాలిమార్‌స్టేషన్‌నుంచి బయలుదేరింది. నిర్ణీత సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది. షాలిమార్‌స్టేషన్‌లో ఈరైలు ప్లాట్‌ఫామ్‌నెంబరు రెండులో ఆగిన వెంటనే జనరల్ బోగీల్లోకి ఎక్కేందుకు లెక్కకుమించిన ప్రయాణీకులు చేరడంతో పెనుగులాట, తొక్కిసలాట జరిగింది వెంటనే రెండు జనరల్ సెకండ్‌క్లాస్ కోచ్‌లు పూర్తిగా నిండిపోయాయి. ప్రమాదం జరిగిన 51 గంటల్లోనే రెండు ప్రధాన మార్గాలను రైల్వే సిబ్బంది అందుబాటులోకి తీసుకు వచ్చారు.ప్రస్తుతం బాలేశ్వర్‌సెక్షన్‌లో రైళ్లన్నీ యధావిధిగానే కొనసాగుతున్నట్లు రైల్వేశాఖప్రకటించింది.

## పరిహారం కోసం తప్పుడు క్లెయిమ్‌లు!

**భువనేశ్వర్, జూన్7:** ఒడిశా రైలు ప్రమాద ఘటన మిగిల్చిన విషాదం యావత్ దేశాన్ని తీవ్ర దిగ్ర్భాంతికి గురిచేస్తే కొంత మంది దురాశపరులు చనిపోయిన వారి ఆత్మలు కూడా క్షోభించేలా ప్రవర్తిస్తూ మరింత గాయపరుస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం సొమ్ములు కాజేయడానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ఇంకా ఎవరూ గుర్తించని మృతదేహాల వద్దకు వచ్చి అవి తమవారివేనంటూ లేని కన్నీళ్లను ఒలకబోస్తున్నారు. ఆదివారం చోటుచేసుకున్న ఓ ఘటనతో ఒడిశా ప్రభుత్వ అధికారులు రైల్వే అధికారులను అప్రమత్తం చేశారు. ఒడిశా రైలు ప్రమాదంలో మృతిచెందిన ప్రయాణికుల మృతదేహాలను భద్రపరిచిన బాలాసోర్‌లోని తాత్కాలిక శవాగారం వద్ద అధికారులు బిజీగా ఉన్నారు. కొంతమంది బాధితులు తీసుకొచ్చిన పత్రాలను పరిశీలిస్తున్నారు. ఇంతలో 40 ఏళ్ల ఓ మహిళ అక్కడికి వచ్చింది. తన పేరు గీతాంజలి దత్తా అని, తాను కటక్ నుంచి వచ్చానని తెలిపింది. జూన్2న ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తన భర్త ప్రయాణించాడని అతది ఆచూకీ తెలియడంలేదని అధికారులకు చెప్పింది. అధికారులకు ఆమె కొన్ని ఫొటోలు చూపించి అందులో ఆమె భర్త ఉన్నారేమో చూసుకోవాలని పోలీసులు సూచించారు. ఆమె కొన్ని ఫొటోలను చూసిన తర్వాత ఓ వ్యక్తి ఫొటో చూపిస్తూ అతడే తన భర్త అని చెప్పింది. అయితే అలా చెపుతున్నప్పుడు ఆమె ముఖంలో ఎలాంటి విచారణ లేకపోవడాన్ని ఓ అధికారి గుర్తించారు. ఆమె ప్రవర్తనా తీరుపై అనుమానం వచ్చి పక్కకు తీసుకెళ్లి విచారించారు. కటక్‌లో ఆమె ఎక్కడ ఉంటారో చిరుమానా అడిగి తెలుసుకుని అక్కడి పోలీసులను అలర్ట్ చేశారు. కటక్ జిల్లాలోని బారంబాలో ఆమె భర్త బతికే ఉన్నారని అక్కడి పోలీసులు కాసేపటి తరువాత చెప్పారు. గీతాంజలిని అదుపుకలోకి తీసుకుని గట్టిగా మందలించడంతో మృతులకు కుటుంబాలకు ప్రభుత్వం అందించే పరిహారం కోసం తాను అలా చేసినట్లు అంగీకరించింది. ఆమెను మందలించి వదిలేసిన పోలీసులు ఆ తర్వాత అధికారులను అప్రమత్తం చేశారు. అయితే కథ ఇంతటితో ముగిలేదు. కటక్ వెళ్లిన తర్వాత గీతాంజలికి చేదు అనుభవం ఎదురైంది. ఆమెపై ఆమె భర్త బిజయ్ దత్తా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నేను చనిపోయినట్లు చిత్రీకరించి, ప్రజాధనాన్ని కాజేసేందుకు ప్రయత్నించిన మోసపూరిత చర్యలకు పాల్పడిన నా భార్యపై కఠిన చర్యలు తీసుకోండి అంటూ బిజయ్‌దత్తా తన ఫిర్యాదులో కోరారు. బిజయ్, గీతాంజలి గత 13 ఏళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు. ఒడిశా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల పరిహారం ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ రూ.2 లక్షల పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ సొమ్మును కాజేసేందుకు కుట్రపూరిత చర్యలకు పాల్పడే ముప్పు ఉన్నట్లు తాజా ఉదంతం బహిర్గతం చేసింది.

## కెనడాలో 700 మంది భారత విద్యార్థుల ఆందోళన

**కెనడా, జూన్ 7:** కెనడాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థుల్లో సుమారు 700 మంది భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఫేక్ అడ్మిషన్ లెటర్లతో దేశంలోకి అడుగుపెట్టారని ఆరోపిస్తూ వారందరిని ఇండియా పంపించేందుకు కెనడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈ విద్యార్థులకు నోటీసులు జారీచేశారు. చదువు పూర్తిచేసి ఉద్యోగాలు చేసుకుంటున్న వారికీ నోటీసులు అందాయి. దీంతో విద్యార్థులంతా ఆందోళనకు దిగారు. కెనడాలోని వివిధ వర్సిటీల్లో చదువుతున్న ఇండియన్ స్టూడెంట్లు, వివిధ ఉద్యోగాలుచేస్తున్న వారు రోడ్డెక్కారు. నోటీసులు అందుకున్న వారిలో ఎక్కువ



మంది పంజాబ్‌కు చెందిన వారేనని సమాచారం. మిస్సిసాగా సిటీలోని కెనడా బార్డర్ సర్వీస్ ఏజెన్సీ (సిబిఎస్ఎ) ప్రధాన కార్యాలయం ముందు భారతీయ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. లంగర్ తరహాలో రోడ్డుపైనే వంటలు చేసుకుని తింటూ, రాత్రుళ్లు కూడా అక్కడే నిద్రిస్తున్నారు. చదువులో టాపర్లుగా ఉన్న తమకు ఫేక్ అడ్మిషన్ లెటర్లతో కెనడా రావాల్సిన అవసరం ఏముందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తమలో కొంత మంది ట్రావెల్ ఏజెంట్ల చేతిలో మోసపోయామని చెప్పారు. బాధిత విద్యార్థులపైన చర్యలు తీసుకోవడమేంటని వారు నిలదీస్తున్నారు. సాయం చేయాలంటూ ఇమ్మిగ్రేషన్ వ్యవహారాల మంత్రి సియాన్ ఫ్రాజర్‌ను అభ్యర్థించగా, న్యాయం చేస్తామంటూ ఆయన హామీ ఇచ్చారని విద్యార్థులు చెబుతున్నారు. కాగా కెనడాలోని కొంతమంది రాజకీయ నాయకులు ఈ ఆందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు.



## మాసివ్ సెట్‌లో పాట చిత్రీకరణ

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రం భోళాశంకర్.. మ్యూజికల్ ప్రమోషన్స్ ఇటీవల మొదటి పాట భోళా మానియాతో ప్రారంభమయ్యాయి.. ఈ పాటకు అద్భుత స్పందన వచ్చిది. మహతి స్వరసాగర్ ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుని ఫుల్ టాపింగ్ మాస్ నంబర్‌ను స్కోర్ చేశారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు.. చిత్రీకరణ తుది దశు చేరుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్ ఇతర నటీనటులపై ఓ డ్యాన్స్ నెంబర్‌ను షూట్ చేస్తున్నారు.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.. అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## రాహుల్ విజయ్ మూవీ నుంచి తాజా లుక్



గీతా ఆర్ట్స్ అనుబంధ సంస్థ జీఎ2 పిక్చర్స్ మరో సరికొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు. తేజ మర్ని దర్శకత్వంలో బన్నీవాసు నిర్మాణంలో ప్రొడక్షన్‌నెం 8ని హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛ నంగా ప్రారంభించారు.. అల్లు అరవింద్ సమర్ప ణలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈచిత్రంలో శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్, రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్, మురళీకృష్ణ, బెనర్జీ, పవన్‌తేజ్ కొణిదెల నటిస్తున్నారు. కాగా రాహుల్ విజయ్ పుట్టినరోజుసందర్భంగా చిత్రం యూనిట్ ఒక పోస్టర్‌ను విడుల చేసింది.. రాహుల్ కు బర్త్‌డే విషెస్ చెబుతూ, విడుదలైన ఈపోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోలీసు డ్రెస్ ధరించిన లుక్‌లో కన్పిస్తున్న రాహుల్ విజయ్‌ను చూస్తుంటే పెద్ద మిస్టరీని చేదించే కథలా అన్పిస్తోంది. ఈచిత్రానికి సంబంధించి మరిన్నివివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

## ఒడిసా రైలు ప్రమాద మృతుల కుటుంబాల సహాయనిధికి 'అనంత' కలెక్షన్స్



ప్రశాంత్‌కార్తీ హీరోగా నటిస్తూ నిర్మించి చిత్రం 'అనంత' ఈచిత్రానికి సంబంధించి తెలుగు రాష్ట్టాల్లో ని థియేటర్ల నుంచి వచ్చిన ప్రతి రూపాయి (థియేటర్ ఖర్చులు పోను), ఇటీవల ఒడిస్సా రైలుప్రమాద బాధిత కుటుం బాల సహాయ నిధికి ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. గతంలో రామ్ చరణ్ ధృవ, చెక్ రాం గోపాల్‌వర్మ కొండా చిత్రాల్లో నటించిన

**-హీరో, నిర్మాత ప్రశాంత్‌కార్తీ**

ప్రశాంత్ కార్తీ తాజాగా శ్రీ నేత్ర క్రియేషన్స్ పతాకంపై అనంత చిత్రాన్నినిర్మించారు. ఆయన సరసన రిత్తిక చక్రవర్తి హీరో యిన్‌గా నటిస్తోం ది.. అనీష్ కురువిళ్ల , లయ పింప్స న్, శ్రీనివాస్ జె.గడ్డం, రమేష్ కే, అనిల్‌కుమార్, కీర్తిప్రధాన పాత్రల్లో నటించారు. మధు బాబును దర్శకుడిగా పరిచయంచేస్తున్నారు. ఘంటసాల విశ్వనాథ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్ ఆకట్టుకుంది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసి ఈనెల 9న విడుదలకానుంది.. ఈసందర్భంగా నిర్మాత, హీరో ప్రశాంత్ కార్తీ మీడియాతో మాట్లాడారు.. దర్శకుడ మధుబాబు చెప్పిన కథ నచ్చటం తో ఈసినిమాను తానే స్వయంగా నిర్మించి నట్టు తెలిపారు. సోలో హీరోగా ఇది తనకు తొలిచిత్ర మన్నారు. మనిషి ఆయుష్ష నేపథ్యంలో ఈ కథ సాగుతుందన్నారు. ఇన్వెస్టిగేషన్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ టచ్ చేస్తూ సాగుతుందన్నారు. ఇలాంటి కంటెంట్ ఇండియన్ సినిమాల్లో ఇప్పటి వరకు రాలేదన్నారు. సెన్సా ర్ బోర్డు నుంచి యు సర్టిఫికెట్ వచ్చిందన్నారు. ఈచిత్రానికి సంబంధించి ఆంధ్రా, తెలంగాణ థియేటర్లలో వచ్చే కలెక్షన్స్‌లో థియేటర్ ఖర్చులుపోను మిగిలిన ప్రతిరూపాయిని ఒడిస్సా రైలు దుర్ఘటన మృతుల కుటుంబాలకు సహాయం అందించటం జరుగుతుందని అన్నారు. ఇందుకోసమే ఈనెల 9న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈసినిమా తర్వాత రెండుప్రాజెక్టులు ఉన్నాయన్నారు. వాటికి సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆ వివరాలను త్వరలో తెలియజేస్తానని అన్నారు.




## వరుణ్‌తేజ్ 'గాంఢీవధారి అర్జున' రిలీజ్ డేట్

డిఫరెంట్ మూవీస్ చేస్తూ అలరిస్తున్న మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, ప్రవీణ్‌సత్తారు కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాంఢీవధారి అర్జున'. స్టైలిష్ యాక్షన్ సీక్వెన్సులతో రూపొందుతోంది. ఇందులో వరుణ్‌తేజ్ ఇంటెన్స్ లుక్‌లో కన్పించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్, అందులో వరుణ్‌తేజ్ లుక్‌కు చాలా స్పందన వచ్చింది.. కాగా విదేశాల్లో శరవేగంగా షూటింగ్‌ను పూర్తిచేసే పనిలో యూనిట్ నిమగ్నమైంది... ఈమూవీలో యాక్షన్ సీక్వెన్స్ హైలెట్‌గా



నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు25న భారీస్థాయిలో రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.. మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేయటానికి టీం కష్టపడుతోంది.. వరుణ్‌తేజ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది..శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. మిక్కీజె మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

## తెలుగు ప్రేక్షకులతో విడదీయరాని బంధం

**'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'బొమ్మరిల్లు' వంటి సినిమాలతో తెలుగుప్రేక్షకుల హృదయాల్లోచెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింఘ్ హీరో సిద్ధార్థ్ నటించిన తాజా చిత్రం 'టక్కర్'.. ఈచిత్రానికి కార్తీక్ జి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో సిద్ధార్థ్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**



**'టక్కర్' మూవీ ఎలా ఉండబోతుంది?**

ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణ చుట్టూ సినిమా తిరుగుతుంది.. ఈచిత్రంలో హీరో హీరోయిన్ మధ్య ఘర్షణ, హీరో విలన్ మధ్య ఘర్షణ, అహం, లింగం, వయస్సు, డబ్బుఇలా అనేక ఘర్షణలు ఉంటాయి. హీరో, హీరోయిన్ల మధ్య రిలేషన్ షిప్‌లో చాలా షేడ్స్ ఉంటాయి.. డబ్బు సంపాదించాలనే కోరికతో హీరోని కిడ్నాపర్‌గా మారేలా పరిస్థితులు ప్రభావితం చేస్తాయి.. నిరాశ అతని లక్ష్యాలను నిర్దాక్షిణ్యంగా కొనసాగించేలా చేస్తుంది. కొడుకు, తల్లి మధ్య సాగే కీలకమైన డైలాగ్ సినిమా సారాంశాన్ని తెలుపుతుంది.. హీరో నగరానికి రాగానే దిగజారిపోతున్న పరిస్థి తులను చూస్తాడు.. పాత్ర తీరు, పరిస్థిలు కారణంగా గూండాలతో పోరాడతాడు..

**ఈ రోజుల్లో డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వటంపై మీ అభిప్రాయం?**

ఈ తరంలో డబ్బు సంపాదించాలనే ఆశ ఎక్కువగా కన్పిస్తోంది. సెలబ్రిటీల విపరీత సంపాదన అందరికీ తెలిసిందే. అయితే నేను పెరిగిన విధానం డబ్బు కంటే ఆనందానికి ప్రాధాన్య ఇవ్వాలనే నమ్మకాన్ని నాలోకల్గించింది.. సంగీతం, ఇతర సాధారణ విషయాల్లో నేను ఆనందాన్ని వెతుక్కుంటాను.. నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న రోజుల్లో కేవలం రూ.2000 మాత్రమే అందుకున్నాను.. మరియు పెట్రోల్ బిల్లులు రూ.160కంటే తక్కువగా ఉండేవి.. ఒక్కసారి డబ్బు వస్తే,, దాంతో పాటు కొన్నిఅలవాట్లు కూడ వస్తాయని అందరూ తరచుగా అంటుంటారు.. కానీ నేను అలా కాదు.. నేను సాధారణ విషయాల్లో ఆనందం, సంతృప్తిని పొందగలను, నేను కోరుకున్నపుడల్లా ప్రశాంతంగా నిద్రపోతాను.. కాలేజీ రోజుల్లో నాటి పాత దుస్తులనే ఇప్పటికీ ధరిస్తున్నాను.. ఇదే మనస్తత్వం టక్కర్‌లో పోషించిన పాత్రలో ప్రతిభింబిస్తుంది.

**మళ్లీ తెలుగు సినిమాల్లోకి రావటానికి గల కారణం?**

ఇతర భాషల పరిశ్రమలతో పోలిస్తే తెలుగు సినిమా తన ప్రత్యేకతను చాటుకుంటుంది.. ఎస్ఎస్ రాజమౌళి తనే ఓ బ్రాండ్‌గా మారారు. తెలుగు చిత్రసీమలో ఒక చిత్రానికి బలమైన రచన తోడైతే అది కచ్చితంగా విజయం సాధించే అవకాశం ఉంది.. గతంలో దర్శకులు వంద చిత్రాలను రూపొందించేవారు.. కానీ ఇపుడు సినిమా తీయటానికి దాదాపునాలుగేళ్లుపడుతోంది.. అప్పట్లో పరిశ్రమలో రచయితలకు అపారమైన గౌరవం ఇచ్చేవారు.. మీలో ప్రతిభ, యోగత్య ఉంటే వరుస అవకాశాలు వస్తాయి.. నేను తెలుగు సినిమాలు ఎందుకు చేయటం లేదని ఎదురవుతున్న ప్రశ్నలకు , భాషతో సంబంధం లేకుండామంచి సినిమాను నేనెపుడూ తిరస్కరించను అని సమాధానం ఇచ్చాను.. మన దేశంలో థియేటర్లలో ప్రద ర్శించబడే చిత్రాలపై తెలుగుప్రేక్షకులకు అమితమైన ప్రేమ ఉంటుంది.. ఇలాంటి ప్రేక్షకులు, ,అభి మానులు అరుదుగా ఉంటారు. తెలుగు అభిమానులు నన్ను పక్కింటి అబ్బాయిగా భావించి, నన్ను ఆదరించి ఈస్థాయికి తీసుకొచ్చారు.. సరైన భాగస్వాములతో చేతులు కలిపితే మేం ఇలాంటి ఆకర్షణీయమైన కంటెంట్‌ను తెరపైకి తీసుకురాగలం.

**తెలుగు బిడ్డనని చెప్పకోవటం..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో మీరెక్కడికి వెళ్లినా , ప్రజల నుంచి నాకు లభిస్తున్న అపారమైన ప్రేమ, మద్దతును మీరు చూడొచ్చు.. ప్రేక్షకులకు , నాకు మధ్య బలమైన, విడదీయరాని బంధం ఉంది.. నేను సానుకూల సంబంధాన్ని ఏర్పరచుకున్నాను. నా పనిలో నేను దాన్నిచూపించాలను కుంటు న్నాను.. ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాన్ని రూపొందించాలనేది నా కల.. దాని కోసం నాకు తగిన స్వేచ్ఛకావాలి.. తమిళంలో నేను అయిదు సినిమాలు నిర్మించాను.. కానీ నా అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు ఇంకా రాలేదు.. దీనికి 'చిన్నా' అనే టైటిల్ పెట్టాం.. మరియు ఇది నా సొంత బ్యానర్‌లో నిర్మించబడుతోంది.. ఈసినిమా ఎన్నో అవార్డులు,ప్రశంసలు అందుకుంటుందని నమ్ముతున్నాను. ఇప్పటికే నన్ను నేను నిరూపించుకున్నాను.. ఇపుడు సరికొత్త ఎనర్జీతో తెలుగుప్రేక్షకుల ముందుకు వస్తున్నాను.. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన స్పందనతో సినిమాపై మరింత నమ్మకం పెరిగింది.

**ప్రేమకథలతో విసిగిపోతున్నా:**

ప్రేమకథ అనేది భావోద్వేగంతో కూడిన అలసిపోయే ప్రయాణం.. ఒక్కసారిలవ్ స్టోరీలు చేస్తే ఆ జోనర్‌లోనే కొనసాగాలని, ఇండస్ట్రీలో ఒక అభిప్రాయం ఉంది.. ప్రేమ కథల్లో కూడ కొందరు రాబోయే సంవత్స రాల్లోనూ ప్రభావితం చేసేలా చిత్రాలను రూపొందించారు. అయితే నేను విజయ వంతమైన ప్రేమకథను రూపొందించినట్లయితే రాబోయే దశాబ్దం వరకు నాకు ఇలాంటి అవకాశాలే వచ్చే ప్రమాదం ఉంది.

**కొత్త సినిమాల రచన:**

రాయటం అనేఇ నాకు నిరంతర ప్రక్రియ.. నేను ఇప్పటికే గృహం, సీక్వెల్‌ను సిద్ధం చేశాను. ఇంకా చాలా ప్రాజెక్టులు లైన్‌లోఉన్నాయి. మాప్రొడక్షన్‌లో మేం కొత్త రచయితలను ప్రోత్స హిస్తాం.. రచన ప్రక్రియ కాలక్రమేణా అభివృద్ధి చెందింది.. స్క్రిప్టును రూపొందించటంపై మరింత దృష్టి కేంద్రీకరించబడింది.. పరిశ్రమ గణనీయమైన మార్పులను చూసింది.. ప్రజలు కొత్త విధానాలకు అనుగుణంగా ఉన్నారు.. ఒక్కసారి గుర్తింపు వచ్చాక, పరిమితులు దాటి ప్రయోగాలు చేయటం ముఖ్యం నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, రచయితగా మరియు భవిష్యత్ దర్శకుడిగా, నేను విభిన్న మార్గాలను అన్వేషించటానికి, కొత్త సవాళ్లను స్వీకరించటానికి ప్రయత్నిస్తాను.

**'టక్కర్'లో సరికొత్త లుక్:**

నాలుక్‌కి కారణం మా చిత్రదర్శకుడు కార్తీ_క్ క్రిష్. టక్కర్‌లో అలా విభిన్న లుక్‌లో కన్పించటానికి కారణం కూడ ఓ సన్నివేశంలో చూపించబడుతుంది.. నటుడిగా నన్ను నేను మర్చిపోయి ఆ పాత్రలో లీనమై, పూర్తిన్యాయం చేశానని అనుకుంటున్నాను.

**బొమ్మరిల్లు-2 గురించి:**


బొమ్మరిల్లు చిత్రానికి ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేకస్థానం ఉంటుంది..అందులో భావోద్వేగాల లోతు సాటిలేనిది.. దాని లోతైన ప్రభావాన్ని అధిగమించగల చిత్రాన్ని అందించటం సవాల్‌తో కూడుకున్నది. మేం ఎపుడూ అసాధారణమైన చిత్రాలను అందించ టానికి ప్రయత్నిస్తాం.. బొమ్మరిల్లు మాయా జాలాన్ని సీక్వెల్‌లో పునఃసృష్టి చేయటం చాలా కష్టమైన పని.

**తదుపరి చిత్రాలు:**

టక్కర్ తర్వాత మా సొంత నిర్మాణ సంస్థలోచేస్తున్న 'చిన్నా' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.. అలాగే ఇండియన్2 లో భాగమైనందుకు సంతోషంగా ఉంది.. మాధవన్, నయనతారతో టెస్ట్ అనే విభిన్న చిత్రంలో నటిస్తున్నాను. కార్తీక్ క్రిష్‌తో మరోసారి కలిసి పని చేయటానికి సంతోషిస్తున్నాను. విభిన్న చిత్రాలతో అలరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను.

## సైన్స్‌ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 7.11 పిఎం

సాహస్, దీపికా నటించిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ '7.11 పిఎం' ఈచిత్రం ఫస్ట్‌లుక్, ఫస్ట్‌సింగిల్ ఆసక్తిని పెంచాయి. చైతు మాదాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం థ్రిల్లింగ్ అనుభవాన్ని అందించటానికి యూనిక్ సబ్జెక్టును ఎంచుకున్నట్టు ఫస్ట్‌లుక్ ద్వారా స్పష్టమైంది.. తాజాగా స్టార్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని లాంచ్ చేసిన టీజర్ ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలు, నేపథ్యం, కాన్సెప్ట్ ని పరిచయంచేశారు. ఏలియన్ ప్లానెట్ నుంచి మానవులుచ, ప్రాక్సిమా ఇవి12,



400 సంవత్స రాల్లో భవిష్యత్తులో మానవుల మనుగడకు కీలకమైన సమాధానాల కోసం హంసలదీవి అనే చిన్న ఇండియన్ టౌన్‌కి చేరుకుంటారు. అదే రోజున, టౌన్‌ని నాశనం చేయటానికి కొన్ని పరిణామాలు జరుగుతుంటాయి..హీరో తన చేతిలోని టైమర్‌ను 7.11 పిఎం లోపు డీయాక్టివేట్ చేయాలి అంటే గడువు కంటే ముందే అతను మిస్టరీని చేధించాలి లేదంటే కార్డియాక్ ఆరెస్టు ద్వారా అతని గుండె ఆగిపోతుంది.. హైలీ ఎంగేజింగ్ టీజర్ 7.11 పిఎం సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అనుభూతి కల్గించింది. ఆర్కస్ ఫిల్మ్స్ పతాకంపై నరేష్ యనమదల, మాధురిరావిపాటి, వాణి కన్నెగంటి నిర్మిస్తున్న జ్ఞాని సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

## ఫుట్‌బాల్ నేపథ్యంలో ప్రేమకథ 'డ్యూడ్'



యువ కథానాయకుడు తేజ్ నటస్తున్న ద్విబాషాచిత్రం డ్యూడ్.. తెలుగు, కన్నడ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కు తున్న ఈచిత్రాన్ని పనరోమిక్ స్టూడియోస్ పతాకంపై తేజ స్వయంగా నిర్మిస్తూ కథను అందించి, దర్శకత్వం వహిస్తున్నారు. తేజ్ గతంలో రామాచారి అనే హిట్ చిత్రంలో నటించారు.. తను తాజాగా నటిస్తున్న పాన్‌ఇండియా గాడ్ ప్రీప్రొడక్షన్ దశలో ఉంది.. ఇప్పటి వరకు కొన్ని వేల ప్రేమకథా చిత్రాలు వచ్చాయి. కానీ పూర్తి ఫుట్‌బాల్ నేపథ్యలో ఇప్పటి వరకు తెలుగు, కన్నడ భాషల్లో సినిమా రాలేదు.. అందువల్లే కర్ణాటకలోని కిక్‌స్టార్ట్ అనే సుప్రసిద్ధ ఫుట్ బాల్ క్లబ్ బ్యూడ్ చిత్రానికి పూర్తి సహాయ సహకారం అందిస్తోంది.. అక్టోబర్‌లో సెట్స్‌కు వెళ్లన్ను ఈచిత్రానికి కన్నడ, మలయాళ భాషల్లో సుపరిచితుడైన ఇమిల్ మొహమ్మద్ సంగీతం అందిస్తు న్నారు.. ప్రేమ్ కెమెరా బాధ్యతలు నిర్వహి స్తున్నారు.. తేజస్ ధనరాజ్ సమర్పి స్తున్నారు..

# బిడ్డ కోసం ఓ దేశంపై పోరాటం ..



ఒక అమ్మ తన బిడ్డల కోసం ఏం చేయగలదు? ఏదైనా చేయగలదు! ఒక దేశానికి వ్యతిరేకంగా పోరాటమూ చేయగలదు. అని నిరూపించిందామె. తన బిడ్డలని తనకి అప్పగించాలని కొన్నేళ్ల క్రితం నార్వే ప్రభుత్వంపై సాగరిక చక్రవర్తి చేసిన పోరాటం ఇప్పుడు సినిమాగా వచ్చి అందరి ప్రశంసలు అందుకుంటోంది.

సాగరిక చక్రవర్తి కోల్‌కతాలో పుట్టిపెరిగిన అమ్మాయి. భర్త అనిరూప్ భట్టాచార్య జియో ఫిజిసిస్ట్ పెళ్లయ్యాక అందరిలానే ఎన్నో కలలతో భర్త ఉద్యోగరీత్యా నార్వేలో అడుగుపెట్టింది. మొదటి బాబు. అభిజ్ఞాన్. తర్వాత ఓ పాప. ఐశ్వర్య. ఇద్దరు పిల్లలతో ఆనందంగా రోజులు గడుపుతున్న ఆమె జీవితంలో ఓ రోజు అనుకోని సంఘటన. నార్వేలో పిల్లల సంరక్షణ చూసే బార్నివెర్‌నెట్ సభ్యులు సాగరిక నుంచి రెండేళ్ల వయసున్న అభిజ్ఞాన్‌ని, ఐదునెలల ఐశ్వర్యని బలవంతంగా తీసుకెళ్లి, ఫోస్టర్ పేరెంటింగ్‌లో ఉంచారు. ఇలా చేయడానికి సాగరిక 'బ్యాడ్ పేరెంటింగ్'నే కారణం అని వివరణ ఇచ్చుకున్నారు. పిల్లలకి చేత్తో అన్న తినిపించడం, పాలు తాగే పాపాయితో కలిసి పడుకోవడం, దిష్టిచుక్క పెట్టడం, కోపమొచ్చి పిల్లాడిపై చేయిచేసుకోవడం, అన్న దుస్తులు చెల్లికి వేయడం, మంచి బొమ్మలు ఇవ్వకపోవడం, ఇంట్లో తగినంత ఆటస్థలం లేకపోవడం ఇవన్నీ అనిరూప్ దంపతులు చేసిన నేరాలుగా చూపించారు. ఇంట్లో తగినంత ఆటస్థలం లేకపోవడం ఇవన్నీ అనిరూప్ దంపతులు చేసిన నేరాలుగా చూపించారు. బార్నివెర్‌నెట్ సభ్యులు. పిల్లలకు చేత్తో తినిపించడం, వాళ్లతో కలిసి పడుకోవడం, దిష్టిచుక్క పెట్టడం వంటివి మనకు ఎంత సహజమో నార్వేలో అంత అసహజం. అక్కడ పిల్లల సంరక్షణ కోసం కఠినమైన చట్టాలు ఉంటాయి. పిల్లలపై దెబ్బ వేయడాన్ని పెద్దనేరంగా పరిగణిస్తారు.

పైగా అభిజ్ఞాన్‌కి ఆటిజం లక్షణాలు కూడా ఉండటంతో సాగరిక తీరుని తీవ్రమైన నేరంగా పరిగణించారు. ఆమె దగ్గర ఉంటే పిల్లలు పెంపకం సరిగా ఉండదని నిరూపించి, వాళ్లకు పద్దెనిమిదేళ్లు వచ్చేంతవరకూ ఫోస్టర్ పేరెంటింగ్ సంరక్షణలో ఉంచాలని నార్వే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తీర్పు సరైంది కాదంటూ సాగరిక చేసిన పోరాటం రెండేళ్లపాటు సాగింది. ఈ కథ తెలిసి కదిలిపోయిన ప్రజలు ఆమెకు మద్దతు ఇవ్వడం మొదలుపెట్టారు. ఈ సాంస్కృతిక చిచ్చు రెండు దేశాల మధ్య వివాదంగా మారే స్థాయికి వెళ్లింది. ఈ క్రమంలో సాగరికకి భర్త, అత్తింటివాళ్లతో గొడవలయ్యాయి. చివరికి నార్వే ప్రభుత్వం తలొగ్గి పిల్లల బాధ్యతని సాగరిక అత్తింటివారికి అప్పగించింది. వాళ్లని పెంచే బాధ్యత పెళ్లికాని తన మరిదికి అప్పగించింది. ఇది మరింత బాధించింది. ఆమెని. దాంతో కోల్‌కతా హైకోర్టు ద్వారా మళ్లీ తన పోరాటం మొదలుపెట్టింది. చివరికి రెండేళ్ల తర్వాత తన పిల్లల బాధ్యతని పూర్తి తీసుకుంది సాగరిక. ఈ మొత్తం పోరాటిన్నది జర్నీ ఆఫ్ మదర్ అనే పుస్తక రూపంలోకి తీసుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం జరిగిన ఈ సంఘటనే ఆషిమా చిబ్బర్ దర్శకత్వంలో రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలో ' మిసెస్ ఛటర్జీ వర్సస్ నార్వే'గా విడుదలై అందరి ప్రశంసలు అందుకుంటోంది. నేను మంచి తల్లిని, చెడ్డతల్లిని అని చెప్పను. నేను అమ్మను. పిల్లలకోసం ఏదైనా చేయగలను. కానీ ఆ పోరాటం ఈ రోజు ఇంతమంది మనసులను గెలుస్తుందని అనుకోలేదు అంటూ కన్నీళ్లు పెట్టుకుంది సాగరిక. ❑

# ముఖానికి.. మట్టి !

ఈ తరం అమ్మాయిలను ఆకర్షిస్తున్న వాటిల్లో మట్టి.. క్లే/మడ్ మాస్కులు ఒకటి. ముఖాన్ని మెరిపించడమే కాదు. యుక్నే, ముడతలు, గీతలను తొలగించడంతో పాటు మరెన్నో ప్రయోజనాలు వీటితో సొంతం అవేంటంటే..



**బెంటోనైట్..** అగ్నిపర్వతాలు పేలడం ద్వారా ఏర్పడిన బూడిదతో దీన్ని తయారు చేస్తారట. చర్మరంధ్రాల్లో లోతుగా పేరుకొన్న మురికి, నూనెలను తొలగిస్తుంది. సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం, ఐరన్ గుణాలు చర్మానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు యాక్నేని దూరం చేస్తాయి. జిడ్డు చర్మతత్వం ఉన్నవారికి ఇది ఉత్తమ ఎంపిక.


**కాలిన్ క్లే..** సెన్సిటివ్, పొడిచర్మ తత్వాలతోపాటు యాక్నే ఉన్నవారు దీన్ని ఎంచుకోవచ్చు. చర్మరంధ్రాల లోపలి నుంచి శుభ్రం చేయడమే కాదు. చర్మంపై ముడతలు, గీతల్నీ తగ్గిస్తుంది.

**ఆస్ట్రేలియన్ పింక్ క్లే..** సిలికా, మెగ్నీషియం, సెలెనియం, జింక్ గుణాలెక్కువ అన్ని చర్మతత్వాలవారికీ మేలే. చర్మాన్ని బిగుతుగా మార్చే పిగ్మెంటేషన్, ఇన్‌ఫ్లమేషన్లను తగ్గిస్తుంది. ఛాయనూ మెరుగుపరుస్తుంది.

**సీ క్లే...** దీన్నే ఫ్రెంచ్ గ్రీన్ క్లేగానూ పిలుస్తారు. ఆకుపచ్చ రంగులో ఉండే దీన్నుంచి ఊరన్ ఆక్సూడ్స్, మెగ్నీషియం, క్యాల్షియం, కాపర్ వంటి మినరల్స్ కూడా అందుతాయి. మొటిమలే కాదు వాటి తాలూకు మచ్చల్నీ దూరం చేయగలదు. ఆయిల్, సెన్సిటివ్ స్కిన్ వారికిది ఉత్తమ ఎంపిక.

**ఫుల్లర్స్ ఎర్త్..** దీనికే ముల్తానీ మట్టిగా పేరు. చర్మానికి లోతైన శుభ్రతనిస్తూనే మచ్చలను తొలగించడంలోనూ సాయపడుతుంది. నూనె చర్మతత్వం పిగ్మెంటేషన్ ఉన్నవారు దీన్ని ఎంచుకోవచ్చు. ❑

# చెవిపోగులకు కాసులపేరు





మగువలకు బంగారు ఆభరణాల మీద ఉన్న మక్కువ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా కాసులపేరుని ఇష్టపడని వారుండరు. వీటిని ఇప్పటి వరకు హారాలు, నల్లపూసలకు మాత్రమే చూశాం. కానీ అవే హొయలు చెవిద్దులకూ అద్దుతున్నారు. అభిరుచులను బట్టి ఒకటి, రెండు కాసులతోనూ వివిధ రకాల చెవి కమ్మలను తయారు చేసేస్తున్నారు ఇలా.















# ఎక్కువ కాలం మన్నేలా..

ఓ పక్క ఆఫీసుకు లేటవుతూ ఉంటుంది. కూరగాయలు తరుగుతుంటే చాకేమో మాట వినదు. హడావుడిగా ఏ కూరగాయలో ఫ్రై చేస్తూ ఉంటే బాండీకి అంటుకొని విసిగిస్తుంటాయి. ఇలా కాకుండా అసలు కిచెన్‌లో ఉండే వస్తువుల వాడకం గురించి తెలుసుకుందాం...



- ఇనుము, నాన్‌స్టిక్ బాణలిలను తోమే ముందు వాటికి ఏమైనా అంటుకొని ఉంటే నీళ్ల పోసి నానబెట్టు కోవాలి. అలా కాకుండా వాటిని స్టీలు, గట్టి స్క్రబ్బర్లతో రుద్దితే వాటిపై ఉండే పొర పోతుంది. దాని వల్ల కూరలు బాణలికి అంటుకుంటాయి. వాటిని సున్నితమై స్పాంజ్‌లతో మాత్రమే శుభ్రం చేసుకోవాలి. కూరలు కలిపేందుకు స్టీలు గరిటెలు ఉపయోగిస్తే బాణలిలో గీతలు పడి పొర దెబ్బతింటుంది. అలాగే అవి తడి ఆరిపోయేంత వరకూ కప్‌బోర్డ్‌లో భద్రపరచ కూడదు. లేదంటే తుప్పులాగా వస్తుంది. కాబట్టి తుడిచి పూర్తిగా ఆరనివ్వాలి.
- కూరగాయలు కోసేందుకు సాధారణంగా చాపింగ్ బోర్డులను ఉపయోగిస్తాం. వీటిల్లో ప్లాస్టిక్ వైతే చాకు పదునుపోతుంది. దాంతో కూరగాయలు కోయడానికి ఇబ్బంది. ప్లాస్టిక్‌కు బదులుగా చెక్క రకాలు ఉపయోగించాలి. చాకుల పదును అలాగే ఉంటుంది. పని తేలిక ఆరోగ్యం కూడా.
- చెక్క గరిటెలను డిష్‌వాషర్‌తోనూ, అంట్లుతోమే సబ్బుతోనూ శుభ్రం చేయకూడదు. అలా చేయటం వల్ల వాటిపైనున్న సున్నితమైన పొర తొలగి, పొడి బారి తొందరగా పాడవుతాయి. కాబట్టి చెక్క చాపింగ్ బోర్డులు, గరిటెల్ని వేడి నీళ్లలో కొద్ది లిక్విడ్ సోప్ వేసి కడగాలి.తర్వాత తడి దానంతట అదే ఆరుతుంది వదిలేయక కొద్ది శ్రద్ధ పెట్టి తుడిచి ఆరబెట్టుకుంటే ఎక్కువ కాలం మన్నుతాయి. ❑

## చెలి చిట్కా

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# సమోసా బిర్యాని..

వంటల్లో సరికొత్త ప్రయోగాలు చేస్తూ మన్ననలు పొందుతున్న వారిని ఎప్పటికప్పుడు చూస్తూనే ఉంటాం. దిన్నే వ్యాపకంగా మార్చుకుని రొటీన్‌కు భిన్నంగా ఆహారాన్ని అందిస్తున్న వారు కోకొల్లలు. ఎవరి పంథాలో వారు నచ్చి వంటకాన్నీ చేసి సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటున్నారు. అందులో ఒకటే ఇప్పుడు నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. అదే సమోసా బిర్యాని.. వేడి వేడి సమోసాను చూస్తే.. ఆవురావురమంటూ ఎప్పుడు తిందామా అనిపిస్తుంది. తలచుకుంటేనే నోటిలో నీళ్ల ఊరుతుంటాయి కొందరికి. మరి బిర్యాని గురించి చెప్పనక్కర్లేదు. బిర్యాని ప్రియులకి కొదవే లేదు. ఈ రెండు వంటకాల్లో దేని ప్రత్యేకత దానిదే. కానీ రెండు కలిపి చేసిన



వంటకమే సమోసా బిర్యాని. ఇదేం కొత్త వంట అనుకోకండి. సమోసాలో ఆలూ, ఉల్లి, చికెన్, మొక్కజొన్న గింజలు స్టఫ్‌గా చేర్చడం ఒకప్పటి మాట. బిర్యాని మరికొందరు మాత్రం బిర్యానీ పరువు తీశారు అంటూ బాధపడుతున్నారు. ❑

# వివేకంతో వ్యామోహం తగ్గుతుంది..

ప్రశ్న: మాకు ఒకతే అమ్మాయి. ఆశలన్నీ ఆమె మీదే పెట్టుకున్నాము. కొడుకు అయినా, కూతురయినా ఒకతే అనుకున్నాము. కష్టపడి చదివిస్తున్నాము. అయితే ఆమెకు మాకంటే దారిన పోయే ఒకని ప్రేమే ఎక్కువయ్యింది. రెండేళ్ళ క్రితం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా అతనితో వెళ్ళిపోయింది. సకాలంలో ఆమె స్నేహితులు అందించిన సమాచారం వల్ల ఇద్దరిని పట్టుకోగలిగాము. అబ్బాయి తల్లిదండ్రులే వారిద్దరిని వారి బంధువుల ఇంటిలో దాచిపెట్టారు. మరుసటి రోజు గుడిలో పెళ్ళిచేయాలని నిర్ణయించుకున్నారు. ఇవన్నీ తెలియడంతో పోలీస్‌స్టేషన్‌లో కేసుపెట్టాము. పోలీసులు అబ్బాయికి, అతని తల్లితండ్రులను స్టేషన్‌కు పిలిపించి మందలించారు. అమ్మాయి మైనర్ కాబట్టి కిడ్నాప్ కేసు పెట్టవలసి వస్తుందని హెచ్చరించారు. దీంతో అబ్బాయి, అతని తల్లిదండ్రులు భయపడి అమ్మాయిని వదిలిపెట్టి వెళ్ళిపోయారు. అయితే అమ్మాయిలో ఎలాంటి మార్పు రాలేదు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నదానిలా ఉంటోంది అన్నం తినడం క్రమంగా తగ్గించివేసింది. బాగా బక్కచిక్కిపోయింది. చదువులో బాగా వెనకబడింది. మొదటి సంవత్సరం అత్తెసరు మార్కులతో పాసయ్యింది. రెండవ సంవత్సరం రెండు సబ్జెక్టులు ఫెయిలయ్యింది. ఇంటిలో ముభావంగా ఉంటోంది. అప్పుడప్పుడు తలనొప్పి, కాళ్ళు సలుపులు, నీరసం అంటున్నది. పదిరోజుల క్రితం తెలిసిన మెడికల్ స్టోరులో నిద్రమాత్రలు తీసుకుని పదిబిల్లలు మింగేసింది. షాపు అతనికి అనుమానం వచ్చి ఆమె మాత్రలు తీసుకున్న విషయం చెప్పారు. ఆమె నాకు సరిగా నిద్రపట్టడంలేదని, అబద్ధం చెప్పి నిద్రమాత్రలు తీసుకొచ్చింది. షాపు నుంచి ఫోన్ రాగానే ఇంటికివెళ్ళి చూస్తే బెడ్‌రూమ్‌లో ఘాడంగా నిద్రపోతున్నది. టాబ్లెట్‌లు చింపిన పేపర్లు మంచం కింద వేసింది. దీంతో విషయం అర్థమై ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించాము. రెండురోజుల తరువాత అనునయంతో ఆమెను బుజ్జగించి విషయం అడిగాము. తన మనసులో ఇప్పటికీ ఆ అబ్బాయే ఉన్నాడని చెప్పింది. అతను లేని జీవితం వృధా అనిపిస్తుందని తెలిపింది. చదువులో రాణించలేక, ఇష్టమైన వ్యక్తిని పొందలేక బాధపడటంకంటే చనిపోవడమే మేలని భావించానని చెప్పింది. గతంలో ఒకసారి చేతి మణికట్టువద్ద కోసుకుని చనిపోవాలని ప్రయత్నించినట్టు తెలిసింది. అమ్మాయి తెలివైనది. పదవతరగతి చదివే సమయంలో తాను డాక్టరు లేదా ఐఎఎస్ అధికారి కావలసి లక్ష్యంగా పెట్టుకున్నాని చెప్పేది. పదిలో మంచి మార్కులు సాధించింది. అయితే ఇంటర్‌లో చేరగానే ఆ అబ్బాయితో ప్రేమలో పడి జీవితాన్ని చెడగొట్టుకుంటున్నది. అతను ఇంటర్ ఫెయిలై ఒక షాపులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. అతని తండ్రి కూలి, తల్లి నాలుగిళ్ళల్లో పాచిపని చేసుకుని బ్రతుకుతున్నారు. ఉన్నత లక్ష్యాలు ఉన్న అమ్మాయి అతని మోజులో ఎలా పడిందో అర్థం కావడం లేదు. సమాజంలో డబ్బు, హోదా, సౌకర్యాలు, గౌరవం లాంటి అనేక అంశాలను గూర్చి వివరించినప్పటికి ఆమెలో మార్పు రావడం లేదు. అన్నింటికంటే ప్రేమే గొప్పదని వాదిస్తున్నది. బాగా చదువుకుని స్థిరపడేవరకు అబ్బాయిని దూరంగా పెట్టి, తరువాత కూడ నచ్చితే అతన్నే పెళ్లి చేసుకోమన్నాము. దానికి ఆమె వితండంగా వాదించింది. వాదన పెరిగితే మంచిది కాదని అంతటితో ఆపేశాము. ఈ వివరాలు విన్న నా మిత్రుడు ఆమెను సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లమని సలహా ఇచ్చారు. కన్న వారు ఇన్ని హితోపదేశాలు చేసినా మారని అమ్మాయి సైకాలజిస్టు చెప్పే మాటలు మాత్రం వింటుందా అన్నది మా అనుమానం. ఈ దశలో ఆమె మనసు మార్చి చదువుపై ఏకాగ్రత కుదిరేందుకు తగిన మార్గాలు సూచించ గలరు. **- ఒక సోదరి,చిత్తూరు.**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

జవాబు : అమ్మా, మీ అమ్మాయి ఉద్వేగ లోపాలతో బాధ పడుతున్నది. జీవితంలో సాధించవలసిన లక్ష్యాలను గూర్చి ఆలోచించినట్లే అనేక అంశాలను గూర్చి ఆలోచిస్తుంటారు. అయితే కొన్ని ఆలోచనలు మనసును దారి తప్పిస్తుంటాయి. అలాంటి వారిలో ప్రేమ ఒకటి. సాధారణంగా మనసులో మెదిలే మోహం, కోర్కెలు నిలకడలేకుండా చేస్తుంటాయి. చిన్న వయస్సు అంటే యుక్త వయస్సులో ఉన్నవారు కొందరు ఆకర్షణకు గురవుతుంటారు. దీనికి హార్మోన్ల ప్రభావం ప్రధానమైన



దిగా భావించాలి. ఆకర్షణ మోహాన్ని కలిగిస్తుంది. ఆ మోహానికి కొందరు ప్రేమ ముసుగు వేస్తుంటారు. యుక్త వయస్సులో ప్రేమలో పడేవారిలో అధిక శాతం ఆకర్షణ లేదా వ్యామోహానికి గురయ్యేవారే అంటే అతిశయోక్తికాదు. వ్యామోహాన్ని కలిగించే హార్మోన్లు ఎక్కువయి నప్పుడు వివేకం నశిస్తుంది. అందుకే పెద్దలు అంటుంటారు 'కామాతురానాం నలజ్జనభయం'అని అంటే మోహం తలకెక్కినప్పుడు సామాజిక విలువలు, వ్యక్తిగత లక్ష్యాలు గుర్తుకురావు. దేనికీ భయపడని స్థితికి వస్తారు. అయితే అవరోధాలు ఏర్పడినప్పుడు బాధ, దిగులు, ఒత్తిడి పెరిగి డిప్రెషన్‌కు గురవుతారు. ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ దశలో సైకాలజిస్టులు వారికి కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి చేస్తారు. వారి మనసు, వ్యక్తిత్వం, పరిస్థితిని గమనించి నెమ్మదిగా వివేకం కల్పిస్తారు. ఉపశమన మార్గాల ద్వారా ఒత్తిడి తగ్గించి మనసుకు స్వస్థత కలిగిస్తారు. వివిధ మార్గాలద్వారా మనసును మార్చి లక్ష్యంపై గురి కుదిరిస్తారు. సహజంగా మోహం పెరిగితే వివేకం నశిస్తుంది. అలాగే వివేకం కలిగిస్తే మోహం తగ్గుతుంది. ఈ సూత్రం ఆధారంగా సైకాలజిస్టులు కౌన్సెలింగ్ చేస్తుంటారు. ఒక్కోసారి హార్మోన్ల ఆసమతుల్యత అధికంగా ఉంటే సైకియాట్రిస్టుల వద్ద చికిత్స చేయించవలసి ఉంటుంది. ❑

వ్యధ

# శ్రద్ధ

ఆధ్యాత్మికం

సాయి అందరకూ తెలిపేది శ్రద్ధ వహింపుమని, సబూరీ (ఓర్పు) చూపుమని. నాగుల వెల్లటూరు వాస్తవ్యుడు శ్రీరాములునాయుడు. ఈయన గొలగలమూడి వెంకయ్య స్వామిని ఆరాధించేవాడు. ప్రతిరోజు వెంకయ్య స్వామి పటమునకు నైవేద్యమును రెండు వేళలా సమర్పించేవాడు. పటము ఏ సత్పురుషుని పటమైనా ఒకటే. అది సజీవమే. ఒకనాడు ఆయన పుల్లని నిమ్మపండును కోసి, స్వామి వారికి నైవేద్యంగా ఉంచాడు. ఆయన ఆ నిమ్మపండు రుచి చూడలేదు. ఆ పూట గడచినది. ఇంటి వద్దనుంచి ఆయనకు పేలపిండి వచ్చినది. దానిలో కొంత రాత్రికి దాచుకుని, కొంత భాగమును స్వామివారి పటమునకు నైవేద్యముగా పెట్టాడు. కొంచెం పిండిని తన నోటిలో వేసుకున్నాడు. అది పుల్లగాఉన్నది. అదేమిటని రాత్రికి దాచి ఉంచుకున్న పిండిని తిని చేస్తే అది మామూలుగానే ఉన్నది. వెంటనే వెంకటయ్యస్వామివారి పటం వైపు చూచాడు. 'నాకైతే నిమ్మపండు నైవేద్యం పెట్టావే? ఆ పులుపు నీవు తినగలవా? అని వెంకయ్యస్వామివారి వాక్కు వినిపించింది. ఆ పులుపు తినలేకనే శ్రీరాములునాయుడు నిమ్మపండును రుచి చూడలేదు. తనకు పనికిరాని పండును నైవేద్యంగా పెట్టటమా? నాయుడుగారికి తెలిసివచ్చింది తన తప్పిదము. చేసే పని శ్రద్ధగా చేయాలని స్వామి తినగలిగినా పదార్థాలనే సమర్పించి ఉండవలసినది. సాయి బాబా మహాసమాధి చెందాడు. స్థూల శరీరం మహాసమాధిలోనే ఉన్నది. ఆ మహాసమాధికి మంగళ స్నానాలు చేయిస్తారు. అనంతరం రుతువును బట్టి వలువలను అంటే వస్త్రాలను ఆ మహాసమాధిపైన కప్పటం జరుగుతుంది. వేసవి కాలంలో ప్రత్తి వస్త్రాలను, శిశిర కాలంలో ఉన్ని వస్త్రాలను కప్పుతారు. ఆ రోజు మార్చి 8, 1936. అది కాకాడ ఆరతి సమయం. సాయి మహా సమాధిపై ఉన్ని వస్త్రాలు సమాధికి దూరంగా పడి ఉన్నాయి. సమాధిలోనువ్వ సాయికి వేసవి వేడి తగలకుండా ఆ వస్త్రాలు ప్రక్కకు జరిగాయి. ప్రత్తి వస్త్రాం మాత్రం కప్పబడి ఉన్నది. ఈ వింతను శ్యామా మొదలైన వారెందరో చూచారు. ఆ నాటి నుండి వేసవిలో ప్రత్తి వస్త్రాలను, శీతాకాలంలో ఉన్ని వస్త్రా లను కప్ప నారం భించారు సమాధిపై. జీవమున్న మనమే కాదు నిర్జీవ ములు (వస్త్రములు) సహితము బాబా సేవలో తరించాయి. తరిస్తాయి కూడా. మహనీయులు చిత్రపటాలైనా, మహాసమాధులైనా అవి సదా సజీవములే. వాటినుండే వారు తామ భక్తులనుకాపాడుతుంటారు. ప్రతి పనిని శ్రద్ధగా చేతుముగాక !



**- యం.పి.సాయినాథ్**

## సెమీస్‌కు దూసుకువెళ్లిన
# స్వియాటెక్

**పారిస్:** ఫ్రెంచ్‌ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో మహిళల టెన్నిస్ నెంబర్‌వన్ ఇగా స్వియాటెక్ సెమీస్‌కు దూసుకుపోయింది. హ్యాట్రిక్‌ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌పై కన్నేసిన స్వియాటెక్ దానిని సొంతంచేసుకోడానికి మరో రెండడుగుల దూరంలో ఉంది. బుధవారం క్వార్టర్‌ఫైనల్‌లో ఆరోసీడ్ అమెరికాకు చెందిన కోకోగాఫ్‌పై 6-4, 6-2 వరుససెట్లలో గెలిచింది. మ్యాచ్‌లో ఒక ఏస్ సంధిం



చిన స్వియాటెక్ నాలుగుబ్రేక్‌పాయింట్స్ సాధించగా రెండు ఏస్‌లు సంధించడంతోపాటు రెండు డబుల్ ఫాల్ట్స్‌చేసిన కోకోగాఫ్ ఒకే ఒక్కబ్రేక్‌పాయింట్ సాధించింది. మరో క్వార్టర్‌లో బ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియా ట్యునీషియాకు చెందిన జెబర్‌పై 3-6, 7-6, 6-1తో గెలిచి సెమీస్‌కు ప్రవేశించింది. గురువారం జరిగే సెమీస్‌లోబ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియాతో స్వియాటెక్ తలపడుతుంది.

## సోహామ్‌ను అండర్సన్‌గా పొరబడిన హార్షాభోగ్లే

**లండన్:** క్రికెటర్లతో సమానంగా పాపులారిటీ సంపాదించిన కామెంటేటర్లలో హార్షాభోగ్లే నంబర్‌వన్ అని చెపాల్సిందే. తన వ్యాఖ్యానంతో ఆకట్టుకునే బోగ్లేకు ఇంటాబయటా కూడా ఫాన్స్ ఎక్కువే. తాజాగా ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌కు వ్యాఖ్యాతగా వచ్చాడు. అయితే 61 ఏళ్ల హార్షాభోగ్లే జేమ్స్ ఆండర్స్ విషయంలో గందరగోళానికి గురయ్యాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌ప్రారంభానికి ముందు టీమిండియా బౌలింగ్‌క్యాంప్‌లో జేమ్స్ ఆండర్సన్‌ప్రత్యక్షం అంటూ పేర్కొన్నాడు. టీమిండియా బౌలర్లకు బౌలింగ్‌లో టిప్స్ ఇచ్చినట్లు వ్యాఖ్యానించాడు. కానీ రియాల్టీలో ఆతడు జేమ్స్ ఆండర్సన్‌కాదు. సోహామ్‌దేశాయ్. ప్రస్తుతం టీమిండియాకు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్‌కోచ్‌గా ఉన్నాడు. సైడ్ యాంగిల్‌లో సోహామ్ జేమ్స్ ఆండర్సన్‌లాగే ఉంటాడు. అందుకే బోగ్లే అదేంటి ఆండర్సన్ టీమిండియా క్యాంప్‌లో ఏంచేస్తున్నాడని కన్ఫ్యూజన్‌కు గురయ్యాడు. కాసేపటి తర్వాత విషయం తెలుసుకుని నాలుక కరుచుకన్న హార్షా తన తప్పిదాన్ని సరిదిద్దుకున్నాడు.



# ఒడిశా రైలుప్రమాద మృతులకు ఆసీస్, టీమిండియా జట్ల సంతాపం

## నల్లబ్యాడ్జీలు ధరించి మ్యాచ్‌కు హాజరు

**లండన్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్‌కు ముంచేతికి నల్లటి బాండ్స్ ధరించి టీమిండియా జట్టు హాజరయింది. ఒడిశా రైలు ప్రమాద మృతులకు సంతాపంగా రెండుజట్ల ఆటగాళ్లు,మ్యాచ్ అధికారులు ఇలా నల్ల బ్యాడ్జీలు, నల్లటి బాండ్లు ధరించి రైలుప్రమాద మృతులకు నివాళులర్పించారు.

మ్యాచ్‌ప్రారంభించే ముందు జాతీయ గీతం ఆలపించే సమయంలో రెండునిమిషాలపాటు మౌనం కూడా పాటించారు. ఈనెల 2వ తేదీ ఒడిశాలో మూడురైళ్ల ఢీకొన్ని ఘోర ప్రమాదంచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 288 మంది ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి నివాళులర్పించి మౌనం పాటిస్తున్న టీమిండియా ఫోటోను బిసిసిఐ విడుదలచేసింది. కాగా ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్, వాతావరణపరిస్థితు లనేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నట్లు కెప్టెన్ రోహిత్‌శర్మ చెప్పాడు.

వికెట్ పేసర్లకు అనుకూలంగా ఉండటంతో ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి వస్తున్నట్లు రోహిత్ చెఆప్పడు. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్‌ను జట్టుకూర్పులోభాగంగానే పక్కనపెట్టా మన్నాడు. ఎక్స్‌ట్రాపేసర్ శార్దూల్‌ఠాకూర్ బరిలోకి దిగితే మూడో పేసర్‌గా ఉమేష్ యాదవ్ తుదిజట్టులో చోటు దక్కించుకున్నాడు. కీపర్‌గా కెఎస్‌భరత్‌ను ఒకేచేసిన టీమ్ ఇషాన్‌కిషన్‌ను పక్కనపెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మహ్మద్‌సిరాజ్ దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను కీపర్‌క్యాచ్‌గా పెవిలియన్‌కు పంపించాడు. క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్‌తో కలిసి వర్నార్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు.

## రెండుపిచ్‌లు సిద్ధం చేసిన ఐసిసి

**లండన్:** ఓవల్‌వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌కోసం ఐసిసి రెండు పిచ్‌లను సిద్ధంచేసింది. ఏదైనా అనుకోని ఘటన వల్ల మ్యాచ్‌మధ్యలో ఆగిపోతే అనే అనుమానంతోనే రెండుపిచ్‌లు తయారుచేసింది. అయితే కేవలం ముందుజాగ్రత్తకోసం మాత్రమేనని ఐసిసి చెపుతోంది. లండన్‌లోప్రస్తుతం ఆయిల్ నిరసనలు భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈనిరసనకారులు ఓవల్‌స్టేడియంలో మ్యాచ్ ఆడే సమయంలో అడ్డంకులు కలిగిస్తే అన్న అనుమానంతో మ్యాచ్‌మధ్యలో పిచ్‌మార్చాల్సి వస్తే అందుకు అనుగుణంగా ఐసిసి రెండుపిచ్‌లు తయారుచేసింది. భారత్, ఆస్ట్రేలియా జట్లకుముందుగానే ఐసిసి వివరించింది. ఒకవేళ వేదిక మార్చాల్సివస్తే అంపైర్లు ఇద్దరు కెప్టెన్లతో చర్చించి ఒక నిర్ణయం వెల్లడిస్తారని ఐసిసివివరించింది. ఈక్రమంలో సడెన్‌గా పిచ్‌మార్చడంవల్ల ఒక జట్టుకు అనవసరంగా మేలు




జరగకుండా చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. రెండు పిచ్‌లలో కొన్ని భేదాలు ఉన్నప్పటికీ దాదాపుగా ఒకేలా బౌలర్లకు సహకరిస్తాయని కూడా తెలుస్తోంది. ఐసిసి భయపడుతున్న ఘటనలు ఇక్కడ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే రెండోపిచ్ అవసరం ఉండదని అక్కడి ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. జస్ట్ స్టాఫ్ ఆయిల్ నిరసనకారులనుంచి ఇబ్బందులు రావచ్చని ముందుగానే అంచనావేస్తున్నారు. ఆసీస్‌టీమ్ బస్సు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దీనితో శిక్షణకోసం సరైన సమయానికి సైతం రాలేకపోయింది. పోలీసులు రంగంలోకి దిగిట్రాఫిక్ క్లియర్‌చేయడంతో ఆసీస్‌జట్టు ఓవల్‌కు చేరుకోగలిగింది. గతవారం ఐర్లాండ్ టెస్టుమ్యాచ్ ఆడేందుకు లార్డ్స్‌కువెళుతున్న ఇంగ్లండ్ టీమ్‌కు సైతం ఈ ఆందోళనకారులు ఇలాగే అడ్డుతగిలారు. వీటినుంచి అధిగమించేందుకే ఇపుడు రెండుపిచ్‌లను సిద్ధంచేసినట్లు సమాచారం.



## పాండ్యా కెప్టెన్సీలో కివీస్ టి20 సిరీస్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళుతోంది. జులై 12నుంచి ఆగస్టు 13వరకూ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈపర్యటనకు సంబంధించిన షెడ్యూలును వెల్లడించారు. ముందుగా 12-16 తేదీలమధ్య తొలిటెస్టు, జులై 14-20మధ్య రెండోటెస్టు జరుగుతుంది. ఈ రెండు టెస్ట్‌మ్యాచ్‌లకు ట్రిడాడ్‌లోని డొమినికా, బ్రియాన్‌లారా క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మూడు వన్డేల సిరీస్ జులై 27నుంచి రెండో వన్డే జులై 29, మూడో వన్డే ఆగస్టు 1న జరుగుతుంది. ఐదు టి20ల సిరీస్ ఆగస్టు 4నుంచి 13వరకూ జరుగుతుంది. ఆగస్టు నాలుగు, ఆరు, ఎనిమిది, 12, ఆగస్టు 13న టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. వెస్టిండీస్ పర్యటనలోభారత్ ఆడే మూడు సిరీస్‌లను ఓటిటి ప్లాట్‌ఫామ్ జియోసినిమా ఉచితంగా ప్రసారంచేస్తుంది. ఈ ఏడాది వన్డే ప్రపంచకప్, టెస్టుఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కోసం వన్డేలు టెస్టుమ్యాచ్‌ల్లో రోహిత్ సారథ్యంలోపూర్తిస్థాయి జట్టుతో టీమిండియా బరిలోకి దిగుతుంది. అయితే టి20 సిరీస్‌కు మాత్రం హార్థిక్‌పాండ్యా సారథ్యం తీసుకుంటాడని అంచనా.

## ఈముగ్గురూ రాణించకపోతే కెరీర్ క్లోజ్!



**లండన్:** ప్రతిష్టాత్మకంగా ఆరంభం అయిన ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఈముగ్గురు స్టార్లు విజృంభించి ఆడాల్సి ఉంటుంది. ముందుగా బౌలింగ్ ఎంచుకున్న ఈమ్యాచ్‌లో రాణించకపోతే ముగ్గురు టీమిండియా ప్లేయర్ల కెరీర్ ముగిసినట్లేనని క్రికెట్ పండితులు హెచ్చరిస్తున్నారు. మహ్మద్‌సిరాజ్ అద్భుతమైన ఫామ్‌తో టీమిండియాలోకి దూసుకొచ్చాడు. దీనితో ఉమేష్‌యాదవ్ స్థానం ప్రమాదంలోపడింది. అయితే టీమిండియా పేస్‌గుర్రం జస్‌ప్రీత్‌బుమ్రా గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఈక్రమంలో ఉమేష్‌కు ఛాన్స్ వచ్చింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో చివరి రెండు టెస్టుల్లో ఆడిన ఉమేష్ కేవలం మూడు వికెట్లే తీసుకున్నాడు. పేసర్లకు అనుకూలించే ఇంగ్లండ్‌లోకూడా ఆతడు ఫెయిలయితే ఇక బుమ్రా వచ్చాక ఆతనికి జట్టులో చోటు దక్కడం మరింత కష్టంగా మారుతుంది. అజింక్యారహానె విదేశాల్లో భారత్‌తరపున ఆడి అద్భుతంగా రాణించాడు. గత ఏడాద ఇజనవరిలో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత ఆతడిని జట్టులోనుంచి తీసేసారు.

వరుసగా విఫలం అవుతున్న ఆతడు మళ్లీ దేశవాళీల్లో సత్తాచూపించాలి. ఈక్రమంలోనే ఇరానీ ట్రోఫీలు అదరగొట్టిన రహానే ఇటీవల ఐపిఎల్‌లో కూడా చెలరేగిపోయాడు. దీనితోమళ్లీ టీమిండియాలోకి వచ్చాడు. ఈమ్యాచ్‌లో విఫలం అయితే రహానె కెరీర్ ముగిసినట్లే. ఆస్థానం భర్తీకోసం శ్రేయస్ అయ్యర్ రెడీగా ఉన్నాడు. ఇక శార్దూల్‌ఠాకూర్ విషయానికి వస్తే 2018 టెస్టుల్లో అరంగేట్రంచేసాడు. విదేశాల్లో ఆడుతున్న సిరీస్‌లకు మాత్రమే ఆతడిని ఎంపికచేస్తూ రావడంతో ఇప్పటివరకూ కేవలం ఎనిమిది మ్యాచ్‌లే ఆడాడీ ఆల్‌రౌండర్. డబ్ల్యుటిసి ఫైనల్ జీవితంలో ఒకే ఒక్కసారి దక్కిన అవకాశం అని శార్దూల్‌చెప్పాడు. ఇప్పటివరకూ ఆతను ఓవల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్ మాత్రమే ఆడాడు. ఆ మ్యాచ్‌లో 117 పరుగులుచేయడంతోపాటుమూడు వికెట్లు తీసాడు. ఇపుడు రాణిస్తే ఆతని టెస్టుకెరీర్‌కు కావలిసినంతగా బూస్టప్ అందుతుంది.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ద్రవ్యోల్బణం దిగొస్తున్న నేపథ్యంలో కేంద్ర బ్యాంకు కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించే అవకాశం ఉందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. మే నెలలో చైనా ఎగుమతులు పడిపోయాయన్న వార్తల నేపథ్యంలో ఆసియా సూచీలు కూడా బుధవారం మిశ్రమంగా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 350.08 పాయింట్లు లాభపడి 63,142.96 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 127.40 పాయింట్లు పెరిగి 18,726.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ. 82.54 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు క్షీణించాయి. గుజరాత్‌లో 40 మెగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిమిత్తం కెపిఐ ఎనర్జీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందింది. దీంతో కంపెనీ షేరు 1.88 శాతం పెరిగి రూ.539.50కి చేరింది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో కలిపి 11.1 శాతం సుజ్లాన్ ఎనర్జీ షేర్లు చేతులు మారాయి. దీంతో కంపెనీ షేరు విలువ 17.62 శాతం పెరిగి రూ. 14.35కు చేరింది.



## ఆధార్‌తో గూగుల్‌పే పేమెంట్స్

**ముంబై, జూన్ 7:** గూగుల్‌పే యూజర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఆధార్‌తో యుపిఐ చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు యూజర్లు గూగుల్‌పే యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఆధార్ ఆధారిత యుపిఐ ఆన్‌బోర్డింగ్ విధానం ద్వారా గూగుల్‌పే యూజర్లు డెబిట్ కార్డు లేకుండానే తమ యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు. కోట్లాది మంది యుపిఐ చెల్లింపులను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇది చాలా మంది వినియోగదారులకు యుపిఐ ఐడీలను సెటప్ చేసుకునేందుకు, డిజిటల్ చెల్లింపులు చేయడానికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.



ఆధార్‌తో యుపిఐ పేమెంట్ అవకాశం ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని బ్యాంకుల కస్టమర్లకు మాత్రమే ఉండగా త్వరలో మరిన్ని బ్యాంకులు ఈ సదుపాయాన్ని తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆధార్ ద్వారా యుపిఐ చెల్లింపులను వినియోగించుకోవాలంటే ఆధార్, బ్యాంకులో నమోదు చేసుకున్న ఫోన్ నంబర్ ఒకటే అయి ఉండాలి. అలాగే బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. గూగుల్ పే యాప్‌లో వినియోగదారులు డెబిట్ కార్డు లేదా ఆధార్ ఆధారిత యుపిఐ నమోదును ఎంపిక చేసుకోవచ్చు. ఆధార్‌ని ఎంచుకుంటే నమోదు ప్రక్రియను ప్రారంభించడానికి వారి ఆధార్ నంబర్‌లోని మొదటి ఆరు అంకెలను నమోదు చేయాలి. ప్రామాణీకరణ దశను పూర్తి చేయడానికి ఆధార్, బ్యాంకు నుంచి వచ్చిన ఒటిపిలు నమోదుచేయాలి. తర్వాత ప్రక్రియను బ్యాంకు పూర్తి చేశాక యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు.

## కృత్రిమ మేధలో టిసిఎస్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 7:** వ్యాపారాల్లో కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతల ప్రాధాన్యం పెరుగుతోందని ఐటి దిగ్గజం టిసిఎస్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు. అలాగే క్లౌడ్, ఐఒటి వంటి వాటిలో ఉన్న శక్తిని కంపెనీలు అందిపుచ్చుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టిసిఎస్ ఆయా సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. షేర్‌హోల్డర్లకు రాసిన లేఖలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య రంగంలో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ తెలిపారు. అయినప్పటికీ, టిసిఎస్ 17.6శాతం వృద్ధి సాధించిందని వెల్లడించారు. అలాగే 34.1 బిలియన్ డాలర్ల విలువ చేసే ఆర్డర్లతో గత సంవత్సరాన్ని బలంగా ముగించామని పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యాపారాల్లో వస్తున్న మార్పులకు




అనుగుణంగా టిసిఎస్ ఏఐ సాంకేతికతలో పెట్టుబడులు పెడుతోందని చంద్రశేఖరన్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణల్లో గణనీయ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే ఐటి ఇండస్ట్రీ వృద్ధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏఐ ఆధారిత ఉత్పత్తులపై టిసిఎస్ దృష్టిసారించిందని పేర్కొన్నారు. 5జి, ఐఒటి, జనరేటివ్ ఏఐ, వర్చువల్ రియాలిటీ, మెటావర్స్, డిజిటల్ ట్విన్ వంటి కొత్తతరం సాంకేతికల్లో రానున్న రోజుల్లో పెట్టుబడులు భారీ ఎత్తున పెరుగుతాయని చంద్రశేఖరన్ అంచనా వేశారు. మరోవైపు వీటికి అనుగుణంగా తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందిస్తామని తెలిపారు. ఇటీవలే కంపెనీని వీడిన సిఇఒ రాజేశ్ గోపీనాథన్‌కు ఈ సందర్భంగా చంద్రశేఖరన్ కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ వృద్ధిలో ఆయన పాత్రను కొనియాడారు.

## బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, జూన్ 7:** భారత టెలికం రంగంలో ప్రస్తుతం అతి పెద్ద పోటీ కొనసాగుతోంది. ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు కంపెనీల సంఖ్య భారీగా తగ్గింది. ప్రధానంగా పోటీ రెండు, మూడు కంపెనీల మధ్యనే కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రైవేటు టెలికం ఆపరేట్లకు గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్ఎన్ఎల్ వేగంగా దూసుకొస్తోంది. ఇప్పటికే 4జి సేవలను ప్రారంభించిన సంస్థ సేవల నాణ్యతను పెంచుకునేందుకు టాటాలకు చెందిన టిసిఎస్‌తో జతకట్టింది. టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇదే క్రమంలో బిఎస్ఎన్ఎల్ ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. ఇందుకుగాను కేంద్ర మంత్రివర్గం 89,047 కోట్ల రూపాయలతో అతిపెద్ద పునరుద్ధరణ ప్యాకేజీని ఆమోదించిందని ఒక నివేదిక వెల్లడించింది. అత్యంత విశ్వసనీయమైన వ్యక్తుల నుంచి అందిన సమాచారం మేరకు ఈ వివరాలు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు.




దీనికి ముందు అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలి కమ్యూనికేషన్స్ కంపెనీ మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్‌ని మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో దేశంలో బిఎస్ఎన్ఎల్ తన 4జి నెట్‌వర్క్ విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఐటిఐకి 3,889 కోట్ల రూపాయలు విలువైన ముందస్తు కొనుగోలు ఆర్డర్‌ని అందచేసింది.

## టొరెంట్ పవర్‌కు జాక్‌పాట్..

**ముంబై, జూన్ 7:** ప్రముఖ పునరుత్పాదక శక్తి సంస్థ టొరెంట్ పవర్ ఇప్పుడు స్టోరేజ్ సొల్యూషన్స్ స్పేస్‌లోకి ప్రవేశించింది. 3 హైడ్రో ప్రాజెక్టుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో టొరెంట్ పవర్ షేర్లు రికార్డుస్థాయిలో దాదాపు 9శాతం మేర లాభపడ్డాయి. 5,700మెగావాట్ల సామర్థ్యం గల 3 పంప్డ్ స్టోరేజీ హైడ్రో ప్రాజెక్ట్‌ల కోసం ఈ ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది. 'ఈ ప్రాజెక్టుల పెట్టుబడి సుమారు 27 వేల కోట్లు. నిర్మాణ కాలంలో సుమారు 13,500 మందికి ఉపాధిని కల్పిస్తాయి. వీటిని 5 సంవత్సరాల వ్యవధిలో అమలు చేయాలని టొరెంట్ భావిస్తోంది' అని ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది. ఈ వార్తల నేపథ్యంలో టొరెంట్ పవర్ ఇంట్రాడే డీల్స్‌లో 8.8శాతం పెరిగి రికార్డు గరిష్టస్థాయి 666కి




చేరుకుంది. దీంతో జనవరి 30, 2023న నమోదైన యేడాది కనిష్టస్థాయి 430.90 కంటే 54 శాతం ఎక్కువగా ఉన్నట్లయింది. గత యేడాదిలో 33శాతం, 2023 నుంచి ఇప్పటి వరకు 35శాతం స్టాక్ పురోగమించింది. మే తర్వాత జూన్‌లో ఇప్పటి వరకు 19శాతానికిపైగా పెరిగింది. రాయ్‌గఢ్ జిల్లాలోని కర్జాత్‌లో 3వేల మెగావాట్లు, పుణె జిల్లాలోని మావల్‌లో 1,200 మెగావాట్లు, జున్నార్‌లో 1,500 మెగావాట్లతో టొరెంట్ గుర్తించిన మూడు ప్రదేశాలలో ఈ ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రోజువారీ ప్రాతిపదికన కనీసం ఆరు గంటల ఎనర్జీ స్టోరేజ్‌ను అందించే విధంగా ఈ ప్రాజెక్టులు రూపొందించబడినట్లు వెల్లడించింది.

## భారత్ అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్

**ముంబై, జూన్ 7:** ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు వ్యాపారాలను టాటా గ్రూప్ కలిగి ఉంది. దేశంలో పురాతనమైన వ్యాపారసంస్థల్లో ఒకటిగా ఉన్న టాటాలు సమాజానికి సంపదను తిరిగి ఇచ్చేందుకు తమ లాభాలను వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో భారతదేశపు అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్ తనస్థానాన్ని నిలుపుకుంది. బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం టాటా గ్రూప్ 26.4 బిలియన్ డాలర్ల విలువతో అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలిచింది. ఇదే క్రమంలో దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ రెండో స్థానాన్ని నిలబెట్టుకుంది. కరోనా తర్వాత




అనిశ్చిత రాజకీయ భౌగోళ పరిస్థితుల్లో దేశంలోని టాప్-100 అత్యంత విలువైన బ్రాండ్‌లు సమిష్టిగా వృద్ధిని ప్రదర్శించాయి. టాటా గ్రూప్ బ్రాండ్ విలువ గత సంవత్సరంతో పోలిస్తే 10.3 శాతం పెరిగి 26.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంత అత్యధిక విలువను సాధించిన మొదటి కంపెనీ ఇది. ప్రపంచవ్యాప్తంగా టాప్-500 కంపెనీల జాబితాలో నిలిచిన ఏకైన భారతీయ బ్రాండ్‌గా టాటా గ్రూప్ నిలిచింది. సాంకేతిక వినియోగం ద్వారా గత రెండేళ్లలో టాటా గ్రూప్ వ్యూహాత్మక పరివర్తనకు గురైందని బ్రాండ్ ఫైనాన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా తెలిపారు. ఇదే క్రమంలో దేశంలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఇన్ఫోసిస్ అనిశ్చితుల మధ్య రెండవ స్థానాన్ని కొనసాగించింది. ఇదే సమయంలో మహీంద్రా గ్రూప్ టాప్-10 అత్యంత విలువైన బ్రాండ్‌ల జాబితాలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో మహీంద్రా గ్రూప్ 7 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో ఏడవ స్థానంలో నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.